శుక్రవారం 25-11-2022


'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 244



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



నాయకునికి నమస్సులు



వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు


వ. నెం.	పార్టీ అనుబంధ విభాగం పేరు
1.	యువజన విభాగం
2.	మహిళా విభాగం
3.	రైతు విభాగం
4.	బి.సి.సెల్
5.	యస్.సి. సెల్
6.	యస్.టి. సెల్
7.	మైనారిటీ సెల్
8.	లీగల్ సెల్
9.	సేవాదళ్
10.	పంచాయతీ రాజ్ విభాగం
11.	చేనేత విభాగం
12.	విద్యార్థి విభాగం
13.	క్రిస్టియన్ మైనారిటీ విభాగం
14.	డాక్టర్ల విభాగం
15.	ప్రచార విభాగం
16.	ట్రేడ్ యూనియన్
17.	వాణిజ్య విభాగం
18.	సాంస్కృతిక విభాగం
19.	వికలాంగుల విభాగం
20.	టీచర్స్ ఫెడరేషన్
21.	ఐ.టి. విభాగం
22.	బూత్ కమిటీ
23.	గ్రీవెన్స్ సెల్

విద్యార్థి, యువజన, లీగల్, కార్మిక మరియు సేవాదళ్ విభాగాలలో
విద్యార్థి దశ నుంచి నేటి వరకు సుదీర్ఘ కాలం పనిచేసిన అనుభవం ఉంది.
ఆ అనుభవాన్నంతా జోడించి మా నాయకుడు నమ్మి ఇచ్చిన
పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర కో-ఆర్డినేటర్
పదవిని పార్టీలో ప్రతి అనుబంధ విభాగం పటిష్టతకు
అలుపెరుగని.. శ్రామికునిగా.. సైనికునిగా..
మా "నాయకుడు శభాష్" అనేలా పనిచేస్తానని విన్నవిస్తూ....



డా॥ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
M.A, B.L, Ph.D.,

శుక్రవారం 25-11-2022



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 244

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




పోర్చుగల్ శుభారంభం

ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ మ్యాచ్‌లో ఘనాపై 3-2తో విజయం - 11లో



గరిష్టాల వద్ద ముగింపు

సరికొత్త శిఖరాలకు సెన్సెక్స్.. ఏడాది గరిష్టానికి నిఫ్టీ - 11లో



ఆ నియామకంలో మతలబేమిటి?

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అరుణ్ గోయల్ నియామకం వెనుక మతలబు ఏమిటని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

వివరాలు 6లో



ఉమ్మడి పౌరస్మృతికి కట్టుబడి ఉన్నాం

దేశంలో ఉమ్మడి పౌరస్మృతి తీసుకొచ్చేందుకు బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.

వివరాలు 6లో



పాక్ ఆర్మీ చీఫ్‌గా అసీమ్ మునీర్

భారత్‌లో ఉగ్రవాద ఆపరేషన్లు నిర్వహించడంలో సిద్ధహస్తుడని పేరున్న అసీమ్ మునీర్ పాక్ ఆర్మీ చీఫ్‌గా నియమితులయ్యారు.

వివరాలు 6లో



జోడో యాత్రలో ప్రియాంక

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రలో గురువారం కుటుంబ సమేతంగా ప్రియాంకా గాంధీ పాల్గొన్నారు.

వివరాలు 6లో

'ఇప్పటం' అబద్ధాలు

అడ్డం తిరిగాయి

రోడ్డు కోసం ప్రహరీలు తొలగిస్తే ఇళ్ల కూల్చివేతలంటూ ఆందోళన

- తమ సభకు స్థలమిచ్చినందుకే పగబట్టారంటూ పవన్ యాగీ
- జనసేనకు గొంతు కలిపిన చంద్రబాబు... తోడైన ఎల్లో మీడియా
- నోటీసులు సైతం ఇవ్వకుండానే కూల్చివేశారంటూ ఆక్రందనలు
- బాధితులకు తలా లక్ష ఇస్తానంటూ రక్తి కట్టించిన జనసేనాని
- వాళ్లందరి చేతా హైకోర్టులో పిటిషన్లు వేయించిన ప్రతిపక్ష రాజకీయం
- పిటిషనర్ల ఉద్దేశాన్ని తప్పుబట్టిన కోర్టు
- నోటీసులిచ్చినట్లు తేలటంతో... కోర్టులతో ఆటలాడొద్దని హెచ్చరిక
- అబద్ధాలు చెప్పినందుకు కోర్టు ఖర్చులు తలా రూ.లక్ష చెల్లించాలి
- 14 మందిని ఆదేశించిన కోర్టు

కోర్టులతోనే ఆటలా? 2లో



(సాక్షి–అమరావతి)

ఫక్తు రాజకీయం. ప్రభుత్వం ఏం చేసినా... అదో అరాచకమంటూ... అన్యాయమంటూ గగ్గోలు పెట్టడమే తెలుగుదేశం పని. ఆ పనిలో అడుగడుగునా సహకరించడానికి జనసేన. వీళ్లిద్దరికీ తోడు ఎల్లో మీడియా. 'ఇప్పటం' గ్రామంలో వీళ్లంతా కలిసి ఆడిన.. ఆడించిన నాటకం రాష్ట్ర హైకోర్టు సాక్షిగా బట్టబయలయింది. ఒకదానికి ఒకటి జోడిస్తూ వరస అబద్ధాలతో నకిలీ ఉద్యమాన్ని నిర్మించబోయిన ఈ పార్టీలకు గట్టి షాకే తగిలింది.

రోడ్డు విస్తరణ కోసం అడ్డుగా ఉన్న ప్రహరీలను తొలగిస్తే... ఏకంగా ఇళ్లే కూల్చేశారన్నారు. తొలగించడానికి ముందు నోటీసులిస్తే... సమాచారమేదీ లేకుండా రాత్రికి రాత్రే నిరాశ్రయులను చేశారన్నారు. రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడో మొదలైనా... స్థానికంగా జరిగిన జనసేన సభకు అక్కడి కొందరు స్థలాన్నిచ్చారని, అందుకే పగబట్టి వారి ఇళ్లు కూల్చేస్తున్నారని దుష్ప్రచారానికి దిగారు. ఈ ప్రచారమంతా నిజమంటూ తెలుగుదేశం, జనసేన నేతలు పర్యటనలూ చేశారు. బాధితులకు రూ.లక్ష చొప్పున తానే పరిహారమిస్తానంటూ కూడా పవన్ కల్యాణ్ ఆవేశపడ్డారు. కానీ... కథ అడ్డం తిరిగింది.

అందరికీ ముందే నోటీసులిచ్చినట్లు రుజువయింది. అలా నోటీసులు అందుకున్న వారిలో అసలు పవన్ సభకు స్థలమిచ్చినవారే లేరన్నది కూడా బట్టబయలయింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రహరీలే తప్ప ఒక్క ఇల్లు కూడా కూలగొట్టలేదని స్పష్టమయ్యింది. అన్నిటికన్నా ముఖ్యంగా... ఈ రాజకీయమంతా హైకోర్టుకు అర్థమయ్యింది. అందుకే... తమకు నోటీసులివ్వకుండానే తమ ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారంటూ కోర్టును ఆశ్రయించిన వారికి న్యాయస్థానం గట్టి షాక్ ఇచ్చింది. వాస్తవాలను తొక్కి పట్టి అబద్ధాలతో పిటిషన్లు వేస్తారా? అని వారిపై ఆగ్రహించటమే కాక... కోర్టులతో ఎప్పుడూ ఆటలాడవద్దని హెచ్చరిస్తూ ఆ 14 మందికీ తలా రూ.లక్ష చొప్పున కోర్టు ఖర్చుల కింద చెల్లించాలని ఆదేశించింది.

నిర్దేశించిన గడువులోగా

ఇళ్ల నిర్మాణం

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంపై సమీక్షలో సీఎం జగన్

గొప్ప సంకల్పంతో ఈ పథకం అమలు చేస్తున్నాం

- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.5,655 కోట్లు ఖర్చు చేశాం
- ప్రతి శనివారం హౌసింగ్ డే కొనసాగించాలి
- ఆ రోజు ప్రతి అధికారి లేఅవుట్‌లు సందర్శించాలి
- ప్రతి దశలో నాణ్యత నిర్ధారణ పరీక్షలు చేయాలి
- ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే సరికి విద్యుత్, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాలి



సాక్షి, అమరావతి: నిర్దేశించుకున్న సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని, ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గూడు లేని లక్షలాది మంది నిరుపేదలకు గృహ యోగం కల్పించాలనే గొప్ప సంకల్పంతో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన ఈ పథకంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 2వ పేజీలో ▶

జీ20 అఖిలపక్ష సమావేశానికి సీఎం వైఎస్ జగన్

- పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానం
- 5న ప్రధాని అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో సమావేశం

2లో

న్యూస్‌రీల్

అభివృద్ధిని అడ్డుకోవడానికే..



ఎక్కడ అభివృద్ధి జరుగుతున్నా విపక్షాలు అడ్డుకునే పనిలోనే నిమగ్నమయ్యాయి. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయనే స్పృహ లేకుండా ప్రజలను రెచ్చగొడుతున్నాయి. వీరికి ఎల్లో మీడియా నిస్సిగ్గుగా వంత పాడుతోంది. గుంటూరు చంద్రయ్య నగర్‌లో రోడ్డు విస్తరణపై 'సాక్షి' ఫ్యాక్ట్ చెక్.

వివరాలు 12లో ▸

విశాఖ టూ విజయవాడ ఇక నాలుగు గంటలే



సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్‌ను విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు డిసెంబర్‌లో ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వందేభారత్ రైలు రాకతో కేవలం 4 గంటల్లోనే విశాఖ నుంచి విజయవాడ చేరుకోవచ్చు.

వివరాలు 2లో ▸

'ఎమ్మెల్యేలకు ఎర' కేసులో.. ఎంపీ రఘురామకు నోటీసులు



తెలంగాణలో 'ఎమ్మెల్యేలకు ఎర' కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీచేసింది.

వివరాలు 9లో ▸

28న పంట నష్టపరిహారం



ఈ ఏడాది ఖరీఫ్‌లో వివిధ వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు సీజన్ ముగియక ముందే పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వివిధ పంటల నష్టాలకు సంబంధించి రైతుల జాబితాలను ఇప్పటికే జిల్లాల వారీగా ఆర్బీకేల్లో ప్రదర్శిస్తున్నారు.

వివరాలు 2లో ▸

హైకోర్టు జడ్జీల బదిలీ

- మద్రాసు, ఏపీ, తెలంగాణ హైకోర్టులకు చెందిన ఏడుగురు న్యాయమూర్తుల బదిలీ
- రాష్ట్రపతి ఆమోదముద్ర వేయగానే అమల్లోకి బదిలీలు.. ఏపీ నుంచి జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేశ్
- తెలంగాణ నుంచి జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ లలిత, జస్టిస్ నాగార్జున్

- వివరాలు 3లో

సిఫారసు చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం తీర్మానం



దేవానంద్ రమేశ్



అభిషేక్ రెడ్డి లలిత నాగార్జున్

ఐఐటీల ప్రవేశాల్లో తెలుగు

విద్యార్థులు భేష్!



- 23 ఐఐటీల్లో మొత్తం సీట్లు 16,598
- ఆరు రౌండ్ల కౌన్సెలింగ్ తర్వాత భర్తీ అయిన సీట్లు 16,635
- ఏపీ నుంచి 1,428 మందికి, టీఎస్ నుంచి 1,644 మందికి సీట్లు
- సక్సెస్ రేటు పరంగా జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఏపీ

12లో



'పండంటి' రాష్ట్రం

- బత్తాయి, అరటి, మామిడి, బొప్పాయి ఉత్పత్తిలో ఏపీ టాప్
- 2021–22లో ఏపీలో 1,89,99,020 టన్నుల పండ్లు ఉత్పత్తి
- రెండో స్థానంలో మహారాష్ట్ర, మూడో స్థానంలో ఉత్తరప్రదేశ్

5లో

ఇదండీ సంగతి



ప్రపంచమంతా మాస్కు లేకుండా తిరుగుతుంటే.. మనమింకా అతి జాగ్రత్తలు తీసుకోవడం వల్లే కేసులు పెరుగుతున్నాయని అనిపిస్తోంది సార్!

రైతుల హక్కుకు

మరింత భద్రత

తొలిసారి రెవెన్యూ రికార్డుల్లోకి 92 వేల మంది

- 6.5 లక్షల భూ సంబంధిత అంశాలకు పరిష్కారం.. 4.3 లక్షల సబ్ డివిజన్లు, 2 లక్షల మ్యుటేషన్లు
- 2 వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తయిన ఫలితం.. రాష్ట్రం మొత్తం రీ సర్వే పూర్తయితే భూ సమస్యలన్నీ పరిష్కారం

2లో



ఏపీ భూ రీసర్వే ఓ మైలురాయి



దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజలకు పూర్తి కచ్చితత్వంతో కూడిన భూరికార్డులు ఇస్తున్నారు

సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్‌వీ సింగ్ 2లో

క్లుప్తంగా

జీ20 అఖిలపక్ష సమావేశానికి సీఎం జగన్

సాక్షి, అమరావతి: భారతదేశం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జీ20 దేశాల సదస్సును విజయవంతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. డిసెంబర్ 5న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ సమావేశం జరగనుంది. ప్రపంచంలో ఆర్థికంగా బలంగా ఉన్న గ్రూప్ ఆఫ్ ట్వంటీ (జీ 20) దేశాలకు 2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30 వరకు భారత్ నేతృత్వం వహించనుంది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 32 రంగాలకు సంబంధించి వివిధ నగరాల్లో 200కు పైగా సమావేశాలు నిర్వహించనున్నారు. భారతదేశం నేతృత్వం వహిస్తున్న ఈ సమావేశాలను విజయవంతం చేయడం ద్వారా దేశ సత్తాను ప్రపంచానికి తెలియచేసే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. ప్రపంచ జీడీపీలో 90 శాతం, వ్యాపారంలో 80 శాతం, జనాభాలో మూడింట రెండొంతుల వాటా ఈ దేశాలదే. ఈ దేశాలు కలిసి పని చేయడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ సుస్థిరమైన వృద్ధిని సాధించడమే ఈ సమావేశాల లక్ష్యం.

యాంటీబయాటిక్స్ అతి వినియోగంపై నేడు, రేపు వర్క్‌షాప్



సాక్షి, అమరావతి: ప్రపంచ దేశాలకు పెను సవాలుగా మారుతున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఏఎంఆర్ యాక్షన్ ప్లాన్‌కు వైద్య, ఆరోగ్య శాఖ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో శుక్ర, శనివారాల్లో విజయవాడలో స్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు వైద్య శాఖ తెలిపింది. రాష్ట్ర వైద్య శాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా, వరల్డ్ యానిమల్ ప్రొటెక్షన్ సంస్థలు సంయుక్తంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వైద్య శాఖ ఉన్నతాధికారులు, వివిధ దేశాలకు చెందిన నిపుణులు హాజరవుతారు. యాంటిబయోటిక్స్ అతిగా వాడకం వల్ల శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గుతుండటాన్ని ఏఎంఆర్ అంటారు. దీని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏటా 7 లక్షల మందికి పైగా మృతి చెందుతున్నారనేది అంచనా. ఏఎంఆర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏఎంఆర్ సెల్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ అంశంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోనున్నారు. కాగా, ఏఎంఆర్ కట్టడికి కార్యాచరణ ప్రణాళికను ప్రకటించిన నాలుగో రాష్ట్రంగా ఏపీ నిలిచింది.

'నిరా'గా ఎన్‌డబ్ల్యూడీఏ

సాక్షి, అమరావతి: దేశంలో నదుల అనుసంధానమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ)ను కేంద్రం మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతోంది. ప్రస్తుతం నదుల అనుసంధానం సర్వే, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ, ఆ నదుల పరివాహక ప్రాంతాల (బేసిన్)లోని రాష్ట్రాలతో సంప్రదింపుల బాధ్యత మాత్రమే ఎన్‌డబ్ల్యూడీఏకు ఉంది. దీనివల్ల అనుసంధానం ప్రక్రియలో ఆశించిన మేరకు పురోగతి లేదని టాస్క్‌ఫోర్స్ కమిటీ తేల్చింది. ప్రస్తుత బాధ్యతలతోపాటు ఏకాభిప్రాయానికి వచ్చిన నదుల అనుసంధానం పనులను చేపట్టే అధికారాన్ని కూడా అప్పగిస్తూ ఎన్‌డబ్ల్యూడీఏను నేషనల్ ఇంటర్‌లింకింగ్ ఆఫ్ రివర్ అథారిటీ (నిరా)గా పునర్వ్యవస్థీకరించాలని ఆ కమిటీ గతేడాది అక్టోబర్ 22న కేంద్ర జల్ శక్తి శాఖకు ప్రతిపాదించింది. దీన్ని ఆమోదించిన కేంద్ర జల్ శక్తి శాఖ్రపతిపాదనను కేంద్ర మంత్రి మండలికి పంపింది. కేంద్ర మంత్రి మండలి ఆమోద ముద్ర వేశాక ఎన్‌డబ్ల్యూడీఏనే 'నిరా'గా రూపాంతరం చెందుతుంది.

నిధుల సమీకరణలో కీలకభూమిక

నదుల అనుసంధానంపై బేసిన్‌ల పరిధిలోని రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చాక వాటిని జాతీయ ప్రాజెక్టులుగా కేంద్రం ప్రకటిస్తుంది. ఆ పనులకు అయ్యే వ్యయంలో 60 శాతం కేంద్రం, మిగతా 40 శాతం ఆయా రాష్ట్రాలు భరించాలి. కేంద్ర వాటా నిధులను జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలతో తక్కువ వడ్డీకి సేకరించే బాధ్యతను కూడా 'నిరా'కే కేంద్రం అప్పగించనుంది. నదుల అనుసంధానం ప్రాజెక్టులకు స్పెషల్ పర్పస్ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, కేంద్రం వాటా నిధులను 'నిరా' సమీకరిస్తుంది. వాటికి రాష్ట్రాల వాటా నిధులను జతచేసి పనులు చేపడుతుంది. నదుల అనుసంధానంలో నిర్మించే బ్యారేజీలు, ఎత్తిపోతలు, ప్రధాన కాలువలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు వంటి ప్రధాన పనులకు టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం, ఆ పనుల పర్యవేక్షణ వంటివి నిరానే చేపడుతుంది. 'నిరా' రూపుదిద్దుకుంటే నదుల అనుసంధానం వేగవంతమవుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

విశాఖ టూ విజయవాడ ఇక నాలుగు గంటలే

- డిసెంబర్‌లో పట్టాలపై వందేభారత్ రైలు పరుగులు
- ఇప్పటికే 8 కోచ్‌లతో కేటాయించినట్టు ప్రకటించిన రైల్వే బోర్డు
- 160 కి.మీ. వేగాన్ని అందుకునేలా ట్రాక్ సామర్థ్యంపై పరిశీలనలు
- డబుల్ డెక్కర్ రైలులో పర్యటించిన అధికారులు



వందేభారత్ రైలు



వందేభారత్ రైలు కోచ్‌లో సీటింగ్

సాక్షి, విశాఖపట్నం: వాల్తేరుని ఊరిస్తున్న వందే భారత్ రైలును అతి త్వరలోనే పట్టాలెక్కించేందుకు ముహూర్తం సిద్ధమవుతోంది. బుల్లెట్‌లా దూసుకెళ్తూ.. నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేలా ప్రవేశపెట్టిన అత్యాధునిక సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్‌ను విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు డిసెంబర్‌లో ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నుంచి విజయవాడకు దాదాపు 2 గంటల ప్రయాణాన్ని తగ్గించేలా ట్రాక్ పరిశీలనల్లో వాల్తేరు డివిజన్ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే డివిజన్‌కు వందేభారత్ రేక్ కేటాయించినట్లు రైల్వే బోర్డు తెలిపింది. త్వరలో విశాఖకు రానున్న ఈ ట్రైన్ ట్రయల్ రన్ వచ్చే నెలలో నిర్వహించనున్నారు.

160 కి.మీ. వేగంతో..

ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ రైళ్లు గంటకు 80 కి.మీ. గరిష్ట వేగంతో నడుస్తుండగా.. వందేభారత్ రైళ్లు గంటకు 160 కి.మీ. వేగంతో దూసుకెళ్లనున్నాయి. ఈ లెక్కన విశాఖపట్నం నుంచి విజయవాడకు ప్రస్తుతం రైలు ప్రయాణానికి 6 గంటల సమయం పడుతుండగా.. వందేభారత్ రైలు రాకతో కేవలం 4 గంటల్లోనే విజయవాడ చేరుకోవచ్చు. ప్రస్తుతం నడుస్తున్న రైళ్ల కంటే రెట్టింపు వేగంతో వందేభారత్ దూసుకుపోతుంది కాబట్టి ట్రాక్ పటిష్టత ఎలా ఉంది, దాని సామర్థ్యం సరిపోతుందా లేదా తదితర అంశాలను వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) అనూప్‌కుమార్ సత్పతి, ఇతర డివిజనల్ అధికారులు, ట్రాక్ నిపుణులతో కలసి గురువారం పరిశీలించారు. ఇందుకోసం విశాఖపట్నం–తిరుపతి మధ్య నడిచే డబుల్ డెక్కర్ రైలుని వినియోగించారు. వందేభారత్ రైల్ కోచ్‌ల నిర్వహణ సామర్థ్యాలు, సౌకర్యాలు ఇక్కడి ట్రాక్‌పై ఉన్నాయా లేవా అనేది పరిశీలన జరిపారు.

'వందేభారత్'లో అత్యాధునిక సౌకర్యాలు

వీటిలో ఎమర్జెన్సీ లైటింగ్ వ్యవస్థ ఉంటుంది. ప్రతి కోచ్‌కు 4 లైట్లు ఉంటాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా ఇబ్బంది లేకుండా ఈ లైట్లు ఉపయోగపడతాయి. కోచ్‌లకు బయటవైపు నుంచి 4 కెమెరాలు ఉంటాయి. వెనుక వైపు నుంచి మరొకటి ఉంటుంది. ప్రతి కోచ్‌కు 4 అత్యవసర ద్వారాలు ఉంటాయి. అన్ని కోచ్‌లు పూర్తిగా ఏసీ సదుపాయంతో ఉంటాయి. ప్రతి కోచ్‌లో 32 ఇంచిల స్క్రీన్‌తో ప్రయాణికుల సమాచార వ్యవస్థ ఉంటుంది. అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటుచేసిన అగ్నిమాపక పరికరాలు కొద్దిపాటి పొగను కూడా వెంటనే పసిగట్టి ప్రయాణికు లను అప్రమత్తం చేస్తాయి. ఇందులో చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నడుస్తున్న వందేభారత్ రైళ్లలో నిర్ధేశించిన ధరల ప్రకారం చూస్తే విజయవాడకు చైర్‌కార్‌లో దాదాపు రూ.850, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో రూ.1,600 నుంచి రూ.1,650 వరకూ ఉండే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

భవిష్యత్‌లో పరిధి పెంచుతాం



ఇప్పటికే విశాఖపట్నం డివిజన్‌కు 8 కోచ్‌లతో కూడిన రెండు యూనిట్స్ వందేభారత్ రైలుని కేటాయించినట్టు రైల్వే బోర్డు ప్రకటించింది. దానికనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ రైలు డిసెంబర్ రెండో వారంలో వచ్చే అవకాశం ఉంది. వచ్చిన వెంటనే ట్రయల్ చేపట్టి సర్వీసును ప్రారంభిస్తాం. భవిష్యత్‌లో మరో రేక్ కేటాయించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఆ రేక్ వస్తే తిరుపతి లేదా హైదరాబాద్ వరకూ డిమాండ్‌ను బట్టి నడపాలని భావిస్తున్నాం.

– అనూప్‌కుమార్ సత్పతి, డీఆర్ఎం, వాల్తేరు

విశాఖను ప్రధాన ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయండి

కేంద్ర ఐటీ మంత్రిని కోరిన ఎంపీ జీవీఎల్



సాక్షి, న్యూఢిల్లీ: విశాఖను దేశంలోనే ప్రధాన ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు విజ్ఞప్తి చేశారు. విశాఖలో అవసరమైన వ్యవస్థను, ఇంకా వివిధ ఐటీ ప్రాజెక్టుల అనుమతుల మంజూరు, వాటి అమలును వేగవంతం చేయడంలో మంత్రిత్వ శాఖ మద్దతు, పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్ పలు అంశాలపై వినతి పత్రం అందించారు. స్టార్టప్‌ల కోసం మెరుగైన ఇంక్యుబేషన్ సేవలను అందించడానికి మౌలిక సదుపాయాలతో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సెంటర్ కార్యకలాపాల విస్తరణ చేయాలన్నారు. ఆర్ఐఎన్ఎల్ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ముందస్తు అమలును పరిశీలించాలన్నారు. విశాఖలో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కేంద్రం, ఫ్యాబ్రికేషన్ ల్యాబొరేటరీ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ కోసం ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ త్వరగా స్థాపించాలని, బీపీఓ ప్రోత్సాహక పథకం అమలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణం

▶ మొదటి పేజీ తరువాయి

రెండు దశల్లో ఇప్పటి వరకు 21.25 లక్షల ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వగా, 17.77 లక్షల ఇళ్లకు శంకుస్థాపనలు చేసినట్టు అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోందన్నారు. వైఎస్సార్–జగనన్న కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వసతుల కల్పనకు ఇప్పటికే డీపీఆర్‌లు సిద్ధం చేశామని చెప్పారు. ఈ సమీక్షలో సీఎం జగన్ ఏమన్నారంటే..



పేదలందరికీ ఇళ్ల పథకంపై ఉన్నత స్థాయి సమీక్షలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఈ పథకం కోసం రూ.5,655 కోట్లు ఖర్చు చేశాం. ఇళ్ల నిర్మాణ ప్రగతిపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. సమీక్షించాలి. లేఅవుట్‌లలో పర్యటించాలి. ఇలా చేయడం ద్వారా మరింత వేగంగా నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవచ్చు.
- లేఅవుట్‌లను సందర్శించినట్టుగా అధికారులు ఫొటోలను హౌసింగ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రతి శనివారం హౌసింగ్ డే గా నిర్వహిస్తున్నారు. ఈ ఒరవడిని అలాగే కొనసాగించాలి. వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. హౌసింగ్ డే రోజున తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ లేఅవుట్‌లకు వెళ్లాలి. వీటితో పాటు పేదలకు ప్రభుత్వమే నిర్మించి ఇస్తున్న ఆప్షన్–3 ఇళ్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి.

నాణ్యతలో రాజీపడొద్దు

- ఇళ్ల నిర్మాణ నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దు. ప్రతి దశలోనూ నాణ్యత నిర్ధారణ పరీక్షలు చేపట్టండి. నాణ్యత ప్రమాణాలపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) పాటిస్తూ ముందుకు వెళ్లండి. వార్డు, గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను గృహ నిర్మాణ పథకం కోసం విస్తృతంగా వాడుకోవాలి. నాణ్యత ప్రమాణాలు పాటించే అంశంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాగస్వామ్యం ఉండాలి.
- లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే సమయానికి విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ నదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. అనంతరం మిగిలిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ముందుకు వెళ్లాలి. ఈ క్రమంలో లేఅవుట్‌ల వారీగా ప్రాధాన్యత పనులు గుర్తించండి. వాటిని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయండి.

ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీ టిడ్కో ఎండీ శ్రీధర్, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ భూ రీసర్వే ఓ మైలురాయి

సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్‌వీ సింగ్

సాక్షి, అమరావతి : దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో భూములను రీసర్వే చేసి పూర్తి కచ్చితత్వంతో కూడిన భూ రికార్డులను అందిస్తున్నారని.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతూనే ఈ కార్యక్రమం విజయవంతమైందని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎస్‌వీ సింగ్ కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం'లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో తాము భాగస్వాములమైనందుకు గర్వంగా ఉందన్నారు. డైనమిక్ సీఎం దూరదృష్టితో ఆలోచించి ఎటువంటి వివాదాలు లేని భూ రికార్డులను రాష్ట్ర ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

ఇంతకాలం దేశంలో పట్వారీలు వద్ద ఉన్న భూ రికార్డుల మ్యాప్‌లు సరిగా ఉండేవి కావు. 2002లో భూరికార్డులను డిజిటలైజేషన్ కార్యక్రమం చేపట్టినప్పటికీ 2008లో అది అర్ధంతరంగా ఆగిపోయింది. కానీ, రాష్ట్రంలో విజనరీ చీఫ్ మినిస్టర్ ఎటువంటి వివాదాల్లేని భూరికార్డులను రాష్ట్ర ప్రజలకు అందించాలని కలలు కన్నారు. అందుకే దూరదృష్టితో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా 10,000 మందికి పైగా సర్వేయర్లను నియమించారు. ఇంతమంది సర్వేయర్లను ఎందుకు నియమిస్తున్నారో తొలుత ఎవ్వరికీ అర్థంకాలేదు. ఆ తర్వాత రీసర్వే కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. రీసర్వే కోసం యూఏవీ, డ్రోన్స్, హెలికాప్టర్స్, ఎయిర్‌క్రాఫ్ట్‌ను వినియోగించి సర్వే నిర్వహించారు. వీటిద్వారా ఐదు సెంటీమీటర్ల తేడా కూడా లేకుండా పూర్తి కచ్చితత్వంతో మ్యాప్‌లు వస్తున్నాయి. రాష్ట్రం చేపట్టిన ఈ భూ సర్వే దేశంలో ఒక మైలురాయి వంటిది. దేశంలో తొలిసారిగా గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజలకు పూర్తి కచ్చితత్వంతో కూడిన భూ రికార్డులను ఇస్తున్నారు. ఏపీ చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి పలురాష్ట్రాలు మమ్మల్ని సంప్రదిస్తున్నాయి. రాష్ట్రంలో 17,000 రెవెన్యూ గ్రామాలకుగాను ఇప్పటికే 7,000 గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యింది. సీఎం నిరంతర సమీక్షలు, పర్యవేక్షణవల్లే ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కలిసి పనిచేశారు. త్వరలోనే మొత్తం గ్రామాల్లో రీసర్వే కార్యక్రమాన్ని పూర్తిచేస్తాం. ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం చాలాగర్వంగా ఉంది. పేద రైతులకు ఇది ఒక దిక్సూచిగా నిలుస్తుంది.

28న పంట నష్టపరిహారం

- గోదావరి వరదలు, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు
- 45,998 మంది రైతులకు రూ.39.39 కోట్ల పరిహారం
- సీజన్ ముగియక ముందే పరిహారం పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు
- అదే రోజు 2020–21 రబీ, 2021 ఖరీఫ్‌కు సంబంధించి సున్నా వడ్డీ జమ
- 8.22 లక్షల మంది రైతులకు రూ.160.55 కోట్ల లబ్ధి
- కంప్యూటర్‌లో బటన్ నొక్కి నగదు జమ చేయనున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి : 2022 ఖరీఫ్ సీజన్‌లో వివిధ వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఆ సీజన్ ముగియక ముందే పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది ఆగస్టులో సంభవించిన గోదావరి వరదలతో పాటు సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు కురిసిన అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 45,998 మంది రైతులకు చెందిన 60,832 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా గుర్తించింది. ఇందులో 20 జిల్లాల పరిధిలో 21,799 మంది రైతుల 34,292 ఎకరాల్లో వ్యవసాయ పంటలు, 14 జిల్లాల పరిధిలో 24,199 మంది రైతుల 26,540 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 12,886 ఎకరాల్లో, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 42.5 ఎకరాల్లో రైతులు నష్టపోయారు. వ్యవసాయ పంటల్లో 11,742 ఎకరాల్లో వరి, 5,205 ఎకరాల్లో పత్తి, 4,887 ఎకరాల్లో వేరుశనగ, 3,915 ఎకరాల్లో పెసర.. ఉద్యాన పంటల్లో 7 వేల ఎకరాల్లో ఉల్లి, 1,525 ఎకరాల్లో మిరప, 439 ఎకరాల్లో కూరగాయలు, 399 ఎకరాల్లో అరటి పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు 18.95 కోట్లు, ఉద్యాన పంటలకు 20.44 కోట్లు చొప్పున మొత్తంగా రూ.39.39 కోట్లు పంట నష్ట పరిహారం చెల్లించాలని అధికారులు లెక్క తేల్చారు. ఈ మేరకు రైతుల జాబితాలను ఇప్పటికే జిల్లాల వారీగా ఆర్బీకేల్లో ప్రదర్శిస్తున్నారు.

గత మూడేళ్లలో రూ.1,795.4 కోట్లు

వరదలు, అకాల వర్షాలు వంటి వివిధ వైపరీత్యాల వల్ల 2019–20 సీజన్‌లో 1.47 లక్షల మందికి రూ.116.63 కోట్లు, 2020–21 సీజన్‌లో 12.15 లక్షల మందికి రూ.932.07కోట్లు, 2021–22 సీజన్‌లో 6.32 లక్షల మందికి రూ.564 కోట్లు చొప్పున గత మూడేళ్లలో 20.85 లక్షల మందికి రూ.1,795.4 కోట్ల పంట నష్టపరిహారం అందించారు. ప్రస్తుతం 2022–23లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 45,998 మంది రైతులకు ఈ నెల 28న రూ.39.39 కోట్లు ఇవ్వనున్నారు. అదే రోజు 2020–21 రబీ సీజన్‌కు సంబంధించి 2.54 లక్షల మందికి రూ.45.22 కోట్లు, 2021 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 5.68 లక్షల మందికి రూ.115.33 కోట్లు చొప్పున మొత్తంగా 8.22 లక్షల మందికి రూ.160.55 కోట్లు సున్నా వడ్డీ జమ చేయనున్నారు. పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ కలిసి మొత్తం రూ.199.94 కోట్లను సీఎం వైఎస్ జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్‌లో బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.

రైతుల హక్కుకు మరింత భద్రత

రైతులు సబ్ డివిజన్‌కు దరఖాస్తు చేసుకుంటే, ఆ పని ఎప్పటికి అవుతుంది? వారు ఎంత శ్రమ పడాలి? ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరగాలి? ఈ ప్రశ్నలన్నింటికీ ఇప్పటి దాకా నిర్దిష్ట సమాధానం లేదు. ఇకపై భూముల రీ సర్వే ద్వారా ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎవరైనా చెబుతారు.

సాక్షి, అమరావతి : వంద కాదు.. వెయ్యి కాదు.. ఏకంగా 92 వేల మంది రైతుల పేర్లు భూముల రీ సర్వే ద్వారా కొత్తగా రెవెన్యూ రికార్డుల్లో నమోదయ్యాయి. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా వచ్చిన ఫలితమిది. భూమి వారిదైనా, ఆ భూమిని వారే సాగు చేసుకుంటున్నప్పటికీ రెవెన్యూ రికార్డుల్లో ఇప్పటి వరకు వారి పేర్లు లేవు. ఇలాంటి 92 వేల మంది అడక్కుండానే, వారి భూములను ప్రభుత్వం రీ సర్వే చేసి, వారి పేర్లను రికార్డుల్లోకి ఎక్కించింది. ఆ భూముల్లో హద్దు రాళ్లు పాతించి, భూ హక్కు పత్రాలిచ్చింది. రీ సర్వే ఎందుకని ప్రశ్నిస్తున్న వారికి ఇదే చక్కటి సమాధానం. మామూలుగా అయితే ఇది సాధ్యమా? సర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లో 2 లక్షల మ్యుటేషన్లు జరిగాయి. 4.3 లక్షల సబ్ డివిజన్లు జరిగాయి. అంటే సుమారు 6.5 లక్షల రెవెన్యూ అంశాలు పరిష్కారమయ్యాయి. ఇవి కాకుండా ఈ గ్రామాల్లో 10 వేలకు పైగా వివాదాలను మొబైల్ మెజిస్ట్రేట్లు పరిష్కరించారు. అలాంటిది 17 వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తయితే లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుంది. ఇప్పటివరకు 6,819 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా 47,276 చదరపు కిలోమీటర్ల మేర సర్వే చేశారు. 2 వేల గ్రామాల్లో రీసర్వే అన్ని దశలు పూర్తయింది. అందులో 1,835 గ్రామాలకు సంబంధించిన 7,29,381 మంది రైతుల భూ హక్కు పత్రాలు జారీ అయ్యాయి.

అడుగడుగునా రైతుల భాగస్వామ్యం




సర్వే పూర్తయి ఆర్ఓఆర్ జారీ అయ్యాక కూడా తప్పులుంటే రైతులు అప్పీల్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది.

– జి.సాయిప్రసాద్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్,

కోర్టులతోనే ఆటలా?

- వాస్తవాలను తొక్కిపెట్టి అబద్ధాలతో పిటిషన్ వేస్తారా?
- నోటీసులు తీసుకుని కూడా అధికారులు ఇవ్వలేదని చెబుతారా?
- అబద్ధాలు చెబుతూ కోర్టు ముందే బుకాయిస్తారా?
- మీలాంటి వారి పట్ల జాలి చూపకూడదు.. లేదంటే తప్పుడు సంకేతాలు వెళతాయ్
- తలా రూ.లక్ష చొప్పున ఖర్చుల కింద చెల్లించండి
- 14 మంది ఇప్పటం ఇళ్ల యజమానులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రోద్బలంతో అధికారులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా తమ ఇళ్ల నిర్మాణాలను కూల్చివేస్తున్నారంటూ రాజకీయ నాయకుల మద్దతుతో హైకోర్టును ఆశ్రయించిన గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామానికి చెందిన కొందరు ఇళ్ల యజమానులకు న్యాయస్థానం గట్టి షాక్‌నిచ్చింది. రాజకీయ నాయకులను నమ్ముకుని కోర్టు ముందు వాస్తవాలు దాచి పెట్టి అబద్ధాలతో పిటిషన్ దాఖలు చేసినందుకు భారీ మొత్తంలో కోర్టు ఖర్చులు విధించింది. రోడ్డు మార్జిన్లను ఆక్రమించి కట్టిన నిర్మాణాల తొలగింపుపై హైకోర్టును ఆశ్రయించిన 14 మంది ఇళ్ల యజమానులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున రూ.14 లక్షలను ఖర్చుల కింద చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని పిటిషనర్లను ఆదేశిస్తూ కోర్టులతో ఎప్పుడూ ఆటలాడొద్దని హెచ్చరించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ గురువారం తీర్పు వెలువరించారు.



నిజాలను దాచిపెట్టి సానుకూల ఉత్తర్వులా?

పిటిషనర్లు వాస్తవాలను తొక్కి పెట్టి అవాస్తవాలు కోర్టు ముందుంచి సానుకూల ఉత్తర్వులు పొందారంటూ హైకోర్టు ఆక్షేపించింది. ఇలాంటి పద్ధతులకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేసింది. నిజాలను దాచి పెట్టి కోర్టు నుంచి సానుకూల ఉత్తర్వులు పొందడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనంటూ ఇళ్ల యజమానులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లు కోర్టుకు రావడం వెనుక ఎంత మాత్రం సదుద్దేశం కనిపించడం లేదంది. షోకాజ్ నోటీసులు అందుకుని కూడా అవి అందలేదంటూ కోర్టు ముందే ఇళ్ల యజమానులు బుకాయించారని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. అంతేకాక నోటీసుల్లో ఏముందో తెలియలేదన్న పిటిషనర్ల వాదన ఎంత మాత్రం నమ్మశక్యంగా లేదంటూ ఇళ్ల నిర్మాణాల కూల్చివేతలపై వారు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది.

నోటీసులివ్వలేదంటూ మధ్యంతర ఉత్తర్వులు పొందిన పిటిషనర్లు..

రోడ్డు విస్తరణలో భాగంగా తాడేపల్లి మునిసిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఇళ్ల యజమానులకు ఈ ఏడాది మే 21న చట్ట ప్రకారం నోటీసులు జారీ చేశారు. అధికారులు మానవత్వంతో వ్యవహరించి ఇళ్ల జోలికి వెళ్లకుండా ప్రహరీలను మాత్రమే తొలగించినా కొన్ని పార్టీలు రాజకీయం చేశాయి. రోడ్డును ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించటాన్ని తప్పుబడుతూ రాద్ధాంతం చేశాయి. దీనికి కులం రంగు పులిమాయి. రాజకీయ పార్టీల మద్దతుతో ఈ నోటీసులను సవాల్ చేస్తూ బెల్లంకొండ వెంకట నారాయణ, మరో 13 మంది ఇళ్ల యజమానులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా నేరుగా కూల్చివేత నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ తిల్హారీ.. కూల్చివేత నోటీసుల ఆధారంగా పిటిషనర్ల ఇళ్ల విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని మునిసిపల్ అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం తాజాగా ఈ వ్యాజ్యం మరోసారి విచారణకు రాగా పిటిషనర్లకు అధికారులు ముందుగానే షోకాజ్ నోటీసులతో పాటు ఇతర నోటీసులు కూడా అందచేశారంటూ అందుకు సంబంధించి అన్ని ఆధారాలను మునిసిపల్ కార్పొరేషన్ తరఫు న్యాయవాది మలసాని మనోహర్‌రెడ్డి, నరేష్ కుమార్‌లు కోర్టు ముందుంచారు. దీంతో ఇళ్ల యజమానుల తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి నిలదీయడంతో అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారంటూ వాస్తవాన్ని అంగీకరించారు. దీంతో ఇళ్ల యజమానుల తీరుపై న్యాయమూర్తి మండిపడ్డారు. కోర్టు ముందు వాస్తవాలను దాచిపెట్టారంటూ పిటిషన్ దాఖలు చేసిన 14 మంది ఇళ్ల యజమానులను స్వయంగా కోర్టు ముందు హాజరు కావాలంటూ ఆదేశించిన విషయం విదితమే.

ఇలాంటి వారిని వదిలిపెట్టడానికి వీల్లేదు..

హైకోర్టు ఆదేశాల మేరకు 14 మంది ఇళ్ల యజమానుల్లో 11 మంది గురువారం ఉదయం కోర్టు ముందు హాజరయ్యారు. ముగ్గురు వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేదు. మొదటి పిటిషనర్ బెల్లంకొండ వెంకట నారాయణను న్యాయమూర్తి తన దగ్గరకు పిలిచి స్వయంగా మాట్లాడారు. మీకు ఇంగ్లీష్, హిందీ వచ్చా? అని ఆరా తీశారు. తనకు రాదని వెంకట నారాయణ పేర్కొనడంతో కోర్టు అడుగుతున్న ప్రశ్నలను తెలుగులో వివరించాలని న్యాయవాది ఎస్.లక్ష్మీనారాయణరెడ్డిని న్యాయమూర్తి కోరారు. దీంతో న్యాయమూర్తి ఇంగ్లీష్‌లో అడిగిన ప్రశ్నలను లక్ష్మీనారాయణరెడ్డి తెలుగులో అనువదించి వివరించారు. మే నెలలోనే నోటీసులు అందుకున్నామని, వాటిని తీసుకుని ఎమ్మెల్యే వద్దకు వెళ్లామని వెంకట నారాయణ వెల్లడించారు. ఆ నోటీసులో ఏం రాశారో తెలియదని, తాము పెద్దగా చదువుకోలేదని చెప్పారు. ఈ సమయంలో ఇళ్ల యజమానుల తరఫు న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్లందరూ రైతులని తెలిపారు. సాధారణ నోటీసుకు, షోకాజ్ నోటీసుకు వారికి తేడా తెలియదన్నారు. వారు వాస్తవాలను దాచిపెట్టలేదంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీనిపై న్యాయమూర్తి తీవ్రంగా స్పందించారు. షోకాజ్ నోటీసులు అందుకుని కూడా అందలేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి సానుకూల ఉత్తర్వులు పొందడం వాస్తవాలను దాచిపెట్టడం కాదా? అని నిలదీశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని వదిలిపెట్టడానికి వీల్లేదన్నారు. కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేసినందుకు ఖర్చులు విధించడమే సరైన చర్యని స్పష్టం చేశారు. ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 14 మంది రూ.14 లక్షలను ఖర్చుల కింద చెల్లించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. పిటిషనర్లపై దయ చూపాలని ఇళ్ల యజమానుల తరఫు న్యాయవాది కోరగా ఈ అభ్యర్థనను న్యాయమూర్తి తోసిపుచ్చారు. ఇలాంటి వారిపై జాలి చూపితే సమాజానికి తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుందన్నారు. పిటిషనర్లు చేసిన పనికి వారిపై క్రిమినల్ కోర్టు ధిక్కారం కింద చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆ పని చేయడం లేదని, కేవలం ఖర్చులు విధించేందుకే పరిమితం అవుతున్నామంటూ ఆ మేరకు ఉత్తర్వులిచ్చారు.

క్లుప్తంగా

విశాఖ, తిరుపతి నుంచి విదేశాలకు విమానాలు నడపండి

కేంద్ర పౌరవిమానయాన శాఖకు ఏపీ ఎన్ఆర్టీఎస్ లేఖ

సాక్షి, అమరావతి: విశాఖ, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయాల నుంచి నేరుగా విమాన సర్వీసులను నడపాలని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖకు ఏపీ ప్రవాసాంధ్ర సొసైటీ(ఏపీ ఎన్ఆర్టీఎస్) లేఖ రాసింది. 50 ఏళ్లుగా రాష్ట్రం నుంచిలక్షలాది మంది ప్రజలు సౌదీఅరేబియా, కువైట్ దేశాలకు వ్యాపారం, ఉపాధి కోసం వలస వెళ్లారని, వీరి సౌకర్యార్థం నేరుగా విమాన సర్వీసులు నడపాలని విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ఏపీ ఎన్ఆర్టీఎస్ చైర్మన్ వెంకట్ ఎస్ మేడపాటి లేఖ రాశారు. విశాఖ నుంచి దుబాయ్, షార్జాకు, తిరుపతి నుంచి కువైట్‌కు నేరుగా విమాన సర్వీసులు నడపడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. పలు ప్రైవేటు విమానయాన సంస్థలు ఈ రూట్లలో సర్వీసులు నడపడానికి ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. దీనివల్ల విశాఖ నుంచి దుబాయ్‌కు ప్రయాణ సమయం 10 గంటల నుంచి 3.5 గంటలకు, తిరుపతి నుంచి ప్రయాణ సమయం 10 నుంచి 7 గంటలకు తగ్గుతుందని పేర్కొన్నారు.

సీఎం జగన్ మళ్లీ అధికారం చేపట్టాలని..

తిరుపతి నుంచి శ్రీశైలం వరకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాదయాత్ర



కొత్తపేట: రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలని కోరుకుంటూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తిరుపతి నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ నెల 27న ప్రారంభమయ్యే యాత్రకోసం ఆయన శుక్రవారం స్వగ్రామం నుంచి తిరుపతికి పయనమవుతున్నారు. అలాగే సీఎం జగన్ ముఖ్యమంత్రి కావాలని, జగ్గిరెడ్డి మరోమారు ఎమ్మెల్యే కావాలని వైఎస్సార్ సీపీ అభిమాని మల్లిడి యువరామప్రసాదరెడ్డి గతంలో తన స్వస్థలం రావులపాలెం నుంచి తిరుపతి–శ్రీశైలం పాదయాత్రను రెండేళ్ల క్రితం చేపట్టగా.. ఆయన మరణంతో తిరుపతిలో ఆగిపోయిన మొక్కును కూడా ఎమ్మెల్యే పూర్తిచేయనున్నారు.

కాకినాడ పోర్టులో ఓడల నిర్మాణం

- 8 వేలటన్నుల సామర్థ్యంతో రూపుదిద్దుకున్న 'జలరిద్ధి' నౌక
- నేడు ప్రారంభించనున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



కాకినాడ: సముద్రమార్గంలో ఎగుమతి, దిగుమతుల ద్వారా పేరొందిన కాకినాడ జిల్లాలోని కాకినాడ రేవు ఓడల నిర్మాణంలో కూడా మరో అరుదైన గుర్తింపు సాధించింది. ఎనిమిదివేల టన్నుల సామర్థ్యం కలిగిన కార్గోషిప్ 'జలరిద్ధి' ఇక్కడ రూపుదిద్దుకుంది. కాకినాడ రేవులో కార్యకలాపాలు సాగిస్తున్న శ్యాన్ మెరైన్ సంస్థ మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రూ.39 కోట్లతో ఈ నౌకను నిర్మించింది. రేవు కార్యకలాపాల్లో పేరొందిన బోత్రా కంపెనీ ఈ షిప్ నిర్మాణాన్ని శ్యాన్ మెరైన్ సంస్థకు అప్పగించింది. కాకినాడ పోర్టు నుంచి బొగ్గు, ఐరన్ ఓర్, బియ్యం వంటి సరుకులను కోల్‌కతా, ముంబై, చెన్నై వంటి రేవులకు ఎగుమతి చేసే ఈ నౌకను శుక్రవారం రాష్ట్ర రేవులశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించనున్నారు. కాకినాడ పోర్టులో తొలిసారిగా ఎనిమిదివేల టన్నుల సామర్థ్యంగల కార్గో నౌకను నిర్మించడంపై పోర్టువర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రారంభానికి సిద్ధమైన జలరిద్ధి నౌకను గురువారం కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పరిశీలించారు. ఎనిమిదివేల టన్నుల సామర్థ్యంగల కార్గోషిప్ నిర్మాణంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 500 మందికి ఉపాధి లభించిందని శ్యాన్ మెరైన్ సంస్థ అధినేత అహ్మద్ ఆలీషా చెప్పారు.

రామోజీ.. తప్పుడు రాతలొద్దు

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



సాక్షిప్రతినిధి, తిరుపతి: 'రామోజీరావుగారూ.. తప్పుడు రాతలు రాసి మామధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నావు. మీ రాతలను ఎవ్వరూ నమ్మరు. నమ్మేరోజులు పోయాయి..' అని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. తాను వైఎస్సార్ సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడినంటూ ఈనాడులో గురువారం అసత్య, తప్పుడువార్త రాశారని మండిపడ్డారు. ఆయన గురువారం తిరుపతిలో విలేకరులతో మాట్లాడారు. చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని యువకుడు, ఎమ్మెల్సీ భరత్‌కి ఇవ్వటం చాలా ఆనందంగా ఉందన్నారు. భరత్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్ దళితులకు పెద్దపీట వేశారని చెప్పారు. సీఎం సహకారంతో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించిన తాను జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీపడే వ్యక్తిని కాదని తేల్చిచెప్పారు. దళితులను కించపరిచే విధంగా మరోసారి తప్పుడు రాతలు రాస్తే క్షమించేదిలేదన్నారు.

రాయలసీమకు కొత్తగా 9 జాతీయ రహదారులు

రూ.9,009 కోట్లు కేటాయింపు.. 411 కిలోమీటర్ల మేర నిర్మాణం



- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి ఊతం
- 28న భూమిపూజ చేయనున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మరిన్ని జాతీయ రహదారుల అభివృద్ధికి ముందడుగు పడింది. రాష్ట్రంలో కొత్తగా 9 జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఆమోదం తెలిపింది. వీటికి ఏకంగా రూ.9,009 కోట్లు కేటాయించింది. మొత్తం 411 కిలోమీటర్ల నిడివి ఉన్న ఈ రహదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను యథాతథంగా ఆమోదించింది. రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ రహదారులను ప్రతిపాదించింది.

పొడవైన తీరప్రాంతం ఉన్న రాష్ట్రాన్ని పోర్టు ఆధారిత పరిశ్రమలతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతంలో రెండుసార్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై జాతీయ రహదారులపై ప్రతిపాదనలను సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం వాటిని ఆమోదించింది. తొలి దశలో గత ఏడాది కేంద్ర మంత్రి గడ్కరీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.15 వేల కోట్లతో నిర్మించనున్న జాతీయ రహదారులకు విజయవాడలో భూమి పూజ చేశారు. రెండో దశ కింద రాయలసీమలో జాతీయ రహదారుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ మేరకు కొత్తగా 9 రహదారులతో పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. వీటికి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల అభివృద్ధి శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 28న తిరుపతిలో భూమిపూజ చేయనున్నారు. ఇప్పటికే రూ.204 కోట్లతో 19 కిలోమీటర్ల మేర నిర్మించిన రెండు జాతీయ రహదారులను ఆయన ప్రారంభిస్తారు.

కేంద్ర మంత్రి గడ్కరీ పర్యటన ఇలా...



కేంద్ర మంత్రి గడ్కరీ ఈ నెల 27, 28 తేదీల్లో తిరుపతిలో పర్యటిస్తారు. ఆయన 27వ తేదీ రాత్రికి తిరుమల చేరుకుని తెల్లవారుజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొంటారు. అనంతరం 28న తిరుపతిలో నిర్వహించే కార్యక్రమంలో, జాతీయ రహదారుల భూమిపూజలో పాల్గొంటారు.

రాష్ట్రంలో కొత్తగా నిర్మించనున్న 9 జాతీయ రహదారులు

జాతీయ రహదారి	పొడవు(కిలోమీటర్లు)	నిధులు(రూ.కోట్లలో)
మదనపల్లి-పీలేరు-తిరుపతి నాలుగు లేన్ల రహదారి	94	2,899
మైదుకూరు- బద్వేలు సెక్షన్ నాలుగు లేన్ల రహదారి	45	1,064
నాయుడుపేట- తూర్పు కనుపూరు ఆరు లేన్ల రహదారి	35	1,399
చిల్లకూరు క్రాస్ - తూర్పు కనుపూరు నాలుగు లేన్లు, తూర్పు కనుపూరు నుంచి కృష్ణపట్నం పోర్టు దక్షిణ గేటు వరకు ఆరు లేన్లు	36	909
తమ్మినపట్నం - మొల్లూరు నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి, మొల్లూరు నుంచి కృష్ణపట్నం పోర్టు వరకు ఆరు లేన్లు	16	609
తాడిపత్రి - ముద్దనూరు నాలుగు లేన్ల రహదారి	51	724
బి.కొత్తపల్లి - గోరంట్ల నాలుగు లేన్ల రహదారి	57	840
ముదిరెడ్డిపల్లి నుంచి కడప జిల్లా సరిహద్దు వరకు పావ్డ్ సోల్డర్స్‌తో రెండు లేన్ల రహదారి	36	279
కడప-నెల్లూరు జిల్లా సరిహద్దు నుంచి సీఎస్‌పురం వరకు పావ్డ్ సోల్డర్స్‌తో రెండు లేన్ల రహదారి	41	286
మొత్తం	411	9,009

ప్రారంభించనున్న జాతీయ రహదారులు

ప్రాజెక్టు	పొడవు (కిలోమీటర్లు)	నిధులు రూ.కోట్లలో)
జౌనిపల్లె-తోటకమ్మ నుంచి వి.కోట-నాయక్కనేరి సెక్షన్‌లోపావ్డ్ సోల్డర్స్‌తో రెండు లేన్ల రహదారి	18	148
కదిరి వద్ద నాలుగు లేన్ల ఆర్వోబీ	1.4	56
మొత్తం	19.4	204

5న విజయవాడకు రాష్ట్రపతి



సాక్షి, అమరావతి: రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా డిసెంబర్ 5వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఆమె ఐదో తేదీ విజయవాడలో పర్యటిస్తారు. విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ రాష్ట్రంలో నిర్మించిన మూడు జాతీయ రహదారులను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. మరో జాతీయ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి భవన్ సమాచారం ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతానికి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆర్ అండ్ బీ శాఖ రాష్ట్రపతి పర్యటన కోసం సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం రాయచోటి–అంగల్లు సెక్షన్ జాతీయ రహదారిని, జాతీయ రహదారి–205పై నాలుగు లేన్ల ఆర్వోబీ–అప్రోచ్ రోడ్లను, కర్నూలులోని ఐటీసీ జంక్షన్ వద్ద నిర్మించిన ఆరు లేన్ల గ్రేడ్ సెపరేటెడ్ నిర్మాణాలను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ముదిగుబ్బ–పుట్టపర్తి రహదారి విస్తరణ పనులకు భూమి పూజ చేస్తారు.

హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మద్రాసు హైకోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులను వివిధ హైకోర్టులకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం గురువారం తీర్మానం చేసింది. బదిలీకి సిఫారసు చేసిన వారిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బాధ్యతలు నిర్వర్తిస్తున్న జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ దొనడి రమేష్, తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ డాక్టర్ దేవరాజు నాగార్జున్, మద్రాసు హైకోర్టుకు చెందిన జస్టిస్ వీఎం వేలుమణి, జస్టిస్ టి.రాజా ఉన్నారు. ఈ ఏడుగురిలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి పాట్నా హైకోర్టుకు, జస్టిస్ లలిత కర్ణాటకకు, జస్టిస్ నాగార్జున్ మద్రాసు హైకోర్టుకు, జస్టిస్ దేవానంద్ మద్రాసు హైకోర్టుకు, జస్టిస్ రమేష్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీకి కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ వేలుమణిని కలకత్తా హైకోర్టుకు, జస్టిస్ టి.రాజాను రాజస్థాన్ హైకోర్టుకు బదిలీకి సిఫారసు చేసింది. ఈ సిఫారసులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసిన వెంటనే కేంద్రం వీరి బదిలీలను నోటిఫై చేస్తుంది. జస్టిస్ అభిషేక్‌రెడ్డి 2019, ఆగస్టు 26న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన బదిలీ వెనుక రాజకీయం ఉందని భావించిన హైకోర్టు న్యాయవాదులు మూడు రోజులపాటు విధులను సైతం బహిష్కరించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్‌తో సైతం చర్చించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ అభిషేక్‌రెడ్డి బదిలీ ఆగుతుందని అందరూ భావించారు. అయితే అందుకు విరుద్ధంగా గురువారం బదిలీ తీర్మానం జరిగింది. ఆయనతో పాటు బదిలీకి ప్రతిపాదించిన గుజరాత్ న్యాయమూర్తి జస్టిస్ నిఖిల్ కరేల్ బదిలీ మాత్రం ఆగిపోయింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ దేవానంద్ 2020 జనవరి 13న న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ దొనడి రమేష్ కూడా అదే రోజు నియమితులయ్యారు. వాస్తవానికి జస్టిస్ లలిత, జస్టిస్ నాగార్జున్, జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేష్‌ల బదిలీలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ లలిత్ ఉండగానే జరగాల్సి ఉంది. అప్పుడు సాంకేతిక కారణాలతో ఆగాయి. జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ లలిత, జస్టిస్ నాగార్జున్ బదిలీతో తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి తగ్గనుంది. ఏపీ హైకోర్టులో జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేష్‌ల బదిలీతో న్యాయమూర్తుల సంఖ్య 28కి తగ్గనుంది.

నెల్లూరు కోర్టులో కేసు ఫైళ్ల దొంగతనంపై సీబీఐ దర్యాప్తు

- రాష్ట్ర ప్రభుత్వం, కాకాణి అభ్యంతరం లేదనడంతో సీబీఐకి అప్పగిస్తున్నామన్న ధర్మాసనం
- సీబీఐకి సహకరించాలని జిల్లా ఎస్పీకి ఆదేశం

సాక్షి, అమరావతి: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దాఖలు చేసిన ఫోర్జరీ కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలు నెల్లూరు జిల్లా కోర్టు నుంచి దొంగతనానికి గురైన వ్యవహారంలో హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. నెల్లూరు కోర్టులో జరిగిన దొంగతనం కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తే ఎలాంటి అభ్యంతరం లేదని అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు మంత్రి కాకాణి చెప్పడంతో హైకోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సమర్థమైన అధికారి సరైన రీతిలో దర్యాప్తు జరిపి వీలైనంత త్వరగా చార్జిషీట్ దాఖలు చేయాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. దొంగతనంపై నమోదైన కేసుకు సంబంధించిన ఫైళ్లను, కేసు డైరీని సీబీఐకి అప్పగించాలని నెల్లూరు చిన్నబజార్ పోలీసులను ఆదేశించింది. సీబీఐకి సహకరించాలని నెల్లూరు జిల్లా ఎస్పీని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన ధర్మాసనం గురువారం తీర్పు చెప్పింది.

సీబీఐకి ఇస్తే అభ్యంతరం లేదన్న ప్రభుత్వం, కాకాణి

మంత్రి కాకాణిపై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దాఖలు చేసిన కేసుకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలు నెల్లూరు నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి మాయమైన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి (పీడీజే) సి.యామిని పంపిన నివేదికను పరిశీలించిన హైకోర్టు ఈ వ్యవహారంపై సుమోటోగా విచారణ జరపాలని నిర్ణయించింది. ఆ నివేదికను సుమోటో పిటిషన్‌గా మలిచింది. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, సీబీఐ డీజీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్), నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితోపాటు మరికొందరిని ప్రతివాదులుగా చేర్చింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. ఈ దొంగతనం కేసుపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి న్యాయవాది కె.రతంగపాణిరెడ్డి సైతం సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తే తమకూ ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కోర్టు ఆదేశాలిస్తే దర్యాప్తు చేస్తామని సీబీఐ తెలిపింది. దీంతో గతంలో ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా తన నిర్ణయాన్ని వెలువరించిన సీజే ధర్మాసనం.. ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న వ్యక్తి నిందితుడిగా ఉన్న కేసుకు సంబంధించిన ఫైళ్లు మాయమయ్యాయని తెలిపింది. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడంతోపాటు ఆ కేసుల విచారణను శీఘ్రగతిన పూర్తిచేయాలని, ఆ విచారణను హైకోర్టు పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చిందని గుర్తుచేసింది. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు సుప్రీంకోర్టు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో.. నెల్లూరు కోర్టు, యంత్రాంగం, పోలీసులు కేసు ఫైళ్లను భద్రపరిచే విషయంలో మరింత అప్రమత్తతతో వ్యవహరించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. నేరారోపణలను రుజువుచేసే ఆధారాలను కోర్టు ముందుంచనిపక్షంలో ఎంపీ, ఎమ్మెల్యేలపై కేసు వీగిపోయే ప్రమాదం ఉందంది. నిందితులను చట్టం ముందు నిలబెట్టే విషయంలో సమయానుగుణ, సరైన చర్యలు చేపట్టని పక్షంలో ప్రజలు న్యాయప్రక్రియపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపింది. ప్రస్తుత కేసులో పలుకుబడి కలిగిన వ్యక్తులు నిందితులుగా ఉన్న నేపథ్యంలో.. కేసు ఫైళ్ల దొంగతనం వెనుక ఎవరున్నారన్న మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మాసనం పేర్కొంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫైళ్ల దొంగతనం కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకి అప్పగిస్తున్నట్లు తెలిపింది.

వాస్తవాలు వెలుగులోకి వస్తాయి: కాకాణి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: 'హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. నెల్లూరు కోర్టులో దొంగతనం కేసు విచారణ సీబీఐకి అప్పగించడానికి అభ్యంతరం లేదని చెప్పాం..' అని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీబీఐ విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, టీడీపీ నేతల నోళ్లు మూతపడతాయని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవాళ్లు సత్యంగా ఉండాలని, అందుకే సీబీఐ విచారణకు అభ్యంతరం తెలపలేదని చెప్పారు. చంద్రబాబుకు దమ్ము, ధైర్యం ఉంటే ఆయనపై వచ్చిన ఆరోపణల మీద సీబీఐ విచారణ కోరాలని సవాల్ చేశారు. సీబీఐ విచారణ అంటే కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకున్న నీచ సంస్కృతి చంద్రబాబుదని ఎద్దేవా చేశారు.

బీసీ బిల్లుపై బీజేపీ విధానం ప్రకటించాలి

- ఎంపీ ఆర్.కృష్ణయ్య

సాక్షి, న్యూఢిల్లీ: బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ బిల్లును రూపొందించి పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయమై బీజేపీ తన విధానాన్ని ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం బీసీల మహాధర్నా చేపట్టారు. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేస్తారా?

ఖర్చుల కింద రూ.లక్ష కట్టండి.. ముగ్గురు పిటిషనర్లకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) పేరుతో కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేసినందుకు హైకోర్టు ముగ్గురు పిటిషనర్లకు రూ.లక్ష జరిమానా విధించింది. నాలుగు వారాల్లో ఈ మొత్తాన్ని న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తాన్ని చెల్లించకపోతే దానిని వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటుపై వారు దాఖలు చేసిన పిల్‌ను కొట్టేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు ధర్మాసనం తీర్పు వెలువరించింది. తూర్పు గోదావరి జిల్లా మర్రిపూడి గ్రామ పరిధిలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటును సవాలు చేస్తూ జి.సుధాకర్, మరో ఇద్దరు పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సమయంలో పీసీబీ తరఫు న్యాయవాది సురేందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఇదే అంశంపై సింగిల్ జడ్జి ముందు ఓ వ్యక్తి పిటిషన్ వేశారని, అందులో న్యాయమూర్తి ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. ఇది తెలిసినా పిటిషనర్లు పిల్ దాఖలు చేశారని, ఆ విషయం పిల్‌లో చెప్పలేదని, ఇది కోర్టును తప్పుదోవ పట్టించడమేనన్నారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. పిటిషనర్లకు భారీ ఖర్చులు విధిస్తామని, దానిపై తీర్పునిస్తామని చెప్పింది. గురువారం ఆ తీర్పు కాపీని అందుబాటులోకి తెచ్చింది. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటును అడ్డుకోవాలన్న ఉద్దేశం ఉన్న కొందరు వ్యక్తుల ప్రోద్బలంతోనే పిటిషనర్లు ఈ వ్యాజ్యం దాఖలు చేశారని ధర్మాసనం తన తీర్పులో ఆక్షేపించింది. ఇలాంటి వాటిని చూస్తూ మౌనంగా ఉండలేమని స్పష్టంచేసింది.

జనసేన పోరాటం ఎవరిని సీఎం చేయడానికి?

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప

పుంగనూరు (చిత్తూరు): జనసేన శ్రేణులు ఎవరిని సీఎంను చేసేందుకు ఆరాటపడుతున్నారు? పవన్‌నా లేక చంద్రబాబునా? లేదా అసలు బాబుకు బంట్రోతుగా పవన్ ఊడిగం చేస్తారా? అనేది చెప్పాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక యుఎస్ఆర్ సర్కిల్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్పతో కలిసి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ ఎల్లో మీడియా, ప్రతిపక్ష నాయకులు కలిసి చంద్రబాబును సీఎంను చేసేందుకు ఆరాటపడుతున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా జనసేన ప్రవర్తిస్తోందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒంటరి పోరాటం చేశారని, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్ కూడా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మీ కొరకు రాత్రిని వస్త్రంగానూ, నిద్రను మృత్యు శాంతిగానూ, పగలును బ్రతికి లేచే సమయంగానూ చేసినవాడు అల్లాహ్‌యే.
– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, నవంబర్, 25

ఈ ఉద్యోగాలకు ఏమైంది?

మొన్న మైక్రోసాఫ్ట్, ట్విట్టర్... నిన్న వాట్సప్, ఫేస్‌బుక్‌ల మాతృసంస్థ మెటావర్స్... నేడు అమెజాన్... హెచ్‌పీ! వరుసగా ఉద్యోగాల్లో కోతల వార్తలే. అమెరికన్ టెక్ సంస్థలు అనేకం ఉద్యోగస్థుల్ని తగ్గించుకొనే పనిలో పడడంతో వేలమంది వీధిన పడనున్నారు. సదరు సంస్థల భారతీయ శాఖల్లో పనిచేస్తున్న మనవాళ్ళ మీదా అనివార్యంగా ఆ ప్రభావం ఉండనుంది. ఏ రోజు ఏ కంపెనీ 'పింక్ స్లిప్' ఇస్తుందో తెలియని కంగారు పుట్టిస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం సహా అనేక పరిణామాలతో ద్రవ్యోల్బణం పెరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తుబిస్తుగా మారింది. లాభాలు పడిపోతూ, ప్రపంచమంతటా మాంద్యం తప్పదనే భయం నెలకొంది. అమెజాన్ నుంచి డిస్నీ దాకా దిగ్గజ టెక్ సంస్థలు శ్రామికశక్తిని పునర్వ్యవస్థీకరించు కుంటున్నదీ అందుకే. ఎక్కడికెళ్ళి ఆగుతుందో తెలియని ఈ పరిస్థితి భారత్ సైతం అప్రమత్తం కావాలని గుర్తుచేస్తోంది.

శ్రామికశక్తి పునర్మూల్యాంకనంతో ఈ ఏడాది ఇప్పటి వరకు 850కి పైగా టెక్ కంపెనీల్లో లక్షా 37 వేల వైట్ కాలర్ ఉద్యోగులు ఇంటి బాట పట్టాల్సి వచ్చిందని ఓ అంతర్జాతీయ అంచనా. లిఫ్ట్, స్ట్రైప్, కాయిన్‌బేస్, షాపిఫై, నెట్‌ఫ్లిక్స్, శ్నాప్, రాబిన్‌హుడ్, చైమ్, టెస్లా అనేక సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. అమెరికా కేంద్రంగా నడుస్తున్న భారీ సంస్థలు ఒక్క గత నెలలోనే 33,843 ఉద్యోగాలకు మంగళం పలికాయి. ఉద్యోగాల కోత సుమారు 13 శాతానికి ఎగబాకింది. 2021 ఫిబ్రవరి నుంచి గత నెల వరకు చూస్తే – ఒకే నెలలో ఇన్ని ఉద్యోగాలపై వేటు పడడం ఇదే అత్యధికం.

పులి మీద పుట్రలా గూగుల్ సైతం ఈ వారం ఉద్వాసనల బాట పట్టింది. లక్షా 87 మందితో టెక్ రంగంలో అతి పెద్ద ఉద్యోగ సంస్థ అయిన గూగుల్ 10 వేల మందిని ఇంటికి సాగనంపడానికి సిద్ధమవుతోందని ప్రాథమిక వార్త. ఆ సంస్థకు అనుకూలమైన మార్కెట్ పరిస్థితులు నెలకొన్నాయి. పైపెచ్చు సంస్థలో గణనీయమైన వాటాతో యాజమాన్య నిర్ణయాలను ప్రభావితం చేసే 'యాక్టివిస్ట్ హెడ్జ్ ఫండ్' నుంచి ఒత్తిడి ఉంది. అలా 6 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకొనే పనిలోకి దిగింది. పని తీరులో రేటింగు అతి తక్కువగా ఉన్నవారినే తొలగిస్తామన్నది గూగుల్ చెబుతున్న మాట. దానికి సమర్థమైన ర్యాంకింగ్ విధానం ఉందంటున్నా, అది ఏ మేరకు లోపరహితమో చెప్పలేం.

ప్రస్తుత కోతల పరిస్థితి గూగుల్ స్వయంకృతమని నిపుణుల మాట. అవసరానికి మించి శ్రామిక శక్తి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా, పెడచెవిన పెట్టి గత త్రైమాసికంలో ఆ సంస్థ ఎడాపెడా కొత్త ఉద్యోగస్థుల్ని తీసుకుంది. అదీ భారీ వేతనాలకు తీసుకోవడం మెడకు గుదిబండైంది. లాక్‌డౌన్లలో పని నడపడానికి అమెరికా లాంటి చోట్ల తీసుకున్న ఉద్యోగాలు ఇప్పుడు వాటికి ఎక్కువయ్యాయి. ఉద్యోగస్థానాల్లో గణనీయంగా ఊపందుకున్న ఆటోమేషన్ ప్రభావం సరేసరి. వెన్నాడుతున్న ఆర్థిక మాంద్యానికి తోడు కరోనా అనంతర విక్రయాలు తగ్గాయి. ఫలితంగా పదేళ్ళుగా వీర విజృంభణలో ఉన్న టెక్‌సంస్థలు కొత్త వాస్తవాన్ని జీర్ణించుకోవాల్సి వచ్చింది. ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి సంస్థ హెచ్‌పీ వచ్చే 2025 చివరికి 6 వేల ఉద్యోగాలను తగ్గించుకుంటామని ప్రకటించింది.

ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ 10 వేల మందికి పింక్ స్లిప్పులు ఇస్తామనేసరికి, మన దేశంలోని దాని శాఖలోనూ ప్రకంపనలు మొదలయ్యాయి. 'మీ అంతట మీరు ఉద్యోగాలు వదిలేయం'డంటూ అమెజాన్ ఇండియా తన ఉద్యోగులకు 'స్వచ్ఛంద వీడ్కోలు పథకం' (వీఎస్పీ) ప్రకటించడం చర్చ రేపుతోంది. మూకుమ్మడిగా ఇంటికి సాగనంపడాన్ని వ్యతిరేకిస్తూ మన కార్మిక శాఖకు ఫిర్యాదులు రావడం, వీఎస్పీ వివరాలను అందించాలంటూ మన ప్రభుత్వం ఇక్కడి శాఖను అడగడం చకచకా జరిగాయి. నిజానికి, కరోనా సంక్షోభం తర్వాత ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా, ఐరోపాలు మూడూ బాగా మందగించాయి. అందుకే, వచ్చే 2023లో ప్రపంచానికి మాంద్యం తప్పదని వరల్డ్ బ్యాంక్ అధ్యయనం. ప్రపంచ ఆర్థికాభివృద్ధి నిదానించి, మరిన్ని దేశాలు మాంద్యం లోకి జారితే వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లోని ప్రజానీకం దుష్పరిణామాలు చవిచూడాల్సి వస్తుంది.

ప్రపంచానికి మెడ మీద కత్తిలా మాంద్యం భయపెడుతున్న వేళ, మనమూ అప్రమత్తం కావాలి. ప్రపంచీకరణతో ఇవాళ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ విపణికి మనం ముడిపడి ఉన్నాం. ముందు జాగ్రత్త చర్యలకు దిగాలంటున్నది అందుకే. రానున్న పరిణామాల్ని దీటుగా ఎదుర్కోవడానికి ఏ మేరకు సిద్ధంగా ఉన్నామన్నది కీలకం. ప్రపంచశ్రేణి టెక్ సంస్థల కార్యకలాపాల్లో మన ఐటీ సంస్థల ప్రమేయముంది గనక ఉద్యోగ విపణిలో సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలి. ఐటీ రంగంలో మొదలైన కోతలు ఇతర రంగాలకూ పాకే ముప్పుంది. సత్వరం మన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే మార్గాలు వెతకాలి. అదనపు పెట్టుబడులు వచ్చేలా, ఉత్పాదకత పెరిగేలా విధానాలు నిర్ణయించడం దారిద్ర్య నిర్మూలనకూ, వృద్ధికీ కీలకం.

కార్మిక హక్కులను నీరుగార్చి, ఉద్యోగాలు ఉంటాయో, ఊడతాయో తెలియని అనిశ్చితి, అభద్రత కల్పించడం ఏ రంగానికైనా మంచివి కావు. అసలే కరోనాలో ఉపాధి పోయి రోజువారీ శ్రామికులు చిక్కుల్లో ఉన్నారు. ఇప్పుడు వైట్ కాలర్ ఐటీ రంగ ఉద్యోగుల పరిస్థితీ అదే అంటే ఉన్న సంక్షోభం ఇంకా తీవ్రమవుతుంది. ఇప్పటికీ మన స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) మెరుగ్గా ఉందంటున్న పాలకులు మేకిన్ ఇండియా స్వప్నాలను చూపడమే కాక, ఉద్యోగక్షేత్రంలోనూ దాని ఫలాలు అందించగలిగితే మంచిది. కిందపడ్డా మళ్ళీ పైకి లేస్తాం!

ముందు నుయ్యి... వెనుక గొయ్యి

విశ్లేషణ



డి. పాపారావు

పెట్టుబడిదారీ వ్యవస్థ డొల్లతనం ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు మరణశాసనం లిఖిస్తోంది. సాంకేతిక పురోగతి వేగం పుంజుకున్న కొద్దీ నిరుద్యోగం పెరుగుదల, వృద్ధి రేటు పతనం వంటి రూపాలలో ప్రజల జీవితం అతలాకుతలం అవుతోంది. ఆదాయం తగ్గిపోవడంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి వస్తు సేవల వినియోగం తగ్గిపోతోంది. ఈ స్థితిలో ప్రజల కొనుగోలుశక్తిని పెంచడం కోసం ప్రభుత్వాలు కరెన్సీ ముద్రిస్తున్నాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ద్రవ్యోల్బణం తగ్గించడానికి వడ్డీరేట్లు పెంచుతున్నారు. దీంతో ఉత్పాదకత తగ్గిపోతోంది. మొత్తం మీద ఒక అనివార్య చక్రబంధంలో పెట్టుబడిదారీ దేశాలు చిక్కుకు పోయాయి.

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ఇప్పటి వరకూ వాయిదా వేసిన తన అధికారిక మరణ ప్రకటనను నేడు ముఖాముఖి ఎదుర్కోక తప్పని స్థితి ఏర్పడింది. నిజానికి వ్యవస్థ తాలూకు అంతిమ వైఫల్యం 3, 4 దశాబ్దాల క్రితమే నిర్ధారణ అయిపోయింది. 1979ల తర్వాత పెట్టుబడి దారి ధనిక దేశాలలో ఆయా వ్యవస్థలు ఇక ఎంత మాత్రమూ ప్రజలకు ఉపాధిని కల్పించలేని పరిస్థితులు వేగవంతం అయ్యాయి. దీనికి కారణాలుగా అప్పటికే పెరిగిపోసాగిన యాంత్రీకరణ; ఈ దేశాలలో కార్మికులు, ఉద్యోగుల వేతనాలు అధికంగా ఉన్నాయి గనుక అక్కడి నుంచి పరిశ్రమలు చైనా వంటి చౌక శ్రమ శక్తి లభించే దేశాలకు తరలిపో నారంభించడం వంటివి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు అన్నీ, మరీ ముఖ్యంగా అమెరికా వంటివి తమ పారిశ్రామిక పునాదిని కోల్పోయాయి. అలాగే 1990ల అనంతర సాఫ్ట్‌వేర్, ఇంటర్నెట్ విప్లవా లతో ఈ దేశాలలోని సేవారంగం కూడా (ఐటీ, బీపీఓ) భారత దేశం వంటి దేశాలకు తరలిపోయింది.

ఈ క్రమంలోనే ఆయా ధనిక దేశాలలోని ప్రజలకు ఇక ఎంత మాత్రమూ ఉపాధి కల్పించలేని ప్రభుత్వాలూ, వ్యవస్థలూ ఆ ప్రజ లలో అసంతృప్తి జ్వాలలు రగులకుండానూ, వారి కొనుగోలు శక్తి పతనం కాకుండానూ కాపాడుకునేందుకు దశాబ్దాల పాటు క్రెడిట్ కార్డుల వంటి రుణ సదుపాయాలపై ఆధారపడ్డాయి. అలాగే 1990 లలో యావత్తూ... సుమారు 2001 వరకూ ఇంటర్నెట్ ఆధారిత హైటెక్ కంపెనీల షేర్ల విలువలలో భారీ వృద్ధి ద్వారా జరిగిన షేర్ మార్కెట్ సూచీల పెరుగుదల పైనా వ్యవస్థలు నడిచాయి. ఇక చివరగా 2003 తర్వాతి కాలంలో... 2008 వరకూ రియల్ ఎస్టేట్ బూమ్‌పై ఆధారపడి ప్రజల కొనుగోలు శక్తి కొనసాగింది. అంతి మంగా 2008 చివరిలో ఈ రియల్ బుడగ పగిలిపోవడంతో వ్యవస్థలో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది.

ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు వేరే దారిలేక ఈ ధనిక దేశాలన్నీ ప్రజల కొనుగోలు శక్తిని నిలబెట్టేందుకు, ఉద్దీపన రూపంలో కరెన్సీల ముద్రణను మార్గంగా ఎంచుకున్నాయి. దీంతో ధనిక దేశాల న్నింటిలోనూ ద్రవ్యోల్బణం 4 దశాబ్దాల రికార్డు స్థాయికి చేరింది. ఈ ద్రవ్యోల్బణ పరిస్థితికి మరో ముఖ్యమైన కారణం ధనిక దేశాలలో దేశీయంగానే సరుకులూ, సేవల ఉత్పత్తి తాలూకూ పారిశ్రామిక పునా దులు లేకపోవడం. ఫలితంగా ఈ దేశాలలో ముద్రించబడిన డబ్బు, అవి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోన్న సరుకులు, సేవలకు ఖర్చవుతోంది.

అందుకే ద్రవ్యోల్బణం తగ్గడంలేదు. దాంతో ప్రస్తుతం దరిదాపు అన్ని ధనిక దేశాలూ ద్రవ్యోల్బణం అదుపు కోసం బ్యాంకు వడ్డీ రేట్లను పెంచసాగాయి. ఈ క్రమంలో పెరిగిన వడ్డీ రేట్ల వలన ఆయా దేశా లలో రుణ స్వీకరణ తగ్గిపోతోంది. ఇది వేగంగా ప్రజల కొనుగోలు శక్తి



పతనానికీ... అంటే అంతిమంగా వృద్ధి రేటు పతనానికీ దారితీస్తోంది. అదీ కథ!

అంటే ఆర్థిక మాంద్య స్థితిలో ఉద్దీపన కోసం కరెన్సీలు ముద్రిస్తే రెండో ప్రక్కన ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. అలాగని వడ్డీ రేట్లను పెంచితే తక్షణమే ఆర్థిక వృద్ధి రేటు పడిపోయి నిరుద్యోగం పెరుగు తోంది. కొద్ది నెలల క్రితం ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే పేరిట అమె రికాలో వడ్డీ రేట్లు పెంచగానే తర్వాతి త్రైమాసిక కాలం నుంచీ ఆర్థిక వృద్ధి రేటు అకస్మాత్తుగా పడిపో సాగింది. వ్యవస్థ పరిమితులలో పరిష్కారం సాధ్యంకాని చిక్కుముడిగా... వైరుధ్యంగా ఈ పరిస్థితి తయారయ్యింది. ముందు నుయ్యి... వెనుక గొయ్యి స్థితి ఇది.

స్థూలంగానే... ఆయా ధనిక దేశాల ఆర్థిక వ్యవస్థల్లో ఆర్థిక సంక్షోభ కాలంలో ఉద్దీపనలు లేదా వాటి ద్వారా ప్రభుత్వమే పూను కొని (ప్రైవేటు పెట్టుబడి దారులకు బదులు) ఉపాధి కల్పన చేసి వ్యవస్థను తిరిగి గట్టెక్కించే అవకాశాలు నేడు సన్నగిల్లి పోయాయి. యాంత్రీకరణ వేగం పెరగడం... విపరీతమైన స్థాయిలో మర మను షుల వినియోగం పెరగడం వంటి వాటి వలన నేడు ఈ దేశాలలో ఉపాధి కల్పనకు అవకాశాలు ఇక ఎంత మాత్రమూ లేకుండా పోతున్నాయి. వాస్తవంలో నేటి ప్రపంచంలో జరిగిన... జరుగుతోన్న హైటెక్ సాంకేతిక విప్లవం ప్రజల జీవితాలను మరింత మెరుగు పరచాల్సింది. ఎందుకంటే ప్రతి కొత్త సాంకేతిక ఆవిష్కరణ ప్రజల కనీస అవసరాలను తీర్చడానికి భారీగా ఉత్పత్తిని పెంచి తద్వార జన జీవితాన్ని మరింత సులువైనదిగా, సంపన్నవంతమైనదిగా మార్చ గలగాలి.

కానీ ఇప్పుడు జరుగుతోంది... సాంకేతిక పురోగతి వేగం పుంజుకున్న కొద్దీ నిరుద్యోగం పెరుగుదల... వృద్ధి రేట్ల పతనం వంటి రూపాలలో ప్రజల జీవితం అతలాకుతలం అవుతోంది. అంటే కమ్యూ నిస్టు సిద్ధాంత కారుడు కారల్ మార్క్స్ పరిభాషలో చెప్పాలంటే... నేడు జరుగుతోంది ఉత్పత్తి శక్తులు ఎదుగుతున్న కొద్దీ అవి ప్రజలకు మేలుచేయక పోగా... వినాశకరకంగా మారడమే. ఈ పరిస్థితికి కారణం నేటి వ్యవస్థ తాలూకు కీలక చలన సూత్రం లాభాల కోసం మాత్రమే పెట్టుబడులు పెట్టడం. అంటే ఇక్కడ... ఈ వ్యవస్థలో నిర్జీవమైన డబ్బును... లాభార్జన ద్వారా... మరింత అధిక డబ్బుగా మార్చడం అనేదే ప్రాథమిక సూత్రం. దీనిలో ప్రాణం ఉన్న మను షులు... ప్రాణం లేని పెట్టుబడీ, దాని తాలూకు లాభాల కోసం పని చేస్తున్నారు. అందు చేత ఇక్కడ మనుషుల స్థానంలో యంత్రాలను పెట్టుకొని లాభాలు సంపాదించుకోగలిగితే అది పెట్టుబడి దారులకు మహా సంతోషం. అలాగే ఈ పెట్టుబడి దారులు తమ ఈ ఆలోచనా విధానం వలన ఏర్పడిన ఆర్థిక మాంద్యాల కాలంలో ప్రజల కొను గోలు శక్తి, డిమాండ్ పడిపోయినప్పుడు ఆ స్థితి నుంచి వ్యవస్థను గట్టెక్కించేందుకు ఇక ఎంత మాత్రమూ కొత్తగా పెట్టుబడులు పెట్టరు. అప్పుడు ప్రభుత్వాలు రంగంలోకి దిగి ప్రజల కొనుగోలు శక్తిని కాపాడవలసి రావడమే ప్రతి ఆర్థిక మాంద్య కాలంలోనూ జరిగింది.

అయితే 1980ల నుంచి ప్రపంచ వ్యాప్తంగా అమలులోకి వచ్చిన నయా ఉదార వాద సంస్కరణలు కనీసం ప్రభుత్వాలైనా ప్రజల కొనుగోలు శక్తిని పెంచే దిశగా నికరంగా పూనుకోగలగడాన్ని చాలా వరకూ ఆటంక పరుస్తున్నాయి. ఈ సంస్కరణల తాలూకు ఆలోచనా విధానంలో ప్రభుత్వ పాత్ర కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ధనవంతు లకు అనుకూలంగా వ్యవహరిస్తేనే దానివలన పెట్టుబడులు పెరిగి ప్రజలకు ఉపాధి లభిస్తుందనేది కీలక విధానంగా ఉండడం. అంటే ఈ ప్రపంచీకరణ విధానాలకు ముందరి... 1980ల ముందరి సంక్షేమ రాజ్య ఆలోచనలైన ఉద్యోగులు, కార్మికుల జీతభత్యాలు బాగుండి, వారి ఆర్థిక స్థితి బాగుంటేనే వ్యవస్థలో కొనుగోలు శక్తి... డిమాండ్ స్థిరంగా ఉంటాయనే దానికి తదనంతరం తిలోదకాలిచ్చారు.

అలాగే ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణల కలగలుపు అయిన ఈ ఉదారవాద సంస్కరణలు ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర తక్కువగా ఉండాలని సిద్ధాంతీకరించాయి. అంటే పూర్తిగా డిమాండ్ సరఫరాలపై ఆధారపడిన మార్కెట్ ఆలోచనా విధానం ఈ సంస్కరణలకు కేంద్ర బిందువు. అందుచేత ఈ విధానాలను విశ్వసించేవారు ఆర్థిక సంక్షోభ కాలంలో కూడా తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ పాత్రను తిరస్కరించే గుడ్డితనానికి పోతున్నారు.

ఈ క్రమంలోనే నేడు ప్రపంచ పెట్టుబడి దారి వ్యవస్థ వేగంగా తిరిగి కోలుకోలేని సంక్షోభంలోకి జారిపోతోంది. 2008 ఆర్థిక సంక్షోభ అనంతరం కాగితం కరెన్సీల ముద్రణపై ఆధారపడి తమ మరణ శాసనాలను వాయిదా వేసుకున్న పెట్టుబడిదారీ పాలకులు నేడు ఇక ఎంత మాత్రమూ వ్యవస్థను కాపాడుకోలేని స్థితిలో పడిపోయారు!

వ్యాసకర్త ఆర్థిక రంగ నిపుణులు
మొబైల్: 98661 79615

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

అంత తీసిపోయామా?



సౌదీ అరేబియాకు నలభై ఇంతల జనాభా ఇండియాలో ఉంది. అయినా కనీసం మన జీవిత కాలంలో సౌదీలతో సరితూగగలిగే ఒక ఫుట్‌బాల్ జట్టు కాగలిగే 15 మంది ఆటగాళ్లు ఇండియాకు దొరక్కపోవడం ఎంత విడ్డూరం!

– షోయబ్ డేనియల్, సంపాదకుడు

ఏం సాధించినట్టు?



ప్రపంచవ్యాప్తంగా కనీసం పది కోట్ల మంది తీవ్రమైన పేదరికంలోకి జారుకున్నారు, ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ల వల్ల. ఆ లెక్కన మహ మ్మారిని అరికట్టడానికి చేపట్టిన లాక్‌డౌన్లు, ఇతర చర్యలు 'విజయం' కిందికి రావు.

– కెవిన్ బర్డోఫ్, అసిస్టెంట్ ప్రొఫెసర్

ప్రపంచం మారిపోతుంది



కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–ఏఐ) అనేది ప్రపంచాన్ని తలకిందులు చేయనుంది. అయినా 99 శాతం మందికి అది ఎంత వేగంగా తమ జీవితాన్ని మార్చబోతున్నదో తెలీదు. ఇప్పటికే అది మన జీవితంలో ఏదో మేరకు భాగమైపోయింది. కానీ కొన్ని సెకన్లలోనే మొత్తం బ్లాగును రాసే, రెప్పపాటులోనే రాయల్టీ ఫ్రీ సంగీతాన్ని సృష్టించేంత ముందంజ వేశాం. మొత్తం ప్రొడక్టుకు 'కోడ్' రాయడం కూడా ఎంతోదూరంలో లేదు.

– జైన్ కాన్, సాంకేతికాంశాల వ్యాఖ్యాత

ఆధునికత హానికరం కాకూడదు



ఇండియాలో అమ్ముతున్న పాపులర్ శానిటరీ ప్యాడ్లలో హానికరమైన రసాయనాలు ఉన్నాయని ఒక నివేదిక చెబుతోంది. ఇది ఆశ్చర్యం కూడా కలిగించడం లేదు. ఆయుర్వేదిస్టులు సహజ పద్ధతుల్లో జీవిద్దామని పిలుపునిస్తే, వాళ్లను అన్ని సౌకర్యాలనూ వదిలిపెట్టి, ఎడ్లబళ్లలో ప్రయాణించమని ఎగతాళి చేస్తారు. చూడండి... ఆధునికత విషయంలో మనం మరింత మెరుగ్గా ఉండగలం.

– విశాఖా మోఘే, ఆయుర్వేద వైద్యురాలు

ఆ దేశం ఉనికి మాటేమిటి?

సందర్భం



రెహాన

తాజాగా ఈజిప్టులో ముగిసిన కాప్ 27 సదస్సు మరోసారి ప్రపంచ పర్యావరణ సమస్యలు, గ్లోబల్ వార్మింగ్ ప్రమాదాలపై చర్చకు వేదిక అయ్యింది. నవంబర్ మొదటి, రెండు వారాల్లో జరిగిన ఈ సమావేశం చివరకు ఒక కీలకమైన నిర్ణయం అయితే తీసుకోగలిగినందుకు సంతోషించాల్సిందే. పర్యావరణ మార్పుల వల్ల నష్టపోతున్న బడుగు దేశాలను ఆదుకోవడానికి ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఈ సమావేశంలో అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయి. వాస్తవంగా ప్రపంచం పర్యావరణ ప్రమాదం బారిన పడటానికి ప్రధాన కారణం కాలుష్య కారకాలుగా మారిన ఈ అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలే. గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించుకోవాల్సిన బాధ్యత ఈ దేశాల పైనే ఉంటుంది. అది ఒక చర్చనీయాంశం.

ఈ సమావేశం సందర్భంగా అందరి దృష్టిని ఆకర్షించింది పసిఫిక్ మహా సముద్రంలోని చిన్న ద్వీప దేశం 'టువాలు'. ఐక్యరాజ్యసమితి ఆధ్వ ర్యంలో జరిగిన కాప్ 27 సమావేశంలో టువాలు ప్రపంచం ముందు ఒక సవాలుగా నిలబడింది. ప్రపంచ బాధ్యతను గుర్తు చేసింది. వేగంగా జరుగుతున్న వాతావరణ మార్పుల వల్ల సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి అన్నది అందరికీ తెలి సిన అంశమే. ఈ పెరుగుదల ఇలానే కొనసాగితే మరో 60, 70 ఏళ్ళల్లో ఈ ద్వీప దేశం జల సమాధి కాకుండా ఎవరూ ఆపలేరు. టువాలు మొత్తం 9 ద్వీపాల సమూహం. హవాయి, ఆస్ట్రేలియా దేశాల మధ్య ఒకదాని వెంట ఒకటిగా చిన్న చిన్న దీవులు బారులు తీరి ఉంటాయి. దేశం మొత్తం కేవలం 26 చదరపు కిలోమీటర్లు మాత్రమే. అంటే సుమారు 6400 ఎకరాలు. 2022 జనాభా అంచనా ప్రకారం ఈ దేశ జనాభా సుమారు 11 వేల 200. బ్రిటన్ నుండి 1978లో స్వాతంత్ర్యం పొందింది. ఈ దేశం సముద్ర మట్టానికి కేవలం నాలుగున్నర మీటర్ల ఎత్తులో ఉంటుంది. సముద్ర మట్టానికి హైద రాబాద్ నగరం 542 మీటర్ల ఎత్తున ఉంటే... సముద్రం ఒడ్డునే ఉన్న విశాఖపట్నం 45 మీటర్ల ఎత్తున ఉంది. దీన్ని బట్టి టువాలు పరిస్థితిని అంచనా వేయవచ్చు.

సముద్ర మట్టానికి ఇంకా తక్కువలో ఉన్న మరో ద్వీప దేశం మాల్దీవులు. సముద్ర మట్టాలు పెరుగుతున్న కొద్దీ ఈ దేశాల ఉనికి ప్రమాదం దిశగా పయనిస్తున్నట్లే. టువాలు కంటే ఆర్థికంగా కాస్త బలమైన మాల్దీవులు తమ దేశాన్ని కాపాడు కోవటానికి తేలియాడే నగరాన్ని నిర్మిస్తోంది. 20 వేల మంది జనాభాకు కృత్రిమంగా నిర్మిస్తున్న ఫ్లోటింగ్ సిటీ ఆవాసంగా మారనుంది. ఇటువంటి ఏర్పాట్లు చేసుకునే స్తోమత టువాలుకి లేదు. అందుకే అది తమ చరిత్ర, సంస్కృతి, సంప్ర దాయాలు, భాష, భౌగోళిక స్వరూపం, రోడ్లు, నిర్మాణాలు... మొత్తంగా తన అస్తిత్వాన్ని భద్ర పరుచుకునేందుకు ప్రయత్నం చేస్తోంది.

తమ దేశాన్ని వర్చ్యువల్ రియాలిటీ సాంకేతి కత ఉపయోగించి ప్రపంచంలో మొదటి వర్చ్యు వల్ దేశంగా అయినా మార్చాలనే సంకల్పంతో ఉంది. ఇక్కడే కొన్ని కీలకమైన సవాళ్ళు ఎదురవు తున్నాయి. ఈ దేశంలోని జనాభాకు భౌతికంగా భూ మండలంపై ఆశ్రయం ఎక్కడ దొరుకుతుంది అనేది పెద్ద ప్రశ్న. పోనీ ఏదో ఒక దేశం స్వాగతించినా వీరు ఆ దేశానికి వలసదారులు, లేదంటే ఆ దేశ పౌరులు అనే హోదాను మాత్రమే పొందగలుగుతారు. మరి టువాలు సార్వభౌ మత్వం సంగతి ఏంటి? స్వయం పాలనకు అవ కాశం కోల్పోవటమేనా? దేశం సముద్రంలో మునిగిపోతే అంతర్జాతీయ సముద్ర జలాల్లో ఇప్పుడు ఉన్న హక్కులు, మెరైన్ సరిహద్దు పరిధిలో ఉండే సహజ వనరులను కోల్పోక తప్పదా? భౌతికంగా కనిపించని టువాలును ఐక్యరాజ్య సమితి ఒక దేశంగా గుర్తించే అవకాశం ఉంటుందా? టువాలు ఇవాళ ప్రపంచం ముందు ఒక ప్రశ్నగా నిలబడి ఉంది.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

కలిసి ఏడుద్దాం – నా కల నిజం చేద్దాం

అట్లుంటది



తెలిదేవర భానుమూర్తి

జిద్దు ఇడ్సని విక్రమార్కుడు మోటర్ దీస్కొని బొందల గడ్డ కాడ్కి బోయిండు. గాడ రొండం త్రాల బంగ్లల బేతాలుడుంటున్నడు. విక్రమార్కుడు మోటరాపి హారన్ గొట్టిండు. బేతాలుడింట్ల కెల్లి ఇవుతలి కొచ్చిండు. ఎన్క సీట్ల ఆరాంగ గూసుండు. విక్రమార్కుడు మోటర్ నడ్ప బట్టిండు. గప్పుడు బేతాలుడు–

''ఎండ గొడ్తున్నా, ఆన దంచి గొడ్తున్నా, సలి వొన్కిస్తున్నా తాతీల్ దీస్కోకుంట దినాం వొస్తవు. గుంతలు, ఎత్తుగడ్డలని సూడకుంట మోటర్ నడ్పుతవు. ఎవడన్న నీ మోటర్కు అడ్డం రావొచ్చు. ఎంటిక మందంల టక్కర్ గాక పోవచ్చు. నీ మోటర్ ట్రాఫిక్ల ఇర్క పోవచ్చు. నీకు యాస్ట రావొచ్చు. నువ్వు యాస్ట మర్సేతందుక్కు ఒక మజేదార్ ముచ్చట జెప్త ఇను'' అని అన్నడు.

''చెప్పుడు నీ పని. ఇనుడు నా పని'' అని విక్ర మార్కుడన్నడు.

''చెంద్రబాబుకు ముఖ్యమంత్రి కుర్సి ఉన్నా నిద్ర రాదు. లేకున్నా నిద్ర రాదు'' అన్కుంట బేతా లుడింకేమో జెప్పబోతుంటె అడ్డం దల్గి,

''ఎందుకు రాదు'' అని విక్రమార్కుడ డిగిండు.

''చెంద్రబాబు ముఖ్యమంత్రిగ ఉండంగ కుర్సి దిగితె పౌరన్ ఎవలన్న గా కుర్సిల గూసోవొచ్చనేటి బయంతోని నాత్రిపూట గుడ్క నిద్ర పోలేదు. ఏం జేస్తె ముఖ్యమంత్రి కుర్సి వొస్తదా అని పగటీలి నాత్రి పూట ఒక్క తీర్గ ఆలోచన జేస్తుండ బట్కె గాయినకు నిద్రొస్తలేదు.''

''ముఖ్యమంత్రి కుర్సి కోసం గిప్పుడు గాయినేం జేస్తున్నడు?''

''గీ నడ్మ గాయిన పవన్ కల్యాన్ తాన్కి బోయిండు. గ్లిజరిన్ కంట్లె ఏస్కుంటె నీకు ఏడ్పొస్తది. గని గ్లిజరిన్ లేకున్నా నాకు ఏడ్పు వొస్తది. నా పెండ్లాంను తిట్టింద్రనుకుంట అసెంబ్లిల నేను పల్ల పల్ల ఏడ్సిన. నువ్వు నేను గల్సి జెనం తాన్కి ఏడ్సు కుంట బోదాం. మోదీని బత్మిలాడు. గాయినను గుడ్క మనతోని గల్సి రమ్మను. ముగ్గురం గల్సి ఏడిస్తిమా అంటె మన ఏడ్పుల జగన్ సర్కార్ కొట్కబోతది. కాపుదనంకు కమ్మదనం గలిస్తె ఎదురుండదు అని చెంద్రబాబు పవన్‌తోని అన్నడు. అనుడే గాకుంట గిదే నాకు ఆఖ్రి మోక అన్కుంట ఒక్క తీర్గ ఏడ్సిండు.''

''మల్ల మున్పటి లెక్క టీడీపీతోని సోపతి జెసెతందుక్కు బీజేపీ రడీగున్నదా?''



''అసల్ లేదు. సైకిల్ బిరెక్ ఫేలైంది. పయ్య లల్ల గాలిబోయింది. గిప్పుడు గది శీకట్ల ఉన్నది. తెల్లా రంగనే మా తామరపువ్వు విచ్చుకుంటది. పగటీ లంత గట్లే ఉంటది. శీకట్ల ఉండేటి టీడీపీ తోని మా పార్టి సోపతి జేసే సవాల్ లేదు అని బీజేపీ ఎంపీ జీ.వి.ఎల్. నరసింహారావు అన్నడు. జనసేన తోని పొత్తు గూడ్దం. గా పార్టితోని గల్సి వొచ్చేటి అసెంబ్లి ఎలచ్చన్ల పోటీ జేస్తం. టీడీపీకి మాకు జమా యించదు. చెంద్రబాబును సస్తె నమ్మం అని ప్రతాని అన్నడు.''

''చెంద్రబాబు గిన జెనం తాన్కి బోయిండా?''

''గీ నడ్మ మూడు దినాలు చెంద్రబాబు కర్నూలు జిల్లల దిర్గిండు. గిప్పుడున్నది శాసనసబ గాదు. కౌరవుల సబ. నేను ముఖ్యమంత్రినైతె గది పాండవుల సబ అయితది. నేను ముసలోన్ని అయిన. నాకు గిదే ఆక్రి మోక. నన్ను ముఖ్యమంత్రి కుర్సి మీద గూసుండబెట్టె అమరావతిని రాజదాని జేస్త. ఇంద్రుని రాజదాని అమరావతి. గదే తీర్గ గీ చెంద్రుని రాజదాని గుడ్క అమరావతే అని చెంద్ర బాబు అన్నడు.''

''ముఖ్యమంత్రి కుర్సి కోసం చెంద్రబాబు ఇంకేం జేసిండు?''

''బాబు ఒక సన్నాసి తాన్కి బోయిండు. గాయిన కాల్లు మొక్కిండు. మల్ల ముఖ్యమంత్రిని గావాలంటె ఏం జెయ్యాలని అడిగిండు. దినాం తెల్లారి నాలుగ్గొట్టంగనే నిద్ర లెవ్వాలె. నెత్తిమీది కెల్లి తానం జెయ్యాలె. శివుని గుడికి బోవాలె. లింగంకు అబిసేకం చేసి మారెడాకులతోని పూజ జెయ్యాలె. శ్రీశైలం బోవాలె. వెయ్యిమందికి మెడల ఏస్కునే తందుక్కు బంగారి లింగాలు ఇయ్యాలె. పెయ్యికి బూడ్ది బూస్కోవాలె అని జెప్పిండు. సన్నాసి జెప్పిన తీర్గనే చెంద్రబాబు జెయ్య బట్టిండు.

గట్ల జేస్తుండంగ ఒక నాత్రి గాయినకు కల బడ్డది. గా కలల శంకరుడు గండ్లబడ్డడు. దేవా! జగన్ సర్కార్‌ను గూలగొట్టెతందుక్కు నాకు పాశు పతాస్త్రం ఇయ్యి అని శివున్ని అడిగిండు. గాయినకు శంకరుడా అస్త్ర మిచ్చిండా? జవాబు ఎర్కుండి గూడ జెప్పకుంటివా నీ మోటర్ బిరెక్ ఫేలైతది'' అని బేతాలుడన్నడు.

''అన్ని అస్త్రాలను మించిన వెన్నుపోటు అస్త్రం నీ తాన ఉండంగ వేరె అస్త్రంతోని పనేంది అని శంకరుడన్నడు'' అని విక్రమార్కుడు జెప్పంగనే మోటర్ దిగి బేతాలుడు బొందల గడ్డ దిక్కు బోయిండు.

తోక: గీ నడ్మ కుల నిర్మూలన సబకు మా సత్నారి బోయిండు. ''సార్! మీ స్పీచ్ అదిరింది'' అని ఒక పెద్దాయనతోని గాడు అన్నడు.

''ఇంతకు మీరేంటోల్లు'' అని గాయిన సత్నారి నడిగిండు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ : 99591 50491

బంధం – సంబంధం

మానవుడు పుట్టుకతో స్వేచ్ఛాజీవి. తరువాత బంధనాలు ఏర్పరచుకుంటాడు అని పాశ్చాత్యుల సిద్ధాంతం. కాని, బంధం ఉంటేనే జన్మ అన్నది కలుగుతుందని భారతీయుల విశ్వాసం. ప్రతిదీ కర్మసిద్ధాంతం అనే చట్రంలో పకడ్బందీగా ఇమిడి ఉంటుంది. అయితే, మార్చలేం కానీ, దానినే అనుకూలంగా మలచుకోవచ్చు. బంధాలు అనే వాటిని సంబంధాలుగా ఏర్పరచుకోవటం మనిషి చేతుల్లో ఉన్న పని. బంధం అంటే తన ప్రమేయం లేకుండా చుట్టుముట్టుకున్నది. దానిని మరింత పెనవేసుకు పోయేట్టు చేసుకుంటాడు మానవుడు. సంబంధం అన్నది దానినే చక్కగా వినియోగించు కునేందుకు వీలుగా మలచుకున్నది.

పుట్టుకతోనే ప్రతి జీవికీ కొన్ని బంధాలు ఉంటాయి. బంధం ఉండటం వల్లనే అటు వంటి



కుటుంబంలో ఆ తల్లిదండ్రు లకు జన్మించటం జరిగింది అన్నది వాస్తవం. కర్మసిద్ధాంతం నమ్మిన వారికి ఈ విషయం ప్రత్యేకంగా వివరించవలసిన అవసరం లేదు. వారితో ఉన్న బంధాన్ని సత్సం బంధంగా మలచుకొన్నప్పుడు ఆ బంధం మరొక జన్మకి కారణం కాకుండా ఉంటుంది. పైగా సహ కారిగా కూడా తోడ్పడేట్టు చేసుకోవచ్చు.

ఒకసారి తల్లి గర్భంలో ప్రవేశించిన తరు వాత తల్లితండ్రులు, కుటుంబసభ్యులు మారే అవకాశం లేదు కదా! మిత్రులు మొదలైన వారిని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. దానిని సరిగ్గా వినియోగించుకోవటంలో ఉంది నేర్పు అంతా. బంధంలో ఇరుక్కుపోతానేమో అనే భయంతో అందరినీ దూరం చేసుకుంటే అదే పెద్ద బంధం అవుతుంది. ఎవరి మంచి, చెడులు వాళ్ళు చూసు కోగలరు. అడిగితే సలహాలు సూచనలు ఇవ్వ వచ్చు. అది సంబంధం. కానీ 'నా సలహా విన లేదు' అని కోపం తెచ్చుకోవటం బంధం. ఈ చిన్న తేడా తెలియకపోవటం వల్ల సంబంధాలను బంధాలు అనుకొని అయోమయ స్థితిలో పడి పోవటం జరుగుతుంది.

– డాక్టర్ ఎస్. అనంతలక్ష్మి

గ్రహం అనుగ్రహం


శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** శు.విదియ రా.1.02 వరకు, తదుపరి తదియ, **నక్షత్రం:** జ్యేష్ఠ రా.8.04 వరకు, తదుపరి మూల, **వర్జ్యం:** రా.3.35 నుండి 5.07 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.25 నుండి 9.11 వరకు, తదుపరి ప.12.08 నుండి 12.54 వరకు, **అమృతఘడియలు:** ఉ.11.43 నుండి 1.14 వరకు; **రాహుకాలం :** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం :** ప.3.00 నుండి 4.30 వరకు; **సూర్యోదయం** 6.13; **సూర్యాస్తమయం** 5.20.

'పండంటి' రాష్ట్రం

పండ్ల ఉత్పత్తిలో దేశంలోనే ఏపీ అగ్రగామి

- 2021-22లో ఏపీలో **1,89,99,020** టన్నుల పండ్లు ఉత్పత్తి
- రెండో స్థానంలో మహారాష్ట్ర, మూడో స్థానంలో ఉత్తరప్రదేశ్
- బత్తాయి, అరటి, మామిడి, బొప్పాయి ఉత్పత్తిలో ఏపీ టాప్
- రాష్ట్రంలో **36,82,740** టన్నుల బత్తాయి ఉత్పత్తి
- **62,09,440** టన్నుల అరటి, **50,04,620** టన్నుల మామిడి ఉత్పత్తి
- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ముందస్తు అంచనాల్లో వెల్లడి

సాక్షి, అమరావతి: ప్రభుత్వం ప్రోత్సాహం ఉంటే అన్నదాత అద్భుతాలు సృష్టిస్తాడు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్నది ఇదే. పండ్ల తోటలు తగ్గిపోతున్న తరుణంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు రైతులను ఉత్సాహపరుస్తున్నాయి. దీంతో పండ్ల ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం పండ్ల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆ సంవత్సరంలో అన్ని రాష్ట్రాల్లో కలిపి 10,72,41,510 టన్నుల పండ్లు ఉత్పత్తి అవగా అందులో ఆంధ్రప్రదేశ్ వాటా అత్యధికంగా 17.72 శాతమని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ శాఖ 2021-22లో రాష్ట్రాలవారీగా పండ్ల ఉత్పత్తి, సాగు విస్తీర్ణంపై మూడో ముందస్తు అంచనాలను వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం.. బత్తాయి, అరటి, బొప్పాయి, మామిడి పండ్ల ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో మొత్తం పండ్ల ఉత్పత్తి 1,89,99,020 టన్నులు. ఆ తరువాత 1,24,66,980 టన్నులతో మహారాష్ట్ర, 1,11,13,860 టన్నుల పండ్ల ఉత్పత్తితో ఉత్తరప్రదేశ్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. మొత్తం పండ్లు సాగు విస్తీర్ణం ఆంధ్రప్రదేశ్‌కన్నా మహారాష్ట్రలో ఎక్కువగా ఉన్నప్పటికీ, ఉత్పత్తిలో మాత్రం ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన ఉండటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో పండ్ల సాగు విస్తీర్ణం 7,88,220 హెక్టార్లుండగా మహారాష్ట్రలో 8,31,180 హెక్టార్లలో సాగు చేసినట్లు ఆ నివేదిక తెలిపింది..



2021-22లో అత్యధికంగా పండ్ల ఉత్పత్తి అయిన రాష్ట్రాలు

రాష్ట్రం పేరు	ఉత్పత్తి టన్నుల్లో
అరటి	
ఆంధ్రప్రదేశ్	62,09,440
మహారాష్ట్ర	48,87,870
గుజరాత్	39,71,560
మామిడి	
ఆంధ్రప్రదేశ్	50,04,620
ఉత్తరప్రదేశ్	46,62,450
కర్ణాటక	15,63,560
బత్తాయి	
ఆంధ్రప్రదేశ్	36,82,740
మధ్యప్రదేశ్	27,47,830
మహారాష్ట్ర	18,71,870
బొప్పాయి	
ఆంధ్రప్రదేశ్	14,91,060
గుజరాత్	11,05,520
మధ్యప్రదేశ్	5,26,110

గజవాహనంపై శ్రీమహాలక్ష్మి



గజవాహనసేవలో టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి

చంద్రగిరి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీమహాలక్ష్మిగా గజవాహన సేవలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఉదయం జగన్మోహిని అలంకరణలో తిరువీధుల్లో పల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారికి ఆస్థానమండపంలో ఊంజల్‌సేవ చేశారు. రాత్రి గజవాహనం పై కొలువుదీర్చారు. అనంతరం పట్టుపీతాంబర వజ్రవైఢూర్య స్వర్ణాభరణాలు, శ్రీవారి ఆలయం నుంచి తీసుకొచ్చిన సహస్ర లక్ష్మీ కాసుల హారాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్యదేవుని కార్తీక మాస ఆదాయం రూ.19.94 కోట్లు

అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరంలోని రత్నగిరిపై కొలువైన శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి ఈ ఏడాది కార్తీక మాసంలో రూ.19,94,57,109 ఆదాయం సమకూరింది. దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో ఎస్.వి.సత్యనారాయణ మూర్తి గురువారం ఆ వివరాలు మీడియాకు వెల్లడించారు. అక్టోబర్ నెల 26 నుంచి ఈ నెల 23వ తేదీ వరకు 29 రోజుల పాటు కార్తీకమాసం కొనసాగిందన్నారు. ఈ సమయంలో స్వామివారి వ్రతాల నిర్వహణ ద్వారా రూ.7.75 కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.4.68 కోట్లు, హుండీల ద్వారా రూ.3.11 కోట్లు,(తొలి విడత రూ.1.31 కోట్లు, రెండో విడత గురువారం లెక్కింపు ద్వారా రూ.1.80 కోట్లు) అంతరాలయ దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.73.83 లక్షలు, సత్రం గదుల అద్దెల ద్వారా రూ.73.39 లక్షలు వచ్చినట్లు తెలిపారు. గడచిన ఐదేళ్లలో ఈ కార్తీక మాసంలోనే అధికంగా ఆదాయం వచ్చిందన్నారు. 2019లో రూ.16,24,96,735, 2020లో రూ.10,86,13,566, 2021లో రూ.18,95,63,603 ఆదాయం వచ్చినట్లు వివరించారు.

జనవరి 18న లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానం

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానం వచ్చే ఏడాది జనవరి 18న విశాఖ వేదికగా నిర్వహించనున్నామని సంస్థ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. గురువారం ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో విలేకరులతో మాట్లాడుతూ.. స్వర్గీయ హరివంశరాయ్ బచ్చన్, ఎన్టీఆర్ వర్ధంతులను పురస్కరించుకుని సాహిత్య, జీవన సాఫల్య పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారానికి 'స్వాతి' వారపత్రిక వ్యవస్థాపకుడు, సంపాదకుడు వేమూరి బలరాంను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను పురస్కరించుకుని సినీ నటీమణులు జయసుధ, జయప్రదకు ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందించనున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి ఇచ్చే జీవనసాఫల్య పురస్కారాలను సిలికాన్ ఆంధ్ర యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కూచిభట్ల ఆనంద్, కేఎల్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కోనేరు సత్యనారాయణ, జీవీఎల్ మెడికల్ కళాశాల, హాస్పిటల్ చైర్మన్ జి.భాస్కరరావుకు అందివ్వనున్నట్లు చెప్పారు.

ఇక.. యూరప్‌కు మన ఆహార ఉత్పత్తులు

- గ్యాప్ సర్టిఫికేషన్ ఇవ్వబోతున్న తొలి రాష్ట్రం ఏపీ
- రాష్ట్రంలో 2,600 హెక్టార్లలో పంటలకు గ్యాప్ సర్టిఫికేషన్!
- జోనల్ స్థాయి అపెడా వర్క్‌షాపులో స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పూనం మాలకొండయ్య

సాక్షి, అమరావతి: నాణ్యమైన ఆహార ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే లక్ష్యంతో గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ (గ్యాప్) సర్టిఫికేషన్ జారీచేయబోతున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య చెప్పారు. ఇప్పటివరకు మిడిల్ ఈస్ట్, సౌత్ ఆసియా దేశాలకు మాత్రమే ఎగుమతులు జరుగుతున్నాయని, గ్యాప్ సర్టిఫికేషన్ వస్తే యూరోపియన్ దేశాలకు సైతం ఎగుమతిచేసే అవకాశం మన రైతులకు వస్తుందని తెలిపారు. తద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు రెట్టింపవుతాయని, ప్రతి రైతు తన ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చని చెప్పారు. గ్యాప్ సర్టిఫికేషన్ కోసం వ్యవసాయ, ఆహారశుద్ధి ఉత్పత్తుల ఎగుమతుల సంస్థ (అపెడా) ఆధ్వర్యంలో ఏడుజిల్లాల పరిధిలోని రైతులు, క్షేత్రస్థాయి అధికారులతో విజయవాడలో గురువారం నిర్వహించిన జోనల్ స్థాయి వర్క్‌షాపులో ఆమె మాట్లాడారు. తాము పండించిన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతిచేసే స్థాయికి ప్రతి రైతుని తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని చెప్పారు. జిల్లాకు 100 హెక్టార్ల చొప్పున రాష్ట్రంలో 26 జిల్లాల పరిధిలో 2,600 హెక్టార్లలో సాగయ్యే పంటలకు వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి గ్యాప్ సర్టిఫికేషన్ ఇచ్చేదిశగా కృషి చేస్తున్నామన్నారు. ఏపీ సీడ్స్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు మాట్లాడుతూ గ్యాప్ సర్టిఫికేషన్ పొందే ఎఫ్‌పీవోలను ఎగుమతిదారులతో అనుసంధానం చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఏపీ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ త్రివిక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గ్యాప్ సర్టిఫికేషన్ కోసం రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందన్నారు. అపెడా రీజనల్ హెడ్ యు.ధర్మారావు మాట్లాడుతూ విత్తనం నుంచి విక్రయం వరకు ఏపీలో ఆర్బీకేలు అందిస్తున్న సేవలు చాలా గొప్పగా ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రతి ఆర్బీకే ఓ సర్టిఫికేషన్ ఏజెన్సీగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. గ్యాప్ సర్టిఫికేషన్ కోసం రైతులు పాటించాల్సిన ప్రమాణాలపై ఈ-ఫ్రెష్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీహరి కొటేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్‌షాపులో ఆర్బీకేల జేడీ శ్రీధర్, పొలంబడుల స్టేట్ కో ఆర్డినేటర్ బాలూనాయక్, ఏపీ సీడ్స్ మేనేజర్ జలందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను కాపాడి.. మృత్యుఒడికి

- గుండెపోటుతో టూరిస్ట్ బస్సు డ్రైవర్ మృతి
- బస్సులో 45 మంది అయ్యప్పలు



డ్రైవర్ భాస్కర్

బిట్రగుంట (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా): బోగోలు మండలం కడనూతల సమీపంలో ఓ టూరిస్టు బస్సు డ్రైవర్ ప్రయాణికులను కాపాడి తాను మృత్యుఒడిలో ఒరిగిపోయాడు. దీంతో అయ్యప్ప భక్తులతో వెళుతున్న టూరిస్ట్ బస్సుకు గురువారం తృటిలో పెనుప్రమాదం తప్పింది. బస్సులోని అయ్యప్ప భక్తుల కథనం మేరకు.... కిర్లంపూడి మండలం తామరక గ్రామానికి చెందిన 45 మంది అయ్యప్ప భక్తులు శబరిమలలో దీక్ష పూర్తి చేసుకుని ఈ నెల 20న తిరుగు ప్రయాణమయ్యారు. కడనూతల వద్ద ఫ్లెట్లైవర్‌పైన విశాఖపట్నానికి చెందిన బస్సు డ్రైవర్ భాస్కర్ (39) గుండెపోటుకు గురయ్యాడు. ఊపిరి ఆడకపోవడంతో వెంటనే ప్రమాదాన్ని పసిగట్టి చాకచక్యంగా బస్సును ఫ్లెట్లైవర్‌పైనే ఒక పక్కగా నిలిపేశాడు. గుండెనొప్పిగా ఉందంటూ క్లీనర్‌కు చెబుతూనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. బస్సు ఏమాత్రం అదుపు తప్పినా ఘోరప్రమాదం జరిగేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

న్యాయ ట్రిబ్యునల్స్ విస్తరించాలి

- ఐటీఏటీ చైర్మన్ జీఎస్ పన్ను



క్యాంపు బెంచ్‌ని ప్రారంభిస్తున్న ఐటీఏటీ చైర్మన్ పన్ను

తిరుపతి అర్బన్: ఆదాయ పన్నుకు సంబంధించిన న్యాయ ట్రిబ్యునల్స్‌ను విస్తరించాల్సి ఉందని ఐటీఏటీ చైర్మన్ జీఎస్ పన్ను తెలిపారు. గురువారం తిరుపతి నగరంలోని అంబేడ్కర్ గ్లోబల్ లా కళాశాలలో ఇన్‌కంట్యాక్స్ న్యాయ ట్రిబ్యునల్ నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఐటీఏటీ (ఇన్‌కంట్యాక్స్ ఇ డాట్) చైర్మన్ జీఎస్ పన్ను, వైస్ చైర్మన్ రాజ్‌పాల్ యాదవ్ పాల్గొన్నారు. జీఎస్ పన్ను మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా న్యాయ ట్రిబ్యునల్‌కు సంబంధించి 32 బెంచ్‌లున్నాయన్నారు. ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాలకు హైదరాబాద్ బెంచ్ కేంద్రంగా న్యాయ సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదన్నారు. ఈ క్రమంలోనే తిరుపతిలో క్యాంప్ బెంచ్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. చైర్మన్ తిప్పారెడ్డితో కలసి లా కళాశాలలోని లైబ్రరీని పరిశీలించారు. హైదరాబాద్ బెంచ్ అధ్యక్షుడు రమాకాంత్, తిరుపతి బెంచ్‌కు చెందిన దుర్గేష్ సామ్రాట్, సభ్యులు లలిత్‌కుమార్, నరసింహ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు మూడు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 74,354 మంది స్వామిని దర్శించుకోగా, 23,931 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. అదేవిధంగా స్వామివారికి కానుకల రూపంలో భక్తులు హుండీలో రూ.4.68 కోట్లు సమర్పించారు. శ్రీవారి దర్శన టోకెన్లు లేని భక్తులకు 24 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది.

క్లుప్తంగా...

గుజరాత్ తొలిదశ బరిలో.. 21% మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీకి డిసెంబర్ ఒకటిన మొదటి విడత జరిగే ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థుల్లో 21% మందిపై క్రిమినల్ కేసులున్నాయి. ఇందులో అత్యధికంగా ఆప్, ఆ తర్వాతి స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులపై ఉన్నాయి. 89 స్థానాలకు గాను బరిలో ఉన్న 788 మందికి గాను 167 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 100 మంది హత్య, రేప్ వంటి తీవ్ర నేరారోపణలను సైతం ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) గురువారం తెలిపింది. అదేవిధంగా, బరిలో ఉన్న 788 మందిలో 211 మంది కోట్లకు పడగలెత్తిన వారు కాగా వీరిలో అత్యధికంగా బీజేపీకి చెందిన 79 మంది ఉన్నారని ఏడీఆర్ తెలిపింది. రాజ్‌కోట్ సౌత్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి రమేశ్ తిలాలా రూ.175 కోట్ల ప్రకటిత ఆస్తులతో అత్యంత ధనికుడు కాగా రాజ్‌కోట్ వెస్ట్ నుంచి స్వతంత్ర అభ్యర్థి భూపేంద్ర పటోలియా ఎటువంటి ఆస్తులు లేవంటూ ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారని పేర్కొంది.

మలేసియా ప్రధానిగా అన్వర్ ఇబ్రహీం



కౌలాలంపూర్: మలేసియా సీనియర్ నేత, సంస్కరణలవాదిగా పేరున్న అన్వర్ ఇబ్రహీం(75) ఆ దేశ నూతన ప్రధానమంత్రి అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ 112 సీట్లు కాగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్వర్ నేతృత్వంలోని అలయెన్స్ ఆఫ్ హోప్ 82 సీట్లు గెలుచుకుంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కక హంగ్ ఏర్పడటంతో రాజు జోక్యం చేసుకున్నారు. అన్వర్ సారథ్యంలోని ఐక్య కూటమి ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు బద్ధ వ్యతిరేకి, దీర్ఘకాలం అధికారంలో ఉన్న యునైటెడ్ మలయాస్ నేషనల్ ఆర్గనైజేషన్ అనూహ్యంగా ముందుకు వచ్చింది. దీంతో సందిగ్ధానికి తెరపడింది. నేషనల్ ప్యాలెస్‌లో గురువారం రాజు సుల్తాన్ అహ్మద్ షా ప్రధానిగా అన్వర్‌తో ప్రమాణం చేయించారు.

గల్వాన్ ప్రస్తావనతో వివాదంలో ఇరుక్కున్న నటి రిచా చద్దా



న్యూఢిల్లీ: బాలీవుడ్ నటి రిచా చద్దా వివాదంలో చిక్కుకున్నారు. ఆమె చేసిన ఒక ట్వీట్ సైనికుల్ని అవమానించేలా ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో రిచా క్షమాపణలు చెప్పారు. ఆ ట్వీట్‌ను కూడా తొలగించారు. ఉత్తర ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, కేంద్రం ఆదేశాల కోసం చూస్తున్నామంటూ ఒక ట్వీట్ చేశారు. రిచా దీనిని ప్రస్తావిస్తూ "గల్వాన్ సేస్ హాయ్" అని పోస్టు పెట్టారు గల్వాన్ ప్రస్తావన తీసుకురావడంతో నెటిజన్లు మండిపడ్డారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసే సైనికుల్ని ఎగతాళి చేయడానికి ఈ ట్వీట్ చేశారంటూ విరుచుకుపడ్డారు. దీంతో రిచా ఆ ట్వీట్‌ను తొలగించారు. సైనికుల్ని అవమానపరచడం తన ఉద్దేశం కాదని క్షమాపణ కోరారు.

యూకేలో టీచర్లు, లెక్చరర్లు తపాలా సిబ్బంది సమ్మె

లండన్: పెరుగుతున్న జీవన వ్యయానికి తగ్గట్లుగా వేతనాలను పెంచాలని కోరుతూ యూకేలో వేల సంఖ్యలో పోస్టల్ సిబ్బంది, యూనివర్సిటీ లెక్చరర్లు, స్కూల్ టీచర్లు గురువారం సమ్మెకు దిగారు. ఇప్పటికే వివిధ రంగాల సిబ్బంది సమ్మెల్లో పాల్గొనడంతో దేశంలో రవాణా వ్యవస్థ స్తంభించింది. వీధుల్లో చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోయింది. ఇటీవల లాయర్లు, నర్సులు కూడా పలుమార్లు విధులను బహిష్కరించారు. గురువారం యూనివర్సిటీల్లో 70 వేల మంది లెక్చరర్లు బోధన విధులను బహిష్కరించారు. ఈ నెల 30వ తేదీన మరోసారి స్ట్రైక్ చేస్తామని తెలిపారు. సమ్మె ప్రభావం సుమారు 25 లక్షల మంది విద్యార్థులపై పడింది. స్కాట్లాండ్‌లో టీచర్ల సమ్మెతో దాదాపు స్కూళ్లన్నీ మూతబడ్డాయి. రాయల్ మెయిల్ ఉద్యోగులు గురు, శుక్రవారాలతోపాటు క్రిస్టమస్ రోజున కూడా సమ్మెకు దిగుతామన్నారు.

ముస్లింలలో బహుభార్యత్వంపై రాజ్యాంగ ధర్మాసనం

న్యూఢిల్లీ: ముస్లింలలో బహుభార్యత్వం, నిఖా హలాలా వంటి ఆచారాల రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ అంశాలపై విచారణకు గతంలో ఏర్పాటు చేసిన ధర్మాసనంలోని జస్టిస్ ఇందిరా బెనర్జీ, జస్టిస్ హేమంత్ గుప్తా రిటైరయినందున తాజాగా రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలంటూ లాయర్ అశ్వినీ ఉపాధ్యాయ్ చేసిన వినతిపై ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ జేబీ పార్డివాలాల ధర్మాసనం గురువారం సానుకూలంగా స్పందించింది. త్వరలో ఈ మేరకు రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని సీజేఐ పేర్కొన్నారు. ఒక ముస్లిం వ్యక్తి నలుగురు వరకు భార్యలను కలిగి ఉండేందుకు ఇస్లాం అనుమతిస్తోంది. అదేవిధంగా, విడాకులు పొందిన స్త్రీ, తిరిగి మాజీ భర్తను వివాహ మాడాలంటే.. ముందు ఆమె మరొకరిని వివాహం చేసుకోవాలి, ఆ తర్వాత అతడికి విడాకులివ్వడమే నిఖా హలాలా ఆచారం.

అరుణ్ గోయల్ నియామకంలో మతలబు ఏమిటి?

24 గంటల్లోనే మెరుపు వేగంతో నియమించారెందుకు?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం
- పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటన



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను మెరుపు వేగంతో నియమించడం వెనుక మతలబు ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆయన నియామకానికి సంబంధించిన ఫైల్‌ను కేవలం 24 గంటల వ్యవధిలోనే ఆగమేఘాలపై ఎందుకు ఆమోదించారని నిలదీసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల(ఈసీ) నియామకం కోసం కొలీజియం వంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని దాఖలైన పిటిషన్లపై జస్టిస్ కేఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ కొనసాగించింది. ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్ అపాయింట్‌మెంట్‌కు సంబంధించిన ఒరిజినల్ ఫైల్‌ను కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోర్టుకు సమర్పించారు. ఈ ఫైల్‌ను ధర్మాసనం క్షుణ్నంగా పరిశీలించింది. "ఇదేం నియామకం? ఇదేం పద్ధతి? అరుణ్ గోయల్ సామర్థ్యాన్ని మేం ప్రశ్నించడం లేదు. ఆయనను ఎన్నికల కమిషనర్‌గా నియమించేందుకు అనుసరించిన ప్రక్రియనే ప్రశ్నిస్తున్నాం. 1985 బ్యాచ్ ఐఏఎస్ అయిన అరుణ్ గోయల్ ఒక్క రోజులో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈసీగా గోయల్ అపాయింట్‌మెంట్ ఫైల్‌ను ఎందుకంత హడావుడిగా, అత్యంత వేగంగా ఆమోదించాల్సి వచ్చింది? ఫైల్‌ను ప్రారంభించిన రోజే ఆయనను ఎలా నియమించారు? ఈసీ పదవి కోసం న్యాయ శాఖ నలుగురి పేర్లతో జాబితా రూపొందించింది. దాన్ని ప్రధాని ఆమోదం కోసం ఈ నెల 18న పీఎంఓ పంపించింది. ప్రధాని అదే రోజు ఆ జాబితాలోని ఒక పేరును ప్రతిపాదించారు. నలుగురిలో గోయల్‌ను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు. అందుకు అనుసరించిన పద్ధతి ఏమిటి?" అని ప్రశ్నించింది.


ప్రతిభావంతులకు తలుపులు మూసేస్తారా?

కేంద్ర న్యాయ శాఖ సిఫార్సు చేసిన నలుగురిలో ఒక్కరు కూడా పూర్తి కాలం(ఆరేళ్లు) ఎన్నికల కమిషనర్‌గా పదవిలో కొనసాగలేరని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. పదవీ విరమణ చేసిన(మాజీ) అధికారుల పేర్లనే ఎందుకు సిఫార్సు చేశారు? ప్రతిభావంతులైన యువ అభ్యర్థులకు ఎందుకు తలుపులు మూసేశారు? అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సీఈసీ, ఈసీల నియామకంలో ప్రభుత్వం చట్ట ప్రకారం నడుచుకోవాలని తాము ఆశిస్తున్నట్లు వెల్లడించింది. ఎన్నికల సంఘం చట్టం–1991 ప్రకారం .. ఎన్నికల కమిషనర్ పదవీ కాలం ఆరేళ్లు లేదా 65 ఏళ్లు వచ్చేదాకా పదవిలో ఉండొచ్చు. ఈ రెండింటిలో ఏది ముందైతే అదే అమలవుతుంది. అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి స్పందిస్తూ.. గోయల్ నియామకం విషయంలో మొత్తం ప్రక్రియను మాత్రమే చూడాలని కోరారు. గోయల్ పనితీరును మాత్రమే పరిశీలించాలని, స్వచ్ఛంద పదవీ విరమణ గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తాను వాదిస్తున్న సమయంలో సీనియర్ లాయర్ ప్రశాంత్ భూషణ్ ఏదో చెప్పేందుకు ప్రయత్నిస్తుండగా, 'కొద్దిసేపు మాట్లాడకుండా ఉంటారా?' అని అటార్నీ జనరల్ సూచించారు.

తీర్పు రిజర్వ్

ఎన్నికల సంఘంలో సంస్కరణలు, స్వయం ప్రతిపత్తి వంటివి కోరుతూ దాఖలైన పిటిషన్లపై రాజ్యాంగ ధర్మాసనం నాలుగు రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ పిటిషన్లపై తన తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. ఐదు రోజుల్లోగా లిఖితపూర్వకంగా వాదనలు తెలియజేయాలని వాద, ప్రతివాదులకు సూచించింది. సీఈసీ, ఈసీల నియామకం కోసం స్వతంత్ర ప్యానెల్ ఏర్పాటు చేయాలా? వద్దా? అనే దానిపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం త్వరలో తీర్పు వెలువరించనుంది. తీర్పు ఎలా ఉంటుందోనన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది.

సుప్రీంకోర్టు ఆర్టీఐ పోర్టల్ ప్రారంభం



సాక్షి, న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు గురువారం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పోర్టల్‌ను ప్రారంభించింది. "సుప్రీంకోర్టు ఆర్టీఐ పోర్టల్ సిద్ధమైంది. ఒక వేళ ఏమైనా సమస్యలు ఉంటే సరిచేస్తాం" అని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్టీఐ దరఖాస్తుల ఫీజును ఇంటర్నెట్ బ్యాంకింగ్, మాస్టర్/వీసా క్రెడిట్ డెబిట్ కార్డు లేదా యూపీఐ ద్వారా చెల్లించొచ్చు. దరఖాస్తు ఖరీదు రూ.10. భారతీయ పౌరులు మాత్రమే దీనిని వినియోగించుకునేందుకు అవకాశం ఉంది. మరోవైపు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అపారమైన పని భారంతో సతమతమవుతున్నారని ఓ కేసు విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. వచ్చే వారంలో 13 బెంచ్‌ల ముందు 525 అంశాలు జాబితా చేయాల్సి ఉందని సీజేఐ వ్యాఖ్యానించారు. "న్యాయమూర్తులు ఒత్తిడికి లోనవుతున్నారనే విషయాన్ని నమ్మాలి. ప్రతి బెంచ్ ముందు సుమారు 45 నుంచి 50 కేసులు ఉంటున్నాయి" అని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు.

గుజరాత్ గతిని నిర్ణయించే ఎన్నికలివీ..

ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పాలన్‌పూర్/దేహ్‌గాం: గుజరాత్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు.. రాబోయే 25 ఏళ్లపాటు రాష్ట్ర భవిష్యత్తును తేల్చే ఎన్నికలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన గురువారం బనస్కాంఠా జిల్లా పాలన్‌పూర్‌లో, గాంధీనగర్ జిల్లా దేహ్‌గాంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. గుజరాత్‌లో బలమైన ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని కోరారు. తగుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం పర్యావరణం, పర్యాటకం, పరిశుభ్రమైన తాగునీరు, సాగునీరు, పశువుల పెంపకం, ప్రజలకు పౌష్టికాహారం వంటివాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని ఉద్ఘాటించారు. తాగునీటి కొరత, విద్యుత్ కొరత వంటి సమస్యలను అతి తక్కువ సమయంలోనే పరిష్కరించిందన్నారు. గుజరాత్‌లో బీజేపీ సర్కారు విద్యారంగాన్ని సమూలంగా మార్చివేసిందని చెప్పారు. మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దిందని ప్రశంసించారు. రాష్ట్రంలో విద్యారంగం బడ్జెట్ ఏకంగా రూ.33,000 కోట్లకు చేరిందని, పలు రాష్ట్రాల మొత్తం విద్యారంగం బడ్జెట్ కంటే ఇది అధికమని చెప్పారు.

డ్రోన్ కలకలం

అహ్మదాబాద్ జిల్లా బావ్లా గ్రామంలో మోదీ సభకు ముందు వేదిక వద్ద డ్రోన్ చక్కర్లు కొట్టడం అధికారులకు ముచ్చెమటలు పట్టించింది. డ్రోన్ ద్వారా జనసందోహాన్ని చిత్రీకరించే ప్రయత్నించడంతో స్థానికులు ముగ్గురి అరెస్టు చేశారు.

విద్యుత్‌తో ఆదాయం పొందాలి

విద్యుత్ ద్వారా ఆదాయాన్ని పొందే రోజులు వచ్చాయని, ఉచితంగా తీసుకునే రోజులివి కావని ప్రధాని వ్యాఖ్యానించారు. అరావళి జిల్లా మోదాసాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. గృహాలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీని ఆప్, కాంగ్రెస్ ఇచ్చాయి. ఈ హామీ విపరీతంగా ఆకర్షించడంతో దానిని కౌంటర్ చేయడానికి ప్రధాని ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆ పిల్లి వయసు 26



లండన్: ఆ పిల్లి వయసు 26. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ వయసున్న పిల్లి ఇది. ఇప్పుడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కబోతోంది. ఫ్లాజీ అని పిలుచుకునే ఆ ఆడ పిల్లి లండన్‌లో ఉంది. దీని వయసు 26 సంవత్సరాలని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారులు నిర్ధారించి సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఈ పిల్లి వయసు మనుషులు 120 ఏళ్లతో సమానమని గిన్నిస్ అధికారులు చెప్పారు. సాధారణంగా పిల్లులు 12 నుంచి 18 ఏళ్లు మాత్రమే జీవించగలవు. కానీ ఫ్లాజీ 26 ఏళ్లు వచ్చినా హ్యాపీగా ఉంది. ప్రస్తుతం లండన్‌లో పిల్లుల్ని సంరక్షించే కేంద్రంలో ఉంచారు. విశేషం ఏమిటంటే ఈ 26 ఏళ్లలో ఫ్లాజీ యజమానులు ముగ్గురు మారారు. 1995 సంవత్సరంలో ఫ్లాజీ పుట్టింది. అప్పుడు ఒక మహిళ ఆమెని పెంచుకుంది. ఫ్లాజీకి పదేళ్లు వచ్చేటప్పటికీ ఆ మహిళ మరణించడంతో ఆమె చెల్లి ఈ పిల్లిని చూసుకుంది. 14 ఏళ్లు ఆమె ఇంట్లో ఉంది. ఆ తర్వాత ఆమె కూడా మరణించింది. ఆమె కుమారుడు మరో రెండేళ్లు చూసుకున్నాడు. ఆ తర్వాత పిల్లుల సంరక్షణ కేంద్రానికి అప్పగించాడు. ప్రస్తుతం అత్యధిక వయసున్న పిల్లుల్ని చూసుకునే విక్కీ గ్రీన్ అనే సంరక్షకుడు ఫ్లాజీ బాగోగులు చూస్తున్నాడు. ప్రస్తుతం ఆ పిల్లికి చెవులు వినిపించడం లేదట. చూపు మందగించింది. అయినప్పటికీ మనుషుల్ని చూస్తే అభిమానంతో మీదకి వస్తుందని విక్కీ చెప్పుకొచ్చాడు.

ఉమ్మడి పౌరస్మృతికి కట్టుబడి ఉన్నాం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ: దేశంలో ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) తీసుకొచ్చేందుకు బీజేపీ కట్టుబడి ఉందని హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. అయితే, అన్ని రకాల ప్రజాస్వామిక ప్రక్రియలను అనుసరించడంతోపాటు సంప్రదింపుల తర్వాతే తీసుకొస్తామని తేల్చిచెప్పారు. ఆయన గురువారం ఢిల్లీలో 'టైమ్స్ నౌ' సదస్సులో ప్రసంగించారు. హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ(ఎంసీడీ) ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కులతత్వం, వారసత్వం, బుజ్జగింపు వంటి జాడ్యాల నుంచి దేశ రాజకీయాలకు విముక్తి కలిగించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని అమిత్ షా ప్రశంసల వర్షం కురిపించారు. కేవలం పుట్టుక, కులం, ఇతరులను బుజ్జగించే తత్వం ఆధారంగా ఎన్నికల్లో నెగ్గే రోజులు పోయాయని స్పష్టం చేశారు.

మతం ఆధారంగా చట్టాలా?

బీజేపీ భారతీయ జనసంఘ్‌గా ఉన్నప్పటి నుంచే ఉమ్మడి పౌరస్మృతిపై దేశ ప్రజలకు హామీ ఇచ్చిందని అమిత్ షా గుర్తుచేశారు. బీజేపీ మాత్రమే కాదు రాజ్యాంగ సభ కూడా సరైన సమయంలో యూసీసీని తీసుకురావాలని పార్లమెంట్‌కు, రాష్ట్రాలకు సూచించిందని వెల్లడించారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు అనేవి మతం ఆధారంగా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ లేదా రాష్ట్రాల అసెంబ్లీలో ఆమోదించిన ఒకే ఒక ఉమ్మడి చట్టం ఉండాలని చాలామంది కోరుకుంటున్నారని చెప్పారు. దేశంలో బీజేపీ తప్ప ఇతర పార్టీలేవీ ఉమ్మడి పౌరస్మృతి పట్ల అనుకూలంగా లేవని అమిత్ షా పేర్కొన్నారు. దానిపై కనీసం మాట్లాడడం లేదన్నారు. మాట్లాడే ధైర్యం లేకపోతే వ్యతిరేకించవద్దని హితవు పలికారు. 'మీరు అమలు చేస్తే మేము మీ వెంటనే ఉంటాం' అని కూడా ప్రతిపక్షాలు చెప్పడం లేదని ఆక్షేపించారు. ఉమ్మడి పౌరస్మృతిపై ఆరోగ్యకరమైన, బహిరంగ చర్చ జరగాలని ఆయన అన్నారు.

ఉమ్మడి పౌరస్మృతి అంటే..

ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) గురించి భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో ప్రస్తావించారు. ఈ పౌరస్మృతిపై చట్టాలు చేసే అధికారం రాష్ట్రాల శాసన సభలకు కూడా ఉంది. ప్రస్తుతం గోవాలో యూసీసీ అమలవుతోంది. యూసీసీకి మరో అర్థం.. ఒకే దేశం, ఒకే చట్టం. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలు, వ్యక్తిగత నమ్మకాలు, విశ్వాసాలతో సంబంధం లేకుండా దేశంలోని పౌరులందరికీ సమానంగా వర్తించే ఒకే చట్టమే ఉమ్మడి పౌరస్మృతి. భారత్‌లో వేర్వేరు మతస్తులకు, జాతులకు వారి మతగ్రంథాలు, అందులోని బోధనల ఆధారంగా వేర్వేరు వ్యక్తిగత(పర్సనల్) చట్టాలు అమల్లో ఉన్నాయి. ఉదాహరణకు ఓ వర్గం పురుషులు ఒక్కరి కంటే ఎక్కువ మంది మహిళలను వివాహం చేసుకోవచ్చు. అందుకు వారి 'పర్సనల్ లా' అనుమతిస్తుంది. మరో మతంలో అలాంటి వివాహాలకు అనుమతి లేదు. ఉమ్మడి పౌరస్మృతిపై దేశంలో కొన్ని దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. ప్రధానంగా వామపక్షాలు, ఇస్లామిక్ సంస్థలు, కొన్ని జాతులు, తెగలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

పాక్ ఆర్మీ చీఫ్‌గా జనరల్ మునీర్

- పుల్వామా దాడి వెనుక మునీర్ హస్తం
- ఇమ్రాన్‌కు ఎదురుదెబ్బగా నియామకం



ఇస్లామాబాద్: పాకిస్తాన్ కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ అసీమ్ మునీర్ నియమితులయ్యారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఎస్ మాజీ చీఫ్ అయిన మునీర్‌ను సైనికాధికారిగా నియమించినట్లు సమాచార శాఖ మంత్రి మరియం ఔరంగజేబ్ గురువారం ట్విటర్ వేదికగా ప్రకటించారు. ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మునీర్‌ని కొత్త చీఫ్‌గా నియమించారని వెల్లడించారు. ఈ నెల 29తో ప్రస్తుత ఆర్మీ చీఫ్ బజ్వా పదవీకాలం ముగుస్తుంది. అదే రోజు కొత్త చీఫ్‌గా జనరల్ మునీర్ బాధ్యతలు స్వీకరిస్తారు. మూడేళ్లపాటు పదవిలో ఉంటారు. మిలటరీ తిరుగుబాట్లు ఎక్కువగా జరిగే పాక్‌లో సైనిక చీఫ్ పదవి అత్యంత శక్తిమంతమైనది. భద్రత, విదేశాంగ విధానంలో ఆర్మీ చీఫ్‌కు విశేష అధికారాలుంటాయి.

ఎవరీ మునీర్?

లెఫ్టినెంట్ జనరల్ మునీర్ ఐఎస్ఐ చీఫ్‌గా, మిలటరీ ఇంటెలిజెన్స్ హెడ్‌గా పని చేశారు. పాక్ ఆర్మీలో ఈ రెండు పదవుల్ని నిర్వహించిన ఏకైక వ్యక్తి. ప్రస్తుతం రావల్పిండిలోని సైనిక ప్రధాన కార్యాలయంలో క్వార్టర్ మాస్టర్ జనరల్‌గా సేవలు అందిస్తున్నారు. ఆర్మీ చీఫ్ జనరల్ బజ్వాకు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారు.

ఇమ్రాన్ ఆగ్రహానికిలోనై..

మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు, జనరల్ మునీర్‌కు మధ్య తీవ్ర విభేదాలున్నాయని గతంలోనే వెల్లడైంది. 2017లో పాక్ మిలటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్‌గా మునీర్ వ్యవహరించారు. 2018 అక్టోబర్‌లో ఐఎస్ఎస్ చీఫ్‌గా నియమితులయ్యారు. ఇమ్రాన్ భార్య బుష్రా బీబీపై జనరల్ మునీర్ అవినీతి ఆరోపణలు చేశారు. ఆ పదవిలో 8 నెలలు ఉన్న తర్వాత అప్పటి ప్రధాని ఇమ్రాన్ మునీర్‌ను ఆ పదవి నుంచి తొలగించి బజ్వాను నియమించారు. ఇమ్రాన్ దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తూ ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న వేళ ఆయనతో విరోధం ఉన్న మునీర్‌ను ఆర్మీ చీఫ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇమ్రాన్ దూకుడుకు మునీర్ కళ్లెం వేస్తారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

పుల్వామా దాడికి కుట్ర

2019 ఫిబ్రవరిలో కశ్మీర్‌లోని పుల్వామాలో 40 మంది భారత జవాన్లను పొట్టన పెట్టుకున్న ఆత్మాహుతి దాడి సమయంలో ఐఎస్ఐ చీఫ్‌గా మునీర్ ఉన్నారు. భారత్‌లో ఉగ్ర ఆపరేషన్లు నిర్వహించడంలో మునీర్ సిద్ధహస్తుడంటూ పేరుంది. ఇప్పుడు ఆయనే ఆర్మీ చీఫ్ కావడంతో రెండు దేశాల సంబంధాలు ఎలా ఉంటాయన్న చర్చ కూడా మొదలైంది.

జోడో యాత్రలో ప్రియాంకా గాంధీ

భర్త వాద్రా, కుమారుడు రెహాన్ కూడా

ఖండ్వా: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్రలో మధ్యప్రదేశ్‌లో రెండో రోజు కొనసాగింది. 78వ రోజు గురువారం ఖండ్వా జిల్లా బోర్గావ్ నుంచి పాదయాత్ర మొదలైంది. యాత్రలో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా, భర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రెహాన్‌తో కలిసి పాల్గొన్నారు. సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో మొదలైన యాత్రలో ప్రియాంకా గాంధీ పాల్గొనడం ఇదే మొదటిసారి. వారిని చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు అందజేసిన విల్లంబులను రాహుల్ చేతబూనారు. ప్రియాంక, రాబర్ట్, రెహాన్ కూడా విల్లంబులు ఎక్కుపెట్టారు. సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్, రాజస్తాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ కూడా యాత్రలో పాలుపంచుకున్నారు.



యువతరం.. ఎవరి పక్షం...!

- విద్య, ఉపాధి అవకాశాలే యువత ఎదుర్కొంటున్న సమస్యలు
- మోదీపై క్రేజ్‌ను నమ్ముకున్న బీజేపీ
- ఉచిత హామీలపై విశ్వాసంతో కాంగ్రెస్, ఆప్



ఎన్నికలు ఎక్కడ, ఎప్పుడు జరిగినా అందరి దృష్టి యువతపైనే. ప్రధాని మోదీకి యువతలో క్రేజ్ ఎక్కువగా ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో యువ ఓటర్ల తీర్పులో కాస్త మార్పు కనిపించింది. ఈ సారి యువ ఓటర్ల మదిలో ఏముందో తెలుసుకోవడం అంత సులభంగా కనిపించడం లేదు.

గుజరాత్‌లో యువ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్, కొత్తగా ఎంట్రీ ఇచ్చిన ఆప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. యువతలో ప్రధాని మోదీకున్న క్రేజ్‌ను ఓట్లరూపంలో మలుచుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తూ ఉంటే కాంగ్రెస్, ఆప్ నిరుద్యోగ అంశాన్ని లేవనెత్తుతున్నాయి. మోదీ ఏ సభకి వెళ్లినా తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లను ఆకట్టుకునే రీతిలో ప్రసంగాలు చేస్తున్నారు. గుజరాత్ మనమే నిర్మించామన్న నినాదంతో మిలీనియల్స్‌ని ఆకర్షించే వ్యూహాలు బీజేపీ రచించింది. డిజిటల్ మీడియా ప్రచారంలో బీజేపీ ముందుంది. యూత్ కోసమే ప్రత్యేకంగా 15 యాప్‌లు రూపొందించింది. 20 వేల మందికిపైగా వర్కర్లు, 60 వేల మందికి పైగా వాలంటీర్లతో ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. కేంద్ర పథకాలపై యువతలో అవగాహన పెంచే ప్రయత్నాలు చేస్తోంది.

కాంగ్రెస్, ఆప్ పోటాపోటీ హామీలు

యువతపై ప్రభావం చూపించే కీలక అంశాలైన ఉద్యోగాలు, విద్య అంశాల్లో కాంగ్రెస్, ఆప్ పోటాపోటీ హామీలు గుప్పించాయి. కోవిడ్–19 ప్రభావంతో లక్షలాది మంది యువత రోడ్డునపడిన కొత్తగా ఉపాధి దొరక్క అసహనంతో ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి రూ. 3వేలు ఇస్తామని హామీ ఇస్తే, కాంగ్రెస్ కూడా తాము అధికారంలోకి వస్తే 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని , అందులో 50% మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చింది. నిరుద్యోగ యువతకి నెలకి రూ.3 వేలు భృతి ఇస్తామంటూ ఆప్ బాటలోనే కాంగ్రెస్ నడిచింది. రాష్ట్రంలో విద్య నిరుపేదలకు అందని ద్రాక్షగా మారింది. ప్రైవేటు కళాశాలల్లో ఫీజుల భారం మోయడం కష్టంగా ఉంటోంది. ఆప్ ఢిల్లీలో మాదిరిగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తామని హామీ ఇస్తే, కాంగ్రెస్ కూడా యథాతథంగా అవే హామీలు ఇచ్చింది. ఎన్నికలకి ఇంకా వారం రోజులు మాత్రమే గడువు ఉండగా బీజేపీ ఇంకా మేనిఫెస్టో కసరత్తులో నిమగ్నమైంది.

పార్టీలు కాదు పాలసీలు ముఖ్యం

ఈ సారి యువ ఓటర్లు పార్టీలు తమకు ముఖ్యం కాదంటున్నారు. ఎవరు మంచి పాలసీలు తీసుకువస్తారో వారికే ఓటు వేస్తామని నినదిస్తున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం దాదాపుగా 3 శాతం వరకు ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షల పేపర్లు లీకేజీ నిరుద్యోగ యువతలో తీవ్ర అసహనాన్ని నింపుతోంది. గత ఏడేళ్లలో ఎనిమిది సార్లు పేపర్లు లీకేజీ కావడం, బాధ్యులపై ప్రభుత్వ చర్యలు తీసుకోకపోవడం పట్ల యువత ఆగ్రహంతో ఉంది. నిరుద్యోగం కంటే విద్యారంగంలో సమస్యలపైనే యువత ఎక్కువ అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. "మాకు పార్టీలతో సంబంధం లేదు. ఆయా పార్టీల విధానాలే ముఖ్యం. ఈ సారి ఎన్నికల్లో విద్యా రంగం గురించి ఎవరైతే ఆలోచిస్తారో వారికే మా ఓటు. బీజేపీ ప్రభుత్వం నాణ్యమైన విద్యపై అసలు దృష్టి పెట్టడం లేదు. ఫీజుల భారం కూడా ఎక్కువే" అని షేట్ దామోదర్ దాస్ స్కూలు ఆఫ్ కామర్స్‌కు చెందిన విద్యార్థులు చెప్పారు. ఇన్నాళ్లూ రాష్ట్ర యువత ప్రధాని మోదీ వెంట ఉన్నారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని ఎన్నికల విశ్లేషకుడు శిరీష్ కాశీకర్ అభిప్రాయపడ్డారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

యువ ఓటర్లు ఎక్కువగా ఉన్న జిల్లాలు

అహ్మదాబాద్	11.97 లక్షలు
సూరత్	10.23 లక్షలు
బనస్కాంత	7.07 లక్షలు
వడోదర	5.19 లక్షలు
దాహోద్	4.89 లక్షలు

గుజరాత్ సమరం

యువ ఓటర్లు ఇలా..!

రాష్ట్రంలో మొత్తం 4.9 కోట్ల మంది ఓటర్లు ఉంటే వారిలో 40 ఏళ్ల కంటే వయసు తక్కువ ఉన్నవారు 2.35 కోట్ల మంది ఉన్నారు. అంటే దాదాపుగా సగం ఓట్లు వీరివే. అందుకే ఈ ఓటర్లు గేమ్ ఛేంజర్‌గా మారుతారన్న అభిప్రాయం ఉంది. ఆ ఓటర్లలో 30–39 ఏళ్ల మధ్య వయసున్న వారు 1.21 కోట్ల మంది ఉంటే, 20–29 వయసు మధ్య ఉన్నవారు 1.03 కోట్లు ఉన్నారు. ఇక తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి నమోదు చేసుకున్న వారి సంఖ్య 11.74 లక్షలని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

జామా మసీదులో అమ్మాయిల ప్రవేశంపై వివాదం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని జామా మసీదులోకి అమ్మాయిల ప్రవేశంపై విధించిన నిషేధం వివాదాస్పదమైంది. చివరికి లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా జోక్యంతో సద్దు మణిగింది. అమ్మాయిలు ఒంటరిగానైనా, గ్రూపులుగానైనా మసీదులోకి ప్రవేశాన్ని నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మసీదు షాహి ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారి వెనక్కి తీసుకున్నారు. వారసత్వ కట్టడమైన జామా మసీదుకి రోజూ భారీ సంఖ్యలో భక్తులు, పర్యాటకులు వస్తుంటారు. కొందరు అమ్మాయిలు మసీదులో తమ బాయ్ ఫ్రెండ్స్‌తో సమయం వెచ్చించడానికి వస్తూ ఉండడంతో వారి రాకపై నిషేధం విధిస్తూ గేటు బయట బోర్డులు దర్శనమిచ్చాయి. మసీదుకి వచ్చే అమ్మాయిలు ప్రార్థనలు చేయడం మానేసి బాయ్‌ఫ్రెండ్స్‌తో సన్నిహితంగా ఉంటూ మ్యూజిక్ వీడియోలు తీస్తూ ఉండడంతో షాహీ ఇమామ్ మొదట్లో వీడియోలపై నిషేధం విధించారు. అయినప్పటికీ ఇదే తంతు కొనసాగుతుండటంతో ఇమామ్ వారి రాకపైనే నిషేధం విధించారు. దీనిపై ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మాలివాల్ బుఖారీకి నోటీసులు పంపారు. మసీదులోకి నిషేధం అమ్మాయిల హక్కుల్ని కాలరాయడమేనని మండిపడ్డారు. మరోవైపు విషయాన్ని తెలుసుకున్న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె సక్సేనా బుఖారీతో మాట్లాడారు. దీంతో ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామని బుఖారి స్పష్టం చేశారు. మసీదుపవిత్రతను తెలుసుకొని మెలగాలని ఆయన కోరారు.

బాలుడి వైద్యానికి రూ.20 లక్షల తక్షణ సాయం

• సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు




కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డికి ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని అందిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి (ఇన్‌సెట్‌లో) చికిత్స పొందుతున్న షేక్ ఖాజా

ఒంగోలు:అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి తక్షణమే రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఒంగోలులోని 45వ డివిజన్ నాగేంద్రనగర్ ఎక్స్‌టెన్షన్‌కు చెందిన షేక్ కరిముల్లా పాత ఇనుము వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతనికి ఇద్దరు మగపిల్లలు కాగా, పెద్ద కుమారుడు షేక్ ఖాజా(14)కు పుట్టిన ఆరు నెలలకే తలసేమియా వ్యాధి సోకింది. కరిముల్లా, అతని భార్య ఎంత కష్టపడినా కుమారుడి వైద్యానికే సరిపోతుంది. ఇటీవల బాలుడి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. చెన్నై తీసుకువెళ్లగా, వైద్యులు పరీక్షించి ఆపరేషన్ చేయాలని, రూ.20 లక్షలు అవసరమని తెలిపారు. పేదరికంతో సతమతమవుతున్న కరిముల్లా దంపతులు తమ కుమారుడి సమస్యను స్థానిక కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె ద్వారా స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి పరిస్థితిని వివరించారు. బాలినేని వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయాలని సీఎంకు లేఖ ద్వారా విన్నవించారు. పరిశీలించిన సీఎం కార్యాలయ అధికారులు ఒక్కరోజులోనే రూ.20 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు చెన్నైలోని డాక్టర్ రేల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సెంటర్‌కు లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను జారీచేశారు. ఒంగోలులో గురువారం వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆ పత్రాన్ని కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి అందజేసి, బాధిత కుటుంబానికి ఇవ్వాలని సూచించారు. బాలినేని చిత్తశుద్ధికి, సీఎం సహృదయానికి ఇదొక నిదర్శనమని పలువురు హర్షం వ్యక్తంచేశారు.

చిన్నారి ఇంద్రజకు హైడ్రోసిఫలిస్

• సీఎం ఆదేశాల మేరకు స్పందించిన కలెక్టర్, డీఎంహెచ్‌వో
• జెమ్స్ ఆస్పత్రిలో బాలికను పరీక్షించిన న్యూరోసర్జన్
• వ్యాధి నిర్ధారణ... చికిత్స ప్రారంభం



చిన్నారిని పరీక్షిస్తున్న న్యూరోసర్జన్ డాక్టర్ కృష్ణచైతన్య

శ్రీకాకుళం రూరల్: విజయనగరం జిల్లా శిర్ల గ్రామానికి చెందిన మీసాల కృష్ణవేణి, అప్పలనాయుడు దంపతుల కుమార్తె ఇంద్రజకు శ్రీకాకుళం మండలం రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో గురువారం చికిత్స మొదలైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ వెంటనే డీఎంహెచ్‌వో డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షితో మాట్లాడి జెమ్స్ ఆస్పత్రికి రిఫర్ చేయించారు. న్యూరోసర్జన్ డాక్టర్ కృష్ణచైతన్య ఆ చిన్నారిని పరీక్షించి హైడ్రోసిఫలిస్ వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. పుట్టినప్పటి నుంచి ఇంద్రజ బ్రెయిన్‌లో నీరు చేరడంతో తల పెరిగిందని, శారీరక ఎదుగుదల నిలిచిపోయిందని చెప్పారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి బాగున్నా, రక్త పరీక్షలు, బ్రెయిన్ స్కానింగ్ చేయాల్సి ఉందన్నారు. ఈ వ్యాధికి ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, అవసరమైతే బీవీ సెంటింగ్ ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని వివరించారు. డాక్టర్ కృష్ణచైతన్యతోపాటు డాక్టర్ సుధీర్ కూడా ఉన్నారు. బుధవారం శ్రీకాకుళం జిల్లాకు వచ్చిన సీఎం వైఎస్ జగన్ స్పందించి చిన్నారి ఇంద్రజకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా కల్పించిన విషయం విదితమే.

పదేళ్ల బాలుడికి పునర్జన్మ

• గుంటూరు జీజీహెచ్ న్యూరాలజీ వైద్యుల అద్భుత సేవలు
• జీబీ సింగ్రోమ్‌తో వెంటిలేటర్‌పై వచ్చిన బాలుడు...
• ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ.10లక్షల విలువైన చికిత్స
• సంపూర్ణంగా కోలుకున్న బాలుడు... వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన తండ్రి



కోలుకున్న వగ్యా నాయక్

గుంటూరు మెడికల్: ఆడుతూ పాడుతూ ఉండాల్సిన పదేళ్ల బాలుడు అకస్మాత్తుగా జీబీ సిండ్రోమ్ వ్యాధి బారిన పడ్డాడు. రెండు నెలలపాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసినా బాలుడి ఆరోగ్యం మెరుగుపడకపోగా, మరింత క్షీణించింది. వెంటిలేటర్‌పై ఉంచి తీసుకొచ్చిన ఆ బాలుడికి గుంటూరు జీజీహెచ్‌లోని న్యూరాలజీ వైద్యులు సకాలంలో సరైన వైద్యం అందించి పునర్జన్మను ప్రసాదించారు. దీంతో బాలుడి తండ్రి ఆనందంతో న్యూరాలజీ వైద్య విభాగంలో గురువారం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని చాకలికుంట తండాకు చెందిన మూడావత్ రాజానాయక్, మంగాబాయి దంపతుల కుమారుడు వగ్యానాయక్(10) ఐదో తరగతి చదువుతున్నాడు. వగ్యానాయక్‌కు రెండు నెలల క్రితం ముఖంపై వాపు వచ్చింది. అతడికి నరసరావుపేట, గుంటూరులోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స అందించారు. అన్ని ఆస్పత్రుల్లో కలిపి రూ.10లక్షలు వరకు ఖర్చు చేశారు. అయినా బాలుడు కోలుకోలేదు. రెండుసార్లు కార్డియాక్ అరెస్టయి ఆరోగ్యం మరింత క్షీణించి వెంటిలేటర్‌పై ఉన్న వగ్యానాయక్‌ను చివరికి ఈ నెల మూడో తేదీ అర్ధరాత్రి గుంటూరు జీజీహెచ్ న్యూరాలజీ వైద్య విభాగానికి తీసుకొచ్చారు. తక్షణమే డ్యూటీలో ఉన్న పీజీ వైద్యులను అప్రమత్తం చేసి బాలుడిని ఐసీయూలోకి తరలించి వెంటిలేటర్ అమర్చి చికిత్స అందించామని న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ నాగార్జునకొండ వెంకటసుందరాచారి తెలిపారు. వారం రోజులపాటు వెంటిలేటర్‌పై చికిత్స అందించిన తర్వాత బాలుడు కోలుకోవడం ప్రారంభమైందని చెప్పారు. ఈ బాలుడికి అరుదుగా సంభవించే గులియన్‌బెరి సిండ్రోమ్ (జీబీ సిండ్రోమ్) సోకినట్లు నిర్ధారించామన్నారు. రోజుకు రూ.లక్ష విలువైన ఇంజక్షన్లు చేశామని, కేవలం ఇంజక్షన్‌లకు రూ.ఆరు లక్షలకు పైగా ఖర్చు అయినట్లు వెల్లడించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సుమారు రూ.10 లక్షలు ఖర్చు అయ్యే వైద్యాన్ని బాలుడికి ఉచితంగా చేసి ప్రాణాలు కాపాడామని, ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడని వివరించారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

• రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా చట్ట సవరణ
• ఆన్‌లైన్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఫిర్యాదులకు అవకాశం
• మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



సాక్షి, అమరావతి: వినియోగదారుల హక్కుల పరిరక్షణ, సత్వర న్యాయమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టాన్ని సవరించినట్లు పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు.సచివాలయంలో గురువారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి తొలి సమావేశం జరిగింది. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సవరించిన చట్టం ప్రకారం కొనుగోలుదారులు వస్తువులు ఎక్కడ కొన్నప్పటికీ వారి నివాస ప్రాంతం నుంచి ఆన్‌లైన్‌లో, స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో, లేదా వినియోగదారుల సేవ కేంద్రంలోని 1967, 18004250082 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా కేసు విచారణకు హాజరు కావొచ్చని చెప్పారు. వినియోగదారులు దోపిడీకి గురికాకుండా గత పది నెలల్లో విస్తృతంగా తనిఖీలు చేసి 1,748 కేసులు నమోదు చేశామన్నారు. పాత వాటితో కలిపి మొత్తం 2,139 కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. పెట్రోల్ బంకులపై 97 కేసులు, ఎరువుల దుకాణాలపై 350 కేసులు, విశాఖపట్నం, విజయవాడలోని షాపింగ్ మాల్స్‌పై 175 కేసులు నమోదు చేశామన్నారు. త్వరలో బంగారు నగల దుకాణాల్లో కూడా తనిఖీలు చేస్తామన్నారు. ఆహార పదార్థాల కల్తీని అరికట్టేందుకు 15 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని, వీటిలో ఆరు ఫిబ్రవరికి అందుబాటులోకి తెస్తామని చెప్పారు. విశాఖలోని ల్యాబ్‌ను ఆధునీకరిస్తామని, విజయవాడ, తిరుపతిలో కూడా ల్యాబ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు.

ఉక్రోషంతో చంద్రబాబు దుర్భాషలు

భవిష్యత్తులో రాజకీయ జీవితం ఉండదని చంద్రబాబునాయుడు ఉక్రోషంతో దుర్భాషలకు దిగుతున్నారని మంత్రి విమర్శించారు. ప్రజలు పట్టించుకోవట్లేదని, ఇక ఇంటికి వెళ్లాల్సిందేనని అర్థమైన చంద్రబాబు చివరి ఎన్నికలని, అసెంబ్లీకి పంపాలని వేడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. క్షేత్ర స్థాయిలో టీడీపీకి నాయకత్వమే లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతుండటంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలను వారి కుటుంబ సభ్యులే తిడుతున్నారన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని మంత్రి తెలిపారు. నూతన ఆన్‌లైన్ విధానం ద్వారా రైతులకు, మిల్లర్లకు సంబంధం లేకుండా ఒక్కపైసా కూడా నష్టపోకుండా మద్దతు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్‌టీవో వచ్చిన 21 రోజుల్లోగా నగదు జమ చేసేలా ఆదేశించామన్నారు. ఇప్పటికే 2.30 లక్షల టన్నుల ధాన్యాన్ని కొని, రూ.160 కోట్లకు పైగా చెల్లించామన్నారు. ఇందులో ధాన్యం అమ్మిన మరుసటిరోజే నగదు జమయిన రైతులు కూడా ఉన్నట్లు వివరించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు.

సోషల్ మీడియా కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల సాయం



ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుర్గారావు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న దృశ్యం

సాక్షి, అమరావతి : వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్త, పార్టీ విధేయుడు వరికూటి దుర్గారావు అకాల మరణం పార్టీకి తీరని లోటని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుర్గారావు కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందించినట్టు తెలిపారు. గురువారం దుర్గారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుర్గారావు కుటుంబ పరిస్థితి అర్థం చేసుకుని ఈ సాయం అందించామని, అతని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఏపీలోనూ టీడీపీ భూస్థాపితం

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

రామవరప్పాడు: ఎన్నికల్లో కొడాలి నాని, జోగి రమేష్, తనను ఓడించే సత్తా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు లేదని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ స్పష్టంచేశారు. తెలంగాణలో టీడీపీ భూస్థాపితమైందని.. ఇక ఏపీలోనూ చంద్రబాబుకు ఇదే గతి పడుతుందన్నారు. కృష్ణాజిల్లా విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వంశీ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, లోకేశ్ చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్లు ఇచ్చారు. చంద్రబాబు వయస్సుమళ్లి సినిమా డైలాగులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కుప్పంలో ఆయన, మంగళగిరిలో లోకేశ్ దమ్ముంటే గెలవాలని వంశీ సవాల్ విసిరారు. ఉడత ఊపులకు ఇక్కడ ఎవ్వరూ భయపడరని, ప్రజలు ఎవరిని ఆదరిస్తే వారే విజయం సాధిస్తారని స్పష్టంచేశారు. కొడుకు లోకేశ్ దద్దమ్మ కావడంతో రాజకీయ వారసత్వం అందించలేకపోతున్నానే కడుపు మంట, ఆక్రోశం, ఆవేశంతో చంద్రబాబు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని వంశీ చెప్పారు. చంద్రబాబు 14ఏళ్లు సీఎంగా పనిచేశారని.. కానీ, ఎన్ని రాష్ట్రాల్లో ఆయన పనులు ఆదర్శవంతంగా నిలిచాయో చెప్పాలన్నారు. అలాగే, గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఇష్టం వచ్చినట్లుగా దూషించి వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేశారో అమరావతి గురించి మాట్లాడనన్న చంద్రబాబు చిత్తుచిత్తుగా ఓడిపోయినప్పటికీ ఆ అంశం గురించి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని వంశీ మండిపడ్డారు.

జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు ప్రారంభం

• జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రులు రోజా, అంబటి



పాత గుంటూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి ఆధ్వర్యంలో గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గురువారం జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే షేక్ ముస్తఫా అధ్యక్షతన జరిగిన సభలో రోజా మాట్లాడుతూ జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కళామతల్లికి సేవచేయాలనే తలంపుతో, ఉత్తమ కళాకారులను గుర్తించి గౌరవించాలన్న ఆలోచనతో సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. మంత్రి అంబటి మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సంబరాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపీ నందిగం సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, మేయర్ కావటి మనోహరనాయుడు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, టి.కల్పలత, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్‌రావు, కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉష, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని తదితరులు పాల్గొన్నారు. జానపద కళాకారులతో కలిసి మంత్రి రోజా నృత్యం చేసి కళాకారులను ఉత్సాహపరిచారు. వంగపండు ఉషా డప్పు కళాకారులతో కలిసి పాదం కలుపగా, ఎమ్మెల్యే ముస్తఫా డప్పు వాయించడం ఆకట్టుకుంది.

RC. G1 /e.41222/2017 Dated : 14.11.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా, ఒంగోలు
ఫారం నెం- 7

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకతతో చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములకు మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై అనగా దక్షిణ మధ్య రైల్వే వారిచే దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు గిద్దలూరు మండలము కృష్ణంశెట్టిపల్లి గ్రామము లోని భూములు కొంత మేరకు అవసరమైవున్నదని, శ్రీ డిప్యూటి చీఫ్ ఇంజనీరు-IV, (నిర్మాణములు) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భావించినందున, 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 15 వ విభాగమును అనుసరించి సంబంధిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట, జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డ్ ధాఖల భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూ-సేకరణ కావించుటకు నిర్ణయించినారు. మరియు భూ-సేకరణ సంస్థవారు అవసరమగు బడ్జెట్ నిధులను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరపు 30 వ చట్టం లోని 19(1) విభాగమును అనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు 2013 వ సంవత్సరం, 30వ చట్టం లోని 19 (1) విభాగమును అనుసరించి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్డ్ ధాఖల భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను య. 3.48 సెంట్లు ప్రజా ప్రయోజనములకై అనగా, దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు అవసరమై వున్నవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలము : గిద్దలూరు గ్రామము : కృష్ణంశెట్టిపల్లి

వ. నెం.	సర్వే నెం/సబ్ డివిజన్	భూమి స్థితి	మొత్తం విస్తీర్ణం య.సెంట్లు	సేకరించిన విస్తీర్ణం	సంబంధించిన ఆసామి పేరు మరియు చిరునామా పట్టాదారు మరియు అనుభవదారు	సరిహద్దులు				చెట్లు మరియు కట్టడముల వివరములు
						ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	
1	520A /1	పట్టా	0.26	0.08	నర్రా యెల్లారెడ్డి తండ్రి రోసిరెడ్డి	1175	519	మోడం పల్లి	చెట్రెడ్డి పల్లి	
2	592 A/1	పట్టా	0.33	0.17	భీమవరం లక్ష్మి దేవి భర్త రామాంజనేయులు	1176	591	చెట్రెడ్డి పల్లి	593	
3	593/ 1	పట్టా	0.20	0.07	భీమవరం రామాంజనేయులు తండ్రి వెంకట రత్నం	1176	591	592	594/A	
4	606 A	పట్టా	0.37	0.17	భీమవరం రామాంజనేయులు తండ్రి వెంకట రత్నం	1177	591	594/A	608	షెడ్ ,ఇల్లు, ఆర్సీసీఇల్లు గది, సిమెంట్ షీట్ చర్చి
5	613 B/1A	పట్టా	0.67	0.17	ఇతరులు	613/ B1A	613/ B2	612/A	615/A	
6	615 A/1B	పట్టా	0.85	0.09	ఇల్లూరి నడిపి పుల్లారెడ్డి తండ్రి పిచిరెడ్డి	615A/ 1A	615A/ 3	613/B	615A/ 2B	
7	615 A/2B	పట్టా	0.83	0.08	గురక సుబ్బారెడ్డి తండ్రి యగంటిరెడ్డి	615A/ 2A	615A/ 3	615A/ 1B	616/B	
8	616 B/1B	పట్టా	0.17	0.11	షేక్ సింగారి కసింబి భర్త దీనా సాహెబ్	616B/ 1A	616B/ 2	615a	639A	
9	640 B/1B	పట్టా	1.72	0.11	బచ్చు వెంకటేశ్వర్లు తండ్రి వెంకట్రామయ్య	640B/ 1A	640B/ 2	639/A	641B	
10	641 B/1B	పట్టా	0.69	0.05	యంగానం పల్లి అంకమ్మ భర్త వెంకటయ్య	641B/ 1A	641B/ 2	640B	642B	
11	642 B/1B	పట్టా	1.11	0.08	కంపిలి కోటేశ్వరరావు తండ్రి పెద్ద గురప్ప , కంపిలి అల్లురమ్మ భర్త గురవయ్య	642B/ 1A	642B/3	641B	642B/ 2B	
12	642 B/2B	పట్టా	0.85	0.06	కంపిలి కోటేశ్వరరావు తండ్రి పెద్ద గురప్ప , కంపిలి అల్లురమ్మ భర్త గురవయ్య	642B/ 1B	642B/ 3	642B/ 1B	643B	
13	643 B/1B	పట్టా	0.94	0.07	కంపిలి పెద్ద గురప్ప తండ్రి చెంచయ్య	643B/ 1A	643B/ 3	642B	643B/ 2B	
14	643 B/2B	పట్టా	0.85	0.07	నాగిరెడ్డి పుల్లమ్మ భర్త బాలిరెడ్డి	643B/ 2A	643B/ 3	643B/1	644B	
15	644 B/1B	పట్టా	1.07	0.08	కంపిలి చిన్న కోటేశ్వరరావు తండ్రి చిన్న గురప్ప	644B/ 1A	644B/3	643B	644B/ 2A	
16	644 B/2B	పట్టా	0.87	0.07	మచ్చ వెంకటేశ్వర్లు తండ్రి ఓబయ్య	644B/ 2A	644B/3	644B/ 1B	645B	
17	645 A/1A	పట్టా	0.96	0.08	కంపిలి చిన్న కోటేశ్వరరావు తండ్రి చిన్న గురప్ప	1182	645A/ 1B	644A	645A/ 2A	
18	645 A/2A	పట్టా	0.79	0.06	సంచుల వెంకట సాయి అనుదీప్, సంచుల జయ అచ్యుత	1182	645A/ 2B	645A/ 1A	646A	
19	645 B/1B	పట్టా	0.90	0.04	బి . వెంకట సుబ్బమ్మ భర్త హనుమంతరెడ్డి	645B/ 1A	645B/3	644B	645B/ 2B	
20	645 B/2B	పట్టా	0.77	0.07	సోమిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి	645B/ 2A	645B/3	645B/ 1A	646B	
21	646 B/1B	పట్టా	0.76	0.08	గురక శివ రెడ్డి తండ్రి కోటిరెడ్డి	646B/ 1A	646B/4	645B	646B/ 2B	
22	646 B/2B	పట్టా	0.45	0.05	నాగిరెడ్డి లక్ష్మిరెడ్డి తండ్రి పిచిరెడ్డి	646B/ 2A	646B/ 4	646B/ 1B	646B/ 3B	
23	646 B/3B	పట్టా	0.45	0.05	నాగిరెడ్డి లక్ష్మిరెడ్డి తండ్రి పిచిరెడ్డి	646B/ 3A	646B/ 4	646B/ 2B	647B	
24	689A /1B1	పట్టా	0.90	0.06	వారణాసి ఇందిరాదేవి భర్త చంద్రశేఖర్	689A/ 1A	689A/ 1B2	689A/ 2B1	689A/ 2B2	
25	689A /2B1	పట్టా	0.69	0.06	వారణాసి ఇందిరాదేవి భర్త చంద్రశేఖర్	689A/ 1A	689A/ 2B2	689A/ 1B1	690A	
26	689 B/1B	పట్టా	0.20	0.12	ఇతరులు	689B/ 1A	689B/ 3	665B	689B/ 2B	
27	689 B/2B	పట్టా	0.39	0.04	రావ్వగొండ లక్ష్మయ్య తండ్రి తిరుపాలు	689B/ 2A	689B/ 3	689B/ 2A	689B/ 1B	
28	690A /1B1	పట్టా	0.22	0.01	ముత్తులూరి నరసిరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	690A/ 1A	690A/ 1B2	690a/ 2B2	690A	
29	690A/ 2B1	పట్టా	0.25	0.01	ముత్తులూరి నరసిరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	690A/ 1A	690A/ 2B2	690A/	690A/ 1B1	
30	690A /3B1	పట్టా	0.40	0.03	ముత్తులూరి నరసిరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	690A/ 1A	690A/ 3B2	690A/4 A2A	690A/ 2B1	
31	690A 4A2A	పట్టా	0.16	0.01	ముత్తులూరి నరసిరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	690A/ 1A	690A/4 A2B	690A/ 4B2A	690A/ 3B1	
32	690A /4B2A	పట్టా	0.13	0.01	పోలేపల్లి సాంబ శివుడు తండ్రి వెంకట చెన్నయ్య , కర్రపోలు ధనలక్ష్మి భర్త వెంకటేశ్వర్లు	690A/ 1A	690A/ 4B2A	690A/ 5B1	690A/4 A2A	
33	690A /5B1	పట్టా	0.30	0.03	కర్రపోలు ధనలక్ష్మి భర్త వెంకటేశ్వర్లు	690A/ 1A	690A/ 5B2	689A	690A/ 4B2A	
34	691 A/2A	పట్టా	0.77	0.01	ముత్తులూరి నరసిరెడ్డి తండ్రి వెంకటేశ్వరరెడ్డి	691A/ 1	691A/ 2B	690/A	692A	
35	694A 1B1	పట్టా	0.20	0.01	అంబటి వెంకటరెడ్డి	694A/ 1A	694A/ 1B2	693A	694A/ 2B1	
36	694A /2B1	పట్టా	0.19	0.01	కంపిలి పెద్ద గురప్ప తండ్రి చెంచయ్య	694A/ 1A	694A/ 2B2	694A/ 1B1	694A/ 3B1	
37	694A /3B1	పట్టా	0.38	0.03	అంబటి వెంకటరెడ్డి తండ్రి నాలుగవ పోలిరెడ్డి	694A/ 1A	694A/ 2B1	694A/ 2B1	695A	
38	695A /2A	పట్టా	0.77	0.08	పులి బాల నాగిరెడ్డి తండ్రి అంకిరెడ్డి	695A/ 1	695A/ 2B	694A	696A	
39	696A/ 1B1	పట్టా	1.47	0.13	సరే పెద్ద రంగారెడ్డి తండ్రి రంగారెడ్డి	696A/ 1A	696A/ 1B2	695A	697A	
40	697A /2B1	పట్టా	0.44	0.07	పెండ్యాల కిరణ్	697A/ 2A	697A/ 2B2	697A/1	698A	
41	718B /2A1	పట్టా	0.85	0.005	రావ్వగొండ వెంకట రంగమ్మ భర్త వెంకట రామయ్య	718B/ 1	718B/ 2B	718B/ 2A2	863	
42	718B /2A2	పట్టా	0.85	0.025	రావ్వగొండ వెంకట రమణ	718B/ 1	718B/ 2B	720	863	
43	862/2 A1	పట్టా	4.92	0.05	నాగిరెడ్డి భాస్కరరెడ్డి తండ్రి కోటిరెడ్డి	862/1	862/ 2B	862/2 A2	860B	
44	862/ 2A2	పట్టా	4.92	0.09	బాలలు పాపయ్య తండ్రి కాశయ్య	862/1	862/ 2B	863	862/2 A1	
45	863/ 2A1	పట్టా	1.17	0.04	రావ్వగొండ మంగమ్మ భర్త పోలయ్య	863A /1	863A /2B	863A/ 2A2	862	
46	863/ 2A2	పట్టా	1.17	0.01	రావ్వగొండ వెంకట రమణ తండ్రి పోలయ్య	863A /1	863A /2B	863A/ 2A3	863A/ 2A1	
47	863/ 2A3	పట్టా	1.17	0.04	శివాపురం వెంకట నాగేంద్ర బాబు	863A /1	863A/ 2B	718B	863A/ 2A2	
48	964/ 2A		0.85	0.08	ఇతరులు	964/3	964/ 2B	965B	964B/ 1B1	
49	966 B/2A	పట్టా	4.43	0.15	పీర్ల తాత్కాల మేనేజర్	966B /1	966B/ 2B	967B/ 2	965B	
50	967 B/2A	పట్టా	2.15	0.09	పిట్టం వెంకట రామిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	967B /1	967B/ 2B	968B	966B	
51	968 B/2A	పట్టా	3.85	0.15	వేమిరెడ్డి వెంకట్ రామిరెడ్డి , పిట్టం శ్రీనివాస రెడ్డి	968B /1	968B/ 2B	857A	967B	
52	1006/ 2A	పట్టా	1.83	0.03	పులి రామకృష్ణారెడ్డి తండ్రి నాగిరెడ్డి	1006/ 1	1006/ 2B	974	1007 /A	
53	1007 A/2A	పట్టా	0.63	0.04	పులి రామకృష్ణారెడ్డి తండ్రి నాగిరెడ్డి	1007 A/1	1007A /2B	1006	1009A	
	TOTAL:			3.48						

ఈ భూముల ప్లాన్లు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టరు, ఒంగోలు వారి కార్యాలయము మరియు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, మార్కాపురం వారి కార్యాలయమునందు ఉంచడమైనది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకొనవచ్చును.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులు అయిన వారు ఎవరు లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూములలో గాని, లేదా ఒక ప్రత్యేక భాగంలో గాని వుంటే, అటువంటి భూములలో చెరువు మరియు కాలువ నిర్మాణంనకు అవసరం అయిన భూభాగంలను మాత్రమే త్రవ్వుటగాని, తొలగించుటగాని చేయవలెను.

సం/- ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐ.ఎ.ఎస్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

STATE GAZETTEE
ఆంధ్రప్రదేశ్
Part-1 Extraordinary
Published by Authority

No. 13	ONGOLE	15-11-2022

RC. G1 /e.41222/ 2017 — Dated : 14.11.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలెక్టరు వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా, ఒంగోలు.
ఫారం నెం - 7

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకతతో చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్-25 సబ్ రూల్-(1) ననుసరించి)

ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములకు మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై అనగా దక్షిణ మధ్య రైల్వే వారిచే దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు రాచెర్ల మండలము సోమిదేవిపల్లి గ్రామము లోని భూములు కొంత మేరకు అవసరమైవున్నదని, శ్రీ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు-IV, (నిర్మాణములు) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భావించినందున, 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 15 వ విభాగమును అనుసరించి సంబంధిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట, జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డ్ ధాఖల భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూ-సేకరణ కావించుటకు నిర్ణయించినారు. మరియు భూ-సేకరణ సంస్థవారు అవసరమగు బడ్జెట్ నిధులను సమకూర్చినారు. ఈ క్రింది రూడి ప్రకటన 2013 వ సంవత్సరపు 30 వ చట్టం లోని 19(1) విభాగమును అనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు 2013 వ సంవత్సరం, 30వ చట్టం లోని 19 (1) విభాగమును అనుసరించి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్డ్ ధాఖల భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను య. 0.40 సెంట్లు ప్రజా ప్రయోజనములకై అనగా, దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు అవసరమై వున్నవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం — మండలము : రాచర్ల — గ్రామము : సోమిదేవిపల్లి

క్రమ సంఖ్య	సర్వే నెం సబ్ డివిజన్ నెం	భూమి స్వభావం	మొత్తం విస్తీర్ణం య.సెం	సేకరించిన విస్తీర్ణం య.సెం	సంబంధిత ఆసామిపేరు మరియు చిరునామా పట్టాదారు మరియు అనుభవదారు	సరిహద్దులు ఉత్తరము	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	45B/1A	Patta	1.14	0.05	అన్నపురెడ్డి రామలింగారెడ్డి తండ్రి రామిరెడ్డి	46B	45B/2A	45B/1B	407	
2	45B/2A	Patta	0.39	0.01	మదిరే నారాయణరెడ్డి తండ్రి చిన్నపురెడ్డి	45B/1A	45B/3A	45B/2B	407	
3	45B/3A	Patta	0.36	0.01	మదిరే నారాయణరెడ్డి తండ్రి చిన్నపురెడ్డి	45B/2A	45B/4A	45B/3B	407	
4	45B/4A	Patta	0.46	0.01	అన్నపురెడ్డి యలమందారెడ్డి తండ్రి కోటిరెడ్డి	45B/3A	45B/5A	45B/4B	407	
5	45B/5A	Patta	0.50	0.01	అన్నపురెడ్డి యలమందారెడ్డి తండ్రి కోటిరెడ్డి	45B/4A	35B	45B/5B	407	
6	46B/1	Patta	0.25	0.06	అన్నపురెడ్డి వెంకటరంగారెడ్డి తండ్రి తిరుమలరెడ్డి	47B	45B	47B	407	
7	161B/2A	Patta	1.34	0.04	కటారు రవికుమార్ తండ్రి రంగసాయి	159B	160B	161B/2B	161/1	
8	204/2A	Patta	3.35	0.09	గురక వెంకటరెడ్డి తండ్రి వెంగళరెడ్డి	208B	205B	204/2B	204/1	
9	205B/1	patta	0.24	0.12	గద్దం అంకిరెడ్డి తండ్రి బాల అంకిరెడ్డి	204	203B	205B/2	418	
	TOTAL:			0.40						

ఈ భూముల ప్లాన్లు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టరు, ఒంగోలు వారి కార్యాలయము మరియు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, మార్కాపురం వారి కార్యాలయమునందు ఉంచబడినది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకొనవచ్చును.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులు అయిన వారు ఎవరు లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూములలో గాని, లేదా ఒక ప్రత్యేక భాగంలో గాని వుంటే, అటువంటి భూములలో చెరువు మరియు కాలువ నిర్మాణం నకు అవసరం అయిన భూభాగంలను మాత్రమే త్రవ్వుటగాని, తొలగించుటగాని చేయవలెను.

సం/- ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐ.ఎ.ఎస్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్
ప్రకాశం జిల్లా, ఒంగోలు.

STATE GAZETTEE
ఆంధ్రప్రదేశ్
Part-1 Extraordinary
Published by Authority

No. 13	ONGOLE	15-11-2022

RC. G1 /e.41222/ 2017 — Dated : 14.11.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా, ఒంగోలు.
ఫారం నెం -7

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకతతో చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్-25 సబ్ రూల్-(1) ననుసరించి)

ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములకు మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై అనగా దక్షిణ మధ్య రైల్వే వారిచే దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు రాచెర్ల మండలము గుడిమెట్ట గ్రామము లోని భూములు కొంత మేరకు అవసరమైవున్నదని, శ్రీ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు-IV, (నిర్మాణములు) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భావించినందున, 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 15 వ విభాగమును అనుసరించి సంబంధిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట, జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డ్ ధాఖల భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూ-సేకరణ కావించుటకు నిర్ణయించినారు. మరియు భూ-సేకరణ సంస్థవారు అవసరమగు బడ్జెట్ నిధులను సమకూర్చినారు. ఈ క్రింది రూడి ప్రకటన 2013 వ సంవత్సరపు 30 వ చట్టం లోని 19(1) విభాగమును అనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు 2013 వ సంవత్సరం, 30వ చట్టం లోని 19 (1) విభాగమును అనుసరించి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్డ్ ధాఖల భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను య. 1.72 సెంట్లు ప్రజా ప్రయోజనములకై అనగా, దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు అవసరమై వున్నవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం — మండలము : రాచర్ల — గ్రామము : గుడిమెట్ట

వ నెం	సర్వే నెంబర్ / సబ్ డివిజన్	భూమి స్థితి	మొత్తం విస్తీర్ణం యం సెంట్స్	సేకరించిన విస్తీర్ణం	సంబంధిత అసామిపేరు మరియు చిరునామా పట్టాదారు మరియు అనుభవదారు	సరిహద్దులు ఉత్తరము	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	184B/1	పట్టా	1.75	0.30	ఉటుకూరి వెంకటేశ్వరరావు తండ్రి కోటిలింగం	210A	185A	184B/2	1324	
2	210A/1A1	పట్టా	2.19	0.18	కాకర్ల సంపూర్ణ భర్త బాలయ్య	1325	210A/1A2	210A/1B	1325	
3	210A/1A2	పట్టా	2.19	0.02	దుగ్గేమ్పుడి సుబ్బయ్య తండ్రి సుబ్బయ్య	210A/1 A1	184B	210A/ 1B	1324	
4	655A/1	పట్టా	4.03	0.05	బందారు నాగేశ్వరరావు తండ్రి రోశయ్య	1328	655/2	655/2	662B	
5	659A/1A1	పట్టా	2.42	0.07	షేక్ చిన్న మౌలాలి తండ్రి అబ్దుల్ సత్తార్	660B	659A/1 A2	659A/ 1B	1326	
6	659A/1A2	పట్టా	2.42	0.11	షేక్ నాగూర్ వలి తండ్రి గౌస్ పీరా	659A/1 A1	659A/2 A3	659A/ 1B	665B	
7	659A/1A3	పట్టా	2.42	0.02	షేక్ అలీ తండ్రి అబ్దుల్ సత్తార్	659A/1A2	210A	659A/1b	665B	
8	660B/1A1	పట్టా	3.94	0.07	షేక్ చిన్న మౌలాలి తండ్రి హైదర్ సాహెబ్	661A	660B/1 A2	660B/ 1B	715	
9	660B/1A2	పట్టా	3.94	0.08	షేక్ మౌలాలి సాహెబ్ తండ్రి హైదర్ సాహెబ్	660B/1 A1	660B/1 A3	660B/ 1B	715	బోర్ వెల్ మరియు ట్రాన్స్ఫారం
10	660B/1A3	పట్టా	3.94	0.08	షేక్ సుభాన్ తండ్రి పెద్ద మౌలాలి	660B/1 A2	660B/1 A4	660B	715	
11	660B/1A4	పట్టా	3.94	0.13	షేక్ చిన్న మౌలాలి తండ్రి హైదర్ సాహెబ్	660B/1 A3	659A	660B	715	వేప చెట్లు 4
12	661A/1	పట్టా	2.60	0.24	షేక్ మౌలాలి సాహెబ్ తండ్రి మహబూబ్ మియా	662B	660B	661A/2	1327	
13	662B/1A	పట్టా	1.04	0.15	షేక్ జాఫర్ తండ్రి కరీం సాహెబ్ ఎస్. బాదావి భర్త మౌలాలి	1327	662B/ 2A	662B 1B	1327	
14	662B/2A	పట్టా	0.86	0.09	షేక్ జాఫర్ తండ్రి కరీం సాహెబ్, ఎస్. బాదావి భర్త మౌలాలి	662B/1A	661A	662B/ 2B	1327	
15	1155B/2B1	పట్టా	0.66	0.06	మదిరె శివకుమారి భర్త అల్లురిరెడ్డి	1189	1156B	1155B/2B2	1155B/2A	
16	1156B/2A	పట్టా	0.80	0.07	అన్నపురెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి వీరారెడ్డి	1155B	1159B	1156B/ 2B	1156/1	
	మొత్తం:			1.72						

ఈ భూముల ప్లాన్లు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టరు, ఒంగోలు వారి కార్యాలయము మరియు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, మార్కాపురం వారి కార్యాలయమునందు ఉంచబడినది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకొనవచ్చును.
ఈ భూసేకరణ వలన నిర్వాసితులు అయిన వారు ఎవరు లేరు.
బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూములలో గాని, లేదా ఒక ప్రత్యేక భాగంలో గాని వుంటే, అటువంటి భూములలో చెరువు మరియు కాలువ నిర్మాణం నకు అవసరం అయిన భూభాగంలను మాత్రమే త్రవ్వుటగాని, తొలగించుటగాని చేయవలెను.

ఎ. ఎస్. దినేష్ కుమార్, ఐ.ఎ.ఎస్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

ఆయిల్‌పామ్ సాగులో రోబోటిక్ టెక్నాలజీ

- భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ మాథూర్ వెల్లడి

సాక్షి, అమరావతి: ఆయిల్‌పామ్ సాగులో విత్తు నుంచి కోత వరకు యాంత్రీకరణ దిశగా పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగి ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్, సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఆయిల్‌పామ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (సోపోప్రడ్) వైస్ చైర్మన్ ఆర్కే మాథూర్ చెప్పారు. విజయవాడలో జరుగుతున్న 3వ జాతీయ ఆయిల్‌పామ్ సదస్సు రెండో రోజైన గురువారం ఆయిల్‌పామ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు-పరిష్కార మార్గాలపై ఐదు సెషన్స్‌లో విస్తృత చర్చలు జరిగాయి. మాథూర్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ గెలలను కోసేందుకు రోబోటిక్ టెక్నాలజీ వినియోగంపై జరుగుతున్న పరిశోధనలు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. ఎత్తు తక్కువగా ఉండే ఆయిల్‌పామ్ మొక్కల అభివృద్ధి, ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్) పెంచేందుకు అనువైన యాజమాన్య పద్ధతుల రూపకల్పనతో పాటు ఆయిల్ పామ్ తోటలకు పెనుముప్పుగా మారిన సర్పిలాకార తెల్లదోమ నివారణకు జరుగుతున్న పరిశోధనా ఫలితాలు త్వరలోనే రైతులకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు ఆధునిక నీటిపారుదల విధానాలు, కాలానుగుణంగా పంటల సాగు, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ప్రాంతాల వారీగా ఉండే నేలల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, బోరాన్ ధాతువు ప్రాముఖ్యత, లోప నివారణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తెగుళ్లు, పురుగుల సమగ్ర యాజమాన్యం, ఆయిల్‌పామ్ సస్యరక్షణలో అత్యాధునిక పద్ధతులు, బయో కంట్రోల్ విధానాలపై విస్తృత చర్చ జరగాలన్నారు. విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ఆయిల్‌పామ్ మిల్లింగ్ చేసే విధానంలో పాటించాల్సిన ఆధునిక, డిజిటలైజేషన్ పద్ధతులను ప్రతీ రైతు అలవర్చుకోవాలని సూచించారు. సదస్సులో ఏపీ ఉద్యాన శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యాన వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి.నీరజా ప్రభాకర్, కర్ణాటకలోని బాగల్‌కోట ఉద్యాన వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ మహేశ్వరప్ప, పెదవేగి ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు కె.సురేష్, ఆర్వీ ప్రేమలత, కె.రామచంద్రుడు, మనోరమ, వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ సైంటిస్ట్ పి.మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

హరియాణాలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ పోత పనులు

బీఆర్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులపై మంత్రి మేరుగు సమీక్ష



సాక్షి, అమరావతి: హరియాణాలో అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం పోత పనులు వేగంగా జరుగుతున్నాయని, మరోసారి అక్కడికి వెళ్లి విగ్రహ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలిస్తామని మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. బీఆర్ అంబేడ్కర్ స్వరాజ్ మైదానంలో ప్రతిష్టించనున్న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులపై గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సమీక్షించారు. విజయవాడలో నిర్మాణ పనులకు సంబంధించిన డ్రోన్ విజువల్స్‌ను, హరియాణాలో విగ్రహ నిర్మాణ పనులకు సంబంధించిన చిత్రాలను మంత్రి పరిశీలించారు. నాగార్జున మాట్లాడుతూ రానున్న అంబేడ్కర్ జయంతి నాటికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని సీఎం కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవసరమైన 24 మీటర్ల టవర్ నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయన్నారు.

మూడు రాజధానులకే ప్రజా మద్దతు


- 788వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు


దీక్షలో పాల్గొన్న నేతలు

తాడికొండ: అమరావతిని పక్కన బెట్టి రాష్ట్రమంతా మూడు రాజధానులకే విస్తృతంగా మద్దతు తెలుపుతోందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం 788వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ దుర్మార్గపు వైఖరితో రాష్ట్ర సంపదనంతా ఓ ప్రాంతంలో కుమ్మరించి రూ.కోట్లకు పడగలెత్తాలని చూసిన కులవాదులకు తగిన శాస్తి జరిగిందన్నారు. అమరావతి పరిరక్షణ పేరుతో రూ.400 కోట్ల ఎన్‌ఆర్‌ఐ ఫండ్‌తో నడుస్తున్న దీక్షా శిబిరాలు వెలవెలబోతున్నాయని ఎద్దేవా చేశారు. పేదల కోసం పాటుపడాల్సిన సీపీఐ, సీపీఎం నాయకులు పేదలకు రాజధానిలో చోటు లేకుండా చేయాలని చంద్రబాబుతో చేతులు కలపడం సిగ్గుచేటని తెలిపారు. బాబు ఇకనైనా తన తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలికి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలన్నారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు, ఆయనకు వత్తాసు పలుకుతున్న తోక పార్టీలకు కాలంచెల్లక తప్పదని హెచ్చరించారు.

అంత జనాన్ని ఎప్పుడూ చూడలేదు

- ఆక్వా కల్చర్ సంక్షోభానికి ఈ ప్రభుత్వమే కారణం: చంద్రబాబు
- చేతకాకపోతే రాజీనామా చేసి జగన్ ఇంటికి వెళ్లిపోవాలి



సాక్షి, అమరావతి: కర్నూలు వెళ్లి మూడు రాజధానులు సాధ్యం కాదని తేల్చి వచ్చానని, తన రాజకీయ జీవితంలో చూడనంత స్పందన అక్కడ చూశానని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ ఆక్వా రైతాంగానికి' సదస్సులో ఆయన మాట్లాడారు. కర్నూలులో చిన్న పిల్లల నుంచి అన్ని వర్గాలు రోడ్డుపైకి వచ్చారని, తన టూర్ చూసి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులను మార్చారని, కొందరు తమకు పదవి వద్దని వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన ముఖ్యమంత్రి కారణంగా ఆక్వా రైతులకు అవస్థలు వచ్చాయని, ఆక్వా సంక్షోభానికి ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ప్రతి పనిలో నాకేం వస్తుందని జగన్ ఆలోచిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. తనకు ఆదాయం వచ్చే బటన్ ఎక్కువ నొక్కుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయం, రైతాంగం సమస్యల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం చెబుతున్న గిట్టుబాటు ధర ఎక్కడా రావడం లేదన్నారు. మంత్రి కాకాణితో ముఖ్యమంత్రి జగన్ రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.

ఆక్వా రైతుల ఆత్మహత్యలు

టీడీపీ హయాంలో వ్యవసాయంతోపాటు కోస్టల్ ఆంధ్రాలో ఆక్వాను ప్రోత్సహించామని, ఏటా 30 శాతం చొప్పున ఆక్వా పెంచామని చంద్రబాబు చెప్పారు. పట్టిసీమ కట్టడం వెనక రాయలసీమ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తెచ్చారన్నారు. నాడు ఆక్వారంగానికి విద్యుత్ యూనిట్ రూ.2 ఇచ్చామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూపాయిన్నరకే ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక యూనిట్ రూ.3.85కు పెంచారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న యూనిట్ రూ.1.50 విద్యుత్ కేవలం 20 శాతం మంది రైతులకే వర్తిస్తుందన్నారు. ఆక్వా జోన్ విధానం, సీడ్ యాక్ట్, ఫీడ్ యాక్ట్‌లతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, 2019 నుంచి ఆక్వా రంగంపై మేత, కరెంటు బిల్లు, డీజిల్, సెస్సు, నీటి పన్ను భారాలు పెరిగాయన్నారు. చేతకాకపోతే రాజీనామా చేసి జగన్ ఇంటికి వెళ్లిపోవాలని, సమస్యలు ఎందుకు పరిష్కారం కావో చూపిస్తామన్నారు. అధికారంలోకి రాగానే నీటి పన్ను, సెస్, ట్రాన్స్‌ఫార్మర్ల ధరను పాత రేట్లకే అందేలా చేస్తామని, 24 గంటలపాటు కరెంట్ ఇస్తామన్నారు.

సాగునీటిపై ఖర్చు ఎంత?

సినిమా రంగాన్ని బెదిరించడంతో రాష్ట్రంలో థియేటర్లు అన్నీ మూసివేశారని, సినీ హీరోలను కూడా బెదిరించిన వ్యక్తి జగన్‌రెడ్డి అని చంద్రబాబు విమర్శించారు. నాడు 7 రోజుల్లో ధాన్యం డబ్బు చెల్లించామని, ఇప్పుడు ఏడాది అయినా ఇవ్వడం లేదన్నారు. దేశంలో ఎక్కువ అప్పులున్న రైతులు మన రాష్ట్ర రైతాంగమేనని, ఆత్మహత్యలు కూడా మన రాష్ట్రంలోనే ఎక్కువన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే 8 స్కీములను జగన్ రద్దు చేశారన్నారు. నాడు ఇరిగేషన్‌పై రూ.64 వేల కోట్లు ఖర్చు పెట్టామని, ఇప్పుడు ఎంత ఖర్చు చేశారో చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ చేశారు. రాష్ట్రంలో ఈ పాలన వల్ల జరుగుతున్న నష్టంపై ప్రతిచోటా చర్చ జరగాలని, రాష్ట్రానికి ఈ ఖర్మకు కారణం అయిన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు.

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదాపైనే తొలి సంతకం ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు అన్నారు. అమరావతిని ఏకైక రాజధానిగానే కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన రుద్రరాజు గురువారం నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో మాట్లాడారు.

STATE GAZETTEE
ఆంధ్రప్రదేశ్
Part-1 Extraordinary
Published by Authority

No. 13	ONGOLE	15-11-2022

RC. G1 /e.41222/ 2017 — Dated : 14.11.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా, ఒంగోలు.
ఫారం నెం -7

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకతతో చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్-25 సబ్ రూల్-(1) ననుసరించి)

ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములకు మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై అనగా దక్షిణ మధ్య రైల్వే వారిచే దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు రాచెర్ల మండలము యడవల్లి గ్రామము లోని భూములు కొంత మేరకు అవసరమైవున్నదని, శ్రీ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు-IV, (నిర్మాణములు) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భావించినందున, 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 15 వ విభాగమును అనుసరించి సంబంధిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట, జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డ్ ధాఖల భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూ-సేకరణ కావించుటకు నిర్ణయించినారు. మరియు భూ-సేకరణ సంస్థవారు అవసరమగు బడ్జెట్ నిధులను సమకూర్చినారు. ఈ క్రింది రూడి ప్రకటన 2013 వ సంవత్సరపు 30 వ చట్టం లోని 19(1) విభాగమును అనుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, ప్రకాశం జిల్లా, ఒంగోలు వారు 2013 వ సంవత్సరం, 30వ చట్టం లోని 19 (1) విభాగమును అనుసరించి ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్డ్ ధాఖల భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను య. 0.36 సెంట్లు ప్రజా ప్రయోజనములకై అనగా, దొనకొండ - గుంతకల్ సెక్షన్ మధ్య రైల్వే డబుల్ లైను నిర్మాణమునకు అవసరమై వున్నవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం — మండలము : రాచర్ల — గ్రామము : యడవల్లి

వ నెం	సర్వే నం. / సబ్ డివిజన్	భూమి స్థితి	మొత్తం విస్తీర్ణం య. సెంట్స్	సేకరించిన విస్తీర్ణం	సంబంధితఆసామిపేరు మరియు చిరునామా పట్టాదారు మరియు అనుభవదారు	సరిహద్దులు ఉత్తరము	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	358A/1	పట్టా	1.82	0.21	పల్లపతి జార్జ్ తండ్రి	979	358A/2	352B	352B	
2	358A/1	పట్టా	1.82	0.11	పెరికె శౌరి తండ్రి కాశయ్య	979	358A/2	352B	352B	
3	415B	పట్టా	0.04	0.04	వడ్డే బాలిరెడ్డి తండ్రి లక్ష్మి రెడ్డి	983	397B	398A	982	
	TOTAL:			0.36						

ఈ భూముల ప్లాన్లు శ్రీయుత ప్రకాశం జిల్లా కలెక్టరు, ఒంగోలు వారి కార్యాలయము మరియు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, మార్కాపురం వారి కార్యాలయమునందు ఉంచబడినది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకొనవచ్చును.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులు అయిన వారు ఎవరు లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూములలో గాని, లేదా ఒక ప్రత్యేక భాగంలో గాని వుంటే, అటువంటి భూములలో చెరువు మరియు కాలువ నిర్మాణం నకు అవసరం అయిన భూభాగంలను మాత్రమే త్రవ్వుటగాని, తొలగించుటగాని చేయవలెను.

సం/- ఎ.ఎస్.దినేష్ కుమార్, ఐ.ఎ.ఎస్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
ప్రకాశం జిల్లా, ఒంగోలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కలెక్టరు వారి కార్యాలయం, గుంటూరు
ఫారం నెంబరు - VII
(చట్టం నెం.30/2013లోని సెక్షన్ 19(1) మరియు రూల్ 25(1) ప్రకారము)

రూడీ ప్రకటన

ఆర్.సి.నెం. 2157/2017-G1 — తేది: 23-11-2022

శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు జిల్లా వారు గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలము నుదురుపాడు గ్రామము నందు గల ఎ. 2.5225 సెంట్లు భూమి ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తము అనగా గుంటూరు - గుంతకల్ రైల్వే లైన్ పరిధిలోని నల్లపాడు నుండి దొనకొండ స్టేషన్ ల మధ్య డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ చేయు నిమిత్తం అవసరమైనదిగా భావించినందున, భూసేకరణ చట్టము 2013 (పారదర్శక, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం 2013) లో విభాగము 15(2) ప్రకారము ఆసక్తి గల వ్యక్తులకు ఫారం - 6బి నోటీసు జారీ చేయడమైనది. గడువు లోపల ఆసక్తి గల వ్యక్తుల నుండి 2 ఆక్షేపణలు రాగా వాటిని విచారించి నివేదిక సమర్పించగా, శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారు ఆర్.సి.నెం. 2150/2017-G1 తేది. 16-06-2021 ద్వారా తగు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. మరియు భూమిని కోరుచున్న వారు అయిన డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్స్ట్రక్షన్ II) దక్షిణ మధ్య రైల్వే గుంటూరు వారు భూసేకరణ నిమిత్తము నిధులను జమచేసి యున్నందున ఈ క్రింది రూడీ ప్రకటనను 2013లో 30 (కేంద్ర చట్టము 2013 లోని 30) లోని సెక్షన్ 19(1) ప్రకారముగా జారీ చేయటమైనది.

రూడీ ప్రకటన

శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు జిల్లా వారు 2013లోని 30 చట్టము (కేంద్ర చట్టము 2013లోని 30)) లోని సెక్షన్ 19(1) ప్రకారముగా ఈ దిగువ షెడ్యూల్‌లో పేర్కొనిన య 2.5225 సెంట్ల భూమిని, అంతే మొత్తంగానీ కొద్దిగా ఎక్కువ లేదా తక్కువగా గానీ ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తం గుంటూరు - గుంతకల్ రైల్వే లైను పరిధిలోని నల్లపాడు నుండి దొనకొండ స్టేషన్‌ల మధ్య డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ చేయు నిమిత్తం భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన జారీచేయుటమైనది.

షెడ్యూల్

ప్రాజెక్ట్ పేరు : గుంటూరు - గుంతకల్ వరకు రైల్వే లైన్ పరిధిలోని నల్లపాడు నుండి దొనకొండ స్టేషన్ ల మధ్య డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ చేయు నిమిత్తం

జిల్లా : గుంటూరు — మండలము : ఫిరంగిపురం — గ్రామము : నుదురుపాడు

వ. నెం	సర్వే నెం	భూమి వివరణ	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ చేయుచున్న భూమి వివరాలు విస్తీర్ణం	ఆసక్తి గలిగిన వ్యక్తులపేర్లు / ప్రస్తుత అనుభవ దారులు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు	కట్టడములు వగైరాలు
1	2	3	4	5	6	7				8	
1	77-3B1B	పట్టా భూమి	0.05	0.05	పదకండ్ల వీరాబ్రహ్మచారి తండ్రి కోటి లింగాచారి	77-3B1A	77-3B2	78-A	77-4	NIL	NIL
2	78A-A3A2	పట్టా భూమి	0.58	0.12	చెలికాని పెద్ద అంజయ్య తండ్రి వెంకటేశ్వర్లు	78A-A3A1, 78A-C1A, 78A-D1A,	78A-A3B	79A	77	NIL	NIL
				0.12	చెలికాని శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వర్లు						
				0.12	సుంకర చంద్రశేఖర్ తండ్రి శ్రీరామమూర్తి					NIL	NIL
				0.12	సుంకర చంద్రశేఖర్ తండ్రి శ్రీరామమూర్తి						
				0.10	సుంకర చంద్రశేఖర్ తండ్రి శ్రీరామమూర్తి లేదా యర్రపాత్రుని శేషసాయి గోదావేవి తండ్రి వెంకటప్పయ్య					NIL	NIL
3	78D-A1	పట్టా భూమి	0.16	0.04	కుంపటి సుగుణమ్మ భర్త అబ్రహాం	78C	92	78D-A2	Village No.10 Gorija volu	NIL	2 RCC బిల్డింగ్
				0.02	నందూరు దుర్గమ్మ భర్త సాంబశివరావు					NIL	AC షీట్‌షెడ్
				0.02	సిరికొండ వెంకటేశ్వర్లు తండ్రి పేరయ్య					NIL	RCC బిల్డింగ్
				0.02	వల్లూరి శ్రీశైలం తండ్రి యల్లమంద					NIL	[illegible] ACషీట్
				0.04	అక్కల నాగేంద్రమ్మ భర్త కృష్ణారెడ్డి					NIL	RCC బిల్డింగ్
				0.01	షేక్ చినమస్తాన్‌వలి తండ్రి మీరాసాహెబ్					NIL	RCCబిల్డింగ్ [illegible]
				0.01	గ్రంధి నాగ శ్రీనివాసరావు తండ్రి సుబ్రహ్మణ్యం					NIL	RCCబిల్డింగ్ [illegible]
4	79A-1A2	పట్టా భూమి	0.37	0.37	ఆరెకూటి సాంబిరెడ్డి తండ్రి పున్నారెడ్డి మరియు ఆరెకూటి నాగిరెడ్డి తండ్రి పున్నారెడ్డి	79A-1A1	79A-1B	79-A4	78A	NIL	NIL
5	79A-3B2	పట్టా భూమి	0.23	0.11	కొల్లి తులసమ్మ భర్త శ్రీరామిరెడ్డి	79A-3B1	79A-1B	79A-3B1	79A-4	NIL	NIL
				0.12	యండమూరి సుధావాణి భర్త విజయానంద్					NIL	NIL
6	79E-2A1	పట్టా భూమి	0.6625	0.29	మందాల మల్లికార్జునరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	79C	79E-2A2	79E-3	79E-1	వేపచెట్టు	బావి
				0.20	షేక్ మహబూబ్‌బీ భర్త ఘన్‌సైదా					NIL	NIL
				0.0025	మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల					NIL	మరుగు దొడ్డి
				0.17	మందాళమల్లికార్జునరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి					NIL	NIL
7	79E-2C1	పట్టా భూమి	0.47	0.26	దోగిపర్తి అనురూప భర్త వెంకట హనుమంత కిషోర్	79C	79E-2C2	79E-2C2	79E-3	NIL	NIL
				0.21	అదపా వేణు					NIL	NIL
	మొత్తం			2.5225							

ఈ భూముల ప్లాను శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు వారి కార్యాలయము నందు ఉంచటమైనది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయమునందైనను తనిఖీ చేసుకొనవచ్చు.

ఈ భూసేకరణ వలన స్థానభ్రంశం చెందు కుటుంబాలు 4 మరియు జీవనధారము కోల్పోయిన కుటుంబములు 3 కలవు. సదరు ఆర్ అండ్ ఆర్ ప్రపోసల్స్ శ్రీయుత కమీషనర్, రీహాబిలిటేషన్ అండ్ రిసెటిల్‌మెంట్, విజయవాడ వారు వారి ఉత్తర్వులు Rc. No. 1608/CRR/B2/21018 dt. 18-11-2022 ద్వారా ఆమోదించడమైనది.

భూసేకరణ ప్రాంతంలోని భూగర్భంలో గల బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజములు ఏమైనా ఉన్నట్లయితే ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమగు గనులు, ఖనిజాలను వినియోగించుట తప్ప మిగిలిన వాటి యొక్క అవసరము లేదు.

ప్రదేశం : గుంటూరు
తేది : 23-11-2022

సం/- యం. వేణుగోపాల్‌రెడ్డి IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

క్లుప్తంగా

పల్లెల్లో సాఫ్ట్‌వేర్ కొలువులు

- స్మార్ట్ డీవీ ఐటీ కంపెనీలో 4,500 మందికి ఉద్యోగాలు

గంగాధరనెల్లూరు: పల్లెల్లోని విద్యావంతులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించడమే స్మార్ట్ డీవీ లక్ష్యమని.. తమ కంపెనీలో 4,500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్‌కుమార్ తాళ్ల తెలిపారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలోని అగరమంగళంలో ఆయనతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. ఎస్ఆర్ పురం మండలం కొట్టార్లపల్లి వద్ద స్మార్ట్ డీవీ కంపెనీ ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ఎంవోయూ జరిగిందని, నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. దీనిలో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులకు డిసెంబర్ 23న పరీక్షలు నిర్వహిస్తామని, తొలి విడతగా 600 మందిని తీసుకుంటామన్నారు. డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన వారితో పాటు ప్రస్తుతం చదువుతున్న వారూ అర్హులని తెలిపారు. ఎంపికైన ఫస్టియర్ డిప్లొమో, బీకాం, డిగ్రీ చేసిన వారికి రూ.2.70 లక్షలు, బీటెక్ చేసిన వారికి రూ.3.30 లక్షల ప్యాకేజీ ఉంటుందన్నారు.

నూతన సాంకేతికత తప్పనిసరి

- మంత్రి బొత్స సత్యనారాయణ
- పాలిటెక్ ఫెస్ట్ ప్రారంభం

లబ్బీపేట(విజయవాడతూర్పు): పాలిటెక్నిక్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక అంశాలపై దృష్టి సారించి విభిన్న ప్రయోగాత్మక ప్రాజెక్టులను ఆవిష్కరించడం అభినందనీయమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయవాడలో మూడు రోజులు నిర్వహించనున్న పాలిటెక్ ఫెస్ట్-2022-23ను గురువారం ఆయన ప్రారంభించారు. బ్లూ టూత్ టెక్నాలజీ ద్వారా మంత్రి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 'నవరత్నాలు', ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థులు ఆటంకాలు లేకుండా తమ చదువును కొనసాగించడమే కాక, త్వరగా ఉపాధి అవకాశాలు పొందగలుగుతున్నారని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరిచేలా సాంకేతిక విద్యాశాఖ టెక్ ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేలకు' ఎర కేసులో.. ఎంపీ రఘురామకు నోటీసులు

నిందితులతో ఆయన ఫొటోలు దిగినట్లు గుర్తించిన 'సిట్'

- పలు ఫొటోలు, కీలక పత్రాలు వెలుగులోకి.. 29న విచారణకు రావాలని ఆదేశాలు
- సహేతుక కారణం లేకుండా గైర్హాజరైతే అరెస్టు చేస్తామని హెచ్చరిక
- ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఎంపీకి ముందే సమాచారం ఉందేమోనని 'సిట్' అనుమానం
- నగదు సమకూర్చడంలో పాత్రపైనా సందేహాలు



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో అక్కడి 'ఎమ్మెల్యేలకు ఎర' వేసిన కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుకు సిట్ నోటీసులు జారీచేసింది. ఇప్పటికే అరెస్టయిన హర్యానాలోని ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్ వ్యాపారి నందుకుమార్‌తో.. రఘురామకు సత్సంబంధాలు ఉన్నట్లుగా సిట్ గుర్తించడంతో ఆయనకు నోటీసులు అందజేసింది. నిందితుల సెల్‌ఫోన్లలో రఘురామకృష్ణరాజు దిగిన ఫొటోలు, ఇతర కీలక వివరాలు బయటపడడంతో ఎంపీని విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. దీంతో 41-ఏ సీఆర్‌పీసీ కింద గురువారం ఆయనకు నోటీసులు జారీచేశారు. ఈ నెల 29న ఉ.10:30 గంటలకు బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని సిట్ కార్యాలయంలో విచారణకు రావాలని అందులో తెలిపారు. సహేతుక కారణం లేకుండా గైర్హాజరైతే 41-ఏ (3), (4) సీఆర్‌పీసీ కింద అరెస్టుచేస్తామని ఎంపీకి పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నారు. మరోవైపు.. ఎంపీకి ప్రత్యక్షంగా నోటీసులు అందించేందుకు సిట్ అధికారులు గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని రఘురామ నివాసానికి వెళ్లగా.. ఆయన ఇంట్లో లేరని సమాచారం. దీంతో ఢిల్లీ వెళ్లిన సిట్ బృందం ఆయన నివాసంలో నోటీసులు అందజేసింది. ఎమ్మెల్యేల కొనుగోళ్లకు సంబంధించి రఘురామకు ముందే సమాచారం ఉందేమోనని, ఎమ్మెల్యేలకు ఆఫర్ చేసిన నగదు సమకూర్చడంలో ఎంపీ పాత్ర ఉందేమోనని సిట్ అనుమానిస్తోంది.

ఏడుకు చేరిన నిందితుల సంఖ్య

ఈ కేసులో తాజాగా మరో నలుగురిని సిట్ అధికారులు నిందితులుగా చేర్చారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్, కర్ణాటక బీడీజేఎస్ చీఫ్ తుషార్ వెల్లపల్లి, కేరళ వైద్యుడు కొట్టిలిల్ నారాయణ జగ్గు అలియాస్ జగ్గుస్వామి, కరీంనగర్‌కు చెందిన న్యాయవాది భూసారపు శ్రీనివాస్‌లను నిందితులుగా పేర్కొన్నారు. అలాగే, ఈ కేసు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన జగ్గుస్వామి సోదరుడు మణిలాల్, అతని ముగ్గురు పర్సనల్ అసిస్టెంట్లు శరత్, ప్రశాంత్, విమల్ అలాగే జగ్గు పనిచేస్తున్న అమృత ఆసుపత్రి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) ప్రతాపన్‌లు విచారణకు గైర్హాజరు కావటంతో తాజాగా 41-ఏ సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీచేశారు. ఈసారి కూడా హాజరు కాకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. మరోవైపు.. జగ్గు ఇళ్లు, ఆఫీసుల్లో సోదాలు నిర్వహించి పలు కీలక పత్రాలు, డాక్యుమెంట్లను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

తప్పుడు ప్రచారం చేయడమే వారి పని

- చంద్రబాబు, పవన్‌లపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపాటు
- ఎల్లో మీడియా సహకారంతో ప్రభుత్వంపై దుష్ప్రచారం
- ఇప్పటంలోనూ అదే రీతిలో విష ప్రచారం.. హైకోర్టు తీర్పుతో టీడీపీ, జనసేన తీరు బట్టబయలు
- గుంటూరులోనూ అదే తరహాలో తప్పుడు ప్రచారం.. వాటన్నింటినీ ప్రజలు విశ్వసించవద్దని విజ్ఞప్తి



సాక్షి, అమరావతి: ఇప్పటంలో లేనిది ఉన్నట్లు కల్పించి, రచ్చ చేసిన చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ తదితరులకు హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలతో సీఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ప్రజాబలం ఉన్న సీఎం వైఎస్ జగన్‌ను ఎదుర్కోలేక.. రోజూ లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు కల్పించి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమే చంద్రబాబు నేతృత్వంలోని దుష్టచతుష్టయం పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చిన రైతుల ఇళ్లు కాదు కదా కనీసం ప్రహరీ గోడలను కూడా కూల్చకున్నా.. కూల్చినట్లు పవన్ కళ్యాణ్ హంగామా చేశారని గుర్తు చేశారు. సభకు భూములు ఇచ్చిన ఏ రైతు ఇళ్లు కూలగొట్టారో పేర్లు ఇవ్వాలని నిలదీస్తే పవన్ కళ్యాణ్ ఉలుకుపలుకు లేకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటంలో రచ్చ చేసిన పవన్ కళ్యాణ్‌కు చంద్రబాబు మద్దతు పలికి, రాజకీయంగా లబ్ధి పొందటానికి కుట్ర చేశారని దుయ్యబట్టారు. చివరకు హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించారని చెప్పారు. ఆక్రమణలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని.. మార్చిలో నోటీసులు ఇచ్చాకే వాటిని తొలగించామని స్పష్టం చేశారు. హైకోర్టు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసిందన్నారు. చంద్రబాబు, పవన్ ఆడిన అబద్ధాలు హైకోర్టు సాక్షిగా బట్టబయలయ్యాయన్నారు. గుంటూరులో కూడా ఆక్రమణదారులతో అధికారులు చర్చించాకే ఆక్రమణలను తొలగించారని.. 'ఈనాడు' మాత్రం దానిపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో ఇలాంటి తప్పుడు రాతలు మరిన్ని రాస్తారని.. వాటిని విశ్వసించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన పర్యటనల వల్లే వైఎస్సార్‌సీపీలో మార్పులు చేర్పులు చేశారని చంద్రబాబు అనుకుంటే.. తనను తాను మోసం చేసుకున్నట్లేనన్నారు. వరుస ఎన్నికల్లో ఓడిపోతున్న చంద్రబాబు.. పులివెందులలో గెలుస్తామంటూ పగటి కలలు కంటున్నారన్నారు.

సీబీఐ విచారణ మంచి పరిణామమే

నెల్లూరు కోర్టులో చోరీ కేసుపై సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించడం మంచి పరిణామమేనని ఓ ప్రశ్నకు సమాధానంగా సజ్జల చెప్పారు. మైలవరంలో గతంలో జోగి రమేష్ పోటీ చేశారని.. 2019 ఎన్నికల్లో వసంత కృష్ణప్రసాద్ అక్కడ నుంచి ఎమ్మెల్యేగా పొందారన్నారు. ఇద్దరూ మంచి నాయకులేనని.. కింది స్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే, చర్చించి పరిష్కరిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఒక్కతాటిపై నడిచి 2024 ఎన్నికల్లో 175 స్థానాల్లో గెలిపించి.. మళ్లీ జగన్‌ను సీఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

● తెలంగాణ

అభిషేక్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

- విజయ్‌నాయర్‌కు రెండు రోజుల ఈడీ కస్టడీ పొడిగింపు
- ఢిల్లీ మద్యం కేసులో రౌజ్ అవెన్యూ కోర్టు ఆదేశాలు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో నిందితుడిగా ఉన్న అభిషేక్ బోయినపల్లికి రౌజ్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. మరో నిందితుడు విజయ్‌నాయర్‌కు రెండు రోజుల పాటు ఈడీ కస్టడీని పొడిగించింది. తమ వద్ద కస్టడీ ముగియడంతో గురువారం వీరిద్దరినీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా అభిషేక్‌కు డిసెంబర్ 8 వరకు 14 రోజులపాటు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. అయితే విజయ్ నాయర్‌ను ఇంకా విచారించాల్సి ఉందని, అతని కస్టడీని ఐదు రోజులు పొడిగించాలని ఈడీ తరఫు న్యాయవాది నవీన్‌కుమార్ కోరగా, రెండు రోజుల కస్టడీకి న్యాయమూర్తి అంగీకరించారు. కాగా మద్యం కేసులో నిందితులు విజయ్‌నాయర్, అభిషేక్ బోయినపల్లిలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరి బెయిలు రద్దు చేయాలంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ గురువారం జస్టిస్ యోగేశ్ ఖన్నా ముందు విచారణకు వచ్చింది. తదుపరి విచారణ డిసెంబరు 5కు వాయిదా వేశారు.

మల్లారెడ్డి సహా 16 మందికి ఐటీ నోటీసులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఆయన కుటుంబీకులు, బంధువుల ఇళ్లు, విద్యా సంస్థలపై రెండురోజుల పాటు జరిగిన ఐటీ దాడులు గురువారం ఉదయం ముగిశాయి. దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు రాబట్టడానికి వీలుగా ఈ నెల 28, 29 తేదీల్లో విచారణకు హాజరు కావాల్సిందిగా మంత్రి మల్లారెడ్డి సహా ఆయన బంధువులు, విద్యాసంస్థల్లో పనిచేస్తున్నవారు.. మొత్తం 16 మందికి నోటీసులు జారీ చేశారు.

కేంద్రం తీరును.. అసెంబ్లీలో నిలదీస్తాం: సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న అనవసర ఆంక్షలతో తీవ్ర నష్టం కలుగుతోందని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రానికి సమకూరాల్సిన ఆదాయంలో రూ.40 వేల కోట్లకుపైగా గండిపడిందని, ఈ రాజకీయ ప్రేరేపిత, కక్షపూరిత విధానాలు సరికాదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకు సవివరంగా తెలియజేసేందుకు డిసెంబర్‌లో వారం పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.

రూ.436.91 కోట్లతో కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ట్వీట్

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను కలుపుతూ నాగర్‌కర్నూలు జిల్లాలో కృష్ణానదిపై కొల్లాపూర్ వద్ద ఐకానిక్ వంతెన నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. ఐకానిక్ వంతెనతోపాటు వివిధ పనులకు రూ.436.91 కోట్లతో ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. రూ.136.22 కోట్లతో పర్యాటక ప్రాంతాలైన లక్నవరం సరసు, బొగత జలపాతాలను కలుపుతూ ఈ రహదారి ఉంటుందని కేంద్రమంత్రి వరస ట్వీట్లు చేశారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రహదారి అనుసంధానం మెరుగవుతుందని ఆయన వివరించారు.

వంతెనతో ప్రయాణ సమయం ఆదా

కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన వల్ల హైదరాబాద్/కల్వకుర్తి- తిరుపతి, నంద్యాల/చెన్నైలకు సుమారు 80 కిలోమీటర్ల ప్రయాణ సమయం తగ్గుతుందని స్పష్టం చేశారు. ఐకానిక్ వంతెన రెండు తెలుగు రాష్ట్రాలకు ముఖద్వారం అవుతుందని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని ట్వీట్‌లో కేంద్రమంత్రి గడ్కరీ పేర్కొన్నారు.

హైదరాబాద్ - శ్రీశైలం రహదారిపై పెద్దపులి

అచ్చంపేట: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వట్టువర్లపల్లి సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గురువారం ఉదయం పెద్ద పులి రోడ్డు దాటుతూ కనిపించింది. ఒక్కసారిగా పులి రోడ్డుపైకి రావడంతో అటు వెళ్తున్న ప్రయాణికులు వాహనాలను నిలిపివేశారు. పులి ఫొటోలను కెమెరాల్లో చిత్రీకరించారు. దీనిపై డీఎఫ్‌వో రోహిత్ గోపిడి స్పందిస్తూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య పెరిగిందని స్పష్టం చేశారు. అందుకే మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు అక్కడక్కడ రోడ్డుపై పులుల సంచారం కనిపిస్తోందని పేర్కొన్నారు.



నియోజకవర్గానికో మెటీరియల్ రికవరీ యూనిట్

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో మెటీరియల్ రికవరీ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కోన శశిధర్‌కు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మెటీరియల్ రికవరీ యూనిట్ల ఏర్పాటుపై పంచాయతీరాజ్ కమిషనర్ కోన శశిధర్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయవాడ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల (ఎస్‌డబ్ల్యూపీసీ)ను ఏర్పాటు చేశామన్నారు. విస్సన్నపేట మండలం లంబాడీపేట, వత్సవాయి మండలం రామచంద్రాపురం, కంచికచర్ల మండలం గనిఆత్కూరు, విజయవాడ రూరల్ మండలం రామరాజనగర్‌లో ఎస్‌డబ్ల్యూపీసీల ఏర్పాటులో ఎదురైన స్థల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను ఈ కేంద్రాలకు తరలించి, అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి వాటిని మెటీరియల్ రికవరీ యూనిట్లకు తరలించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. నియోజకవర్గ స్థాయి మెటీరియల్ రికవరీ యూనిట్ల వద్ద ప్లాస్టిక్ షెడ్డర్లను ఏర్పాటు చేసి ప్లాస్టిక్‌ను చిన్న ముక్కలుగా కట్ చేస్తారని తెలిపారు. కట్ చేసిన ప్లాస్టిక్ ముక్కలను రోడ్ల నిర్మాణంలో వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రణాళిక కోసం కచ్చితమైన భూ రికార్డులను రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వామిత్వ సర్వే పనులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఢిల్లీరావు పంచాయతీ రాజ్ కమిషనర్‌కు వివరించారు. జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్, డ్వామా పీడీ జె.సునీత, పంచాయతీరాజ్ ఈఈ ఎ.వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్ నుపూర్

వైఎస్సార్ హెల్త్ వర్సిటీ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం బ్యాడ్మింటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా విభాగం కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తులు గురువారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన యూనివర్సిటీ అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన బి.వెంకటతిమ్మరాజు (జీఎస్ఎల్ మెడికల్‌కాలేజీ, రాజమండ్రి), షేక్ సులేమాన్ (జీఎస్ఎల్ మెడికల్‌కాలేజీ, రాజమండ్రి), జె.ఉదిత్ రాయల్ (జీఎస్ఎల్ మెడికల్‌కాలేజీ, రాజమండ్రి), డి.సచిన్‌వినయ్ (జీఎస్ఎల్ మెడికల్‌కాలేజీ, రాజమండ్రి), వి.చరణ్ (డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, చినఅవుటపల్లి), కె.జయసూర్యచౌదరి(డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, చినఅవుటపల్లి), కె.దినేష్ (సెయింట్ జోసఫ్ కాలేజీ ఆఫ్ నర్సింగ్, ఏలూరు)ను యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు బెంగళూరులోని జైన్ యూనివర్సిటీలో ఈ నెల 27 నుంచి జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. జట్టుకు కోచ్, మేనేజర్‌గా కె.నాగరాజు వ్యవహరిస్తారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరావు అభినందించారు.



డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం బ్యాడ్మింటన్ పురుషుల జట్టు

హోరాహోరీగా స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల ఉమ్మడి కృష్ణాజిల్లా జట్ల ఎంపిక పోటీలు గురువారం హోరాహోరీగా జరిగాయి. టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, జూడో, క్రికెట్, వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో, ఫెన్సింగ్ పోటీలు కృష్ణాజిల్లా గన్నవరంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగాయి. స్టేడియంలో జరిగిన పోటీలను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్ పరిశీలించారు. ఈ పోటీలకు 185 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారని స్కూల్ గేమ్స్అండర్-19 జిల్లా కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఫిజికల్ డైరక్టర్‌లు, కోచ్‌ల పర్యవేక్షణలో ఆయా క్రీడాంశాలకు సంబంధించిన జిల్లా జట్లను ఎంపిక చేశామన్నారు.



ఫెన్సింగ్ జట్ల ఎంపిక పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

పల్నాటి వీర వైభవం

రణక్షేత్రంలో ఉప్పొంగిన ఉత్సాహం ● వైభవంగా వీరారాధనోత్సవాలు ● కొణతములతో వీరంగమాడిన యోధులు

పల్నాటి రణక్షేత్రం కారంపూడి కత్తి గట్టి కదంతొక్కిందా.. వీరావేశంతో నాగులేరు ఉవ్వెత్తున ఉప్పొంగిందా.. బ్రహ్మనాయుడి ఉగ్రనృసింహకుంతం సమరనాదం మోగిస్తూ ముందుకురికిందా.. పల్నాటి పౌరుషాగ్నిని రగిలించిందా.. అన్నట్టు పోరాటాల పురిటిగడ్డ పల్నాడు గర్జించింది. వీరారాధనోత్సవాలతో ప్రతిమదీ పులకించింది. వీరుల కొణతములతో వీరంగమాడింది.



పల్నాటి వీరుల ఆయుధాలతో చెన్నకేశవుని చెంతకు బయలు దేరిని వీరాచారవంతులు

కారంపూడి: పల్నాటి వీరారాధన ఉత్సవాల రెండో రోజు రాయబారం ఘట్టం వైభవంగా జరిగింది. వీరాచారవంతులు వీరుల కొణతములతో కదంతొక్కారు. ఎదురు రొమ్ములపై బాదుకుంటూ కత్తిసాము చేశారు. వీరుల గుడిలో కొలువు దీరిన ఆయుధాలకు పూజలు చేశారు. రెండుగంటల పాటు కత్తుల సేవ చేశారు. అనంతరం గ్రామోత్సవానికి బయలుదేరారు. వీరుల కొందరు వీరావేశంతో ఊగిపోతుంటే బ్రహ్మనాయుడు ఆయుధం నృసింహకుంతం వారిపై వాలి ఓదార్చే ఘట్టం అబ్బురపరిచింది. అనంతరం చెన్నకేశవస్వామి ఆలయం బయట, బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద వీర్ల అంకాలమ్మ తల్లి ఆలయంలో వీరాచారవంతులు కత్తి సేవ చేశారు. చిన్న పిల్లల నుంచి 60 ఏళ్ల వృద్ధుల ఉగ్రరూపులై ఉత్సవంలో పాలుపంచుకున్నారు.

చెన్నకేశవుని దీవెనలు పొంది

చెన్నకేశవస్వామి, అంకాలమ్మ చెంతకు ఒక్కో ఆచారవంతుడు ఆయుధంతో వెళ్లి వారి దీవెనలు పొందారు. గంటలు గణగణ మోగిస్తూ జై చెన్నకేశవ అంటూ నినదించారు. గోవింద నామస్మరణలు చేశారు. అనంతరం పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ ఇంటి వద్దకు చేరుకుని అక్కడ కొద్ది సేపు కత్తి సేవ చేశారు. రణక్షేత్ర వీధులు సంప్రదాయ డోలు, వీరు జోళ్ల వాయిద్యాలు సన్నాయి మేళాలతో మార్మోగింది. ఆయుధాలతో వీరులు చేసిన గ్రామోత్సవం ఆద్యంతం నాటి పోరాటాన్ని కళ్లకుకట్టింది. వీరుల గుడి నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా చెన్నకేశవస్వామి, అంకాలమ్మ ఆలయాలకు చేరుకుని కోట బురుజు మీదుగా పీఠాధిపతి ఇంటి వరకు, అక్కడి నుంచి మళ్లీ వీరుల గుడి వరకు గ్రామోత్సవం కొనసాగింది. వీరుల ఆయుధాలకు కారంపూడి ప్రజలు నీరాజనాలు పలికారు. వారుపోసి కొబ్బరి కాయలు కొట్టి ఆశీస్సులు పొందారు.



కత్తి సేవలో వృద్ధుడి విన్యాసం



నాగులేరు గంగధారిలో ఆయుధానికి ఆవు నెయ్యితో అభిషేకిస్తున్న వీరాచారవంతులు

ఆయుధాలకు పంచామృతాభిషేకాలు

పల్నాటి వీరాచారవంతులు పల్నాటి రణక్షేత్రాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. అందుకే వారు తొలుత తలనీలాలు సమర్పించి నాగులేరులో స్నానం చేశారు. నాగులేరు గంగధారి మడుగులో ఆయుధాలను శుభ్రం చేసుకున్నారు. కొందరు పంచామృతాలతో వీరుల ఆయుధాలను నాగులేరులో అభిషేకించడం విశేషం. నూతన వస్త్రాలతో పూజ కట్టుకున్నారు. వీరంతా ఒకేసారి ఆయుధాలను వీరుల గుడిలో ఉంచి పొంగళ్లు చేసుకుని వీర్ల అంకాలమ్మ, చెన్నకేశవస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. గురువారం తెల్లవారు జాము వరకు కూడా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరాచారవంతులు వస్తూనే ఉన్నారు. ఇంకా కొందరు నిధి మీదకు వస్తూనే ఉన్నారు.

రాయబారం కథాగానం

రెండో రోజు రాయబారం చారిత్రక ఘట్టం నేపథ్యంలో వీరుల గుడిలో రాత్రి అలరాజు రాయబారం కథాగానాన్ని వీరవిద్యావంతులు గానం చేశారు. వేదనాభరితమైన ఈ ఘట్టం గుండెలను పిండేసింది.

నేడు చాపకూడు

పల్నాటి వీరారాధనోత్సవాలలో మూడో రోజు శుక్రవారం మందపోరు ఘట్టం జరగనుంది. ఈ రోజు బ్రహ్మనాయుడు చాపకూడు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితోపాటు ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. సుమారు పది వేల మంది సహపంక్తి భోజనాలు చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ చేయూతతో ఈ కార్యక్రమం జరుగుతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ

'శరత్‌చంద్ర' సివిల్స్ మెటీరియల్ ఆవిష్కరించిన మంత్రి బొత్స

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భవిష్యత్‌లో పోటీ పరీక్షలతోపాటు సివిల్స్‌లో కూడా రాణించే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించేందుకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సివిల్స్‌లో రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలని, ఆర్థికంగా వెనుకబడిన వారికి అందుబాటులో సివిల్స్ కోచింగ్ ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా కావాల్సిన మార్పులు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడగలుగుతున్నారని తెలిపారు. సబ్జెక్ట్‌తోపాటు అన్ని రంగాల్లో పట్టు సాధించే విధంగా మార్పులు చేశామన్నారు. సివిల్స్ పరీక్షలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా శరత్‌చంద్ర అకాడమీ మెటీరియల్‌ను రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ చంద్ర పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, శరత్‌చంద్ర

ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలు జననం



నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు బిడ్డలకు జన్మనిచ్చింది. షేక్ అమీనా అనే మహిళ బుధవారం రాత్రి పురిటినొప్పులతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. గురువారం ఆమె ఇద్దరు మగ, ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

• సక్సెస్ స్టోరీ

'నరజాతి చరిత్ర సమస్తం - రణరక్త ప్రవాహ సిక్తం' అంటూ నిట్టూర్పుకే పరిమితం కాలేదు ఈ యంగ్ ఆర్టిస్ట్. చరిత్రలోని రణరంగాలను కాగడా పెట్టి వెదికాడు. సంక్లిష్టమైన చారిత్రక సందర్భాలను తన చిత్రాల్లోకి తర్జుమా చేశాడు సంకేత్ జాడియ....


సంకేత్

సంకేత చిత్రం

సంకేత్ జాడియ తల్లి బొమ్మలు గీసేది. ఆమెకు ఆ విద్య ఎవరు నేర్పించారో తెలియదుగానీ 'అద్భుతం' అనిపించేలా గీసేది. అలా బొమ్మలపై చిన్నప్పటి నుంచే సంకేత్‌కు అభిమానం ఏర్పడింది. అమ్మ చనిపోయింది. అయితే సంకేత్ బొమ్మలు వేస్తున్నప్పుడు ఆమె లేని లోటు కనిపించదు. పక్కన కూర్చొని సలహాలు చెబుతున్నట్లుగానే ఉంటుంది.

అందుకే తనకు బొమ్మలు వేయడం అంటే ఇష్టం. అమ్మ తనతో పాటు ఉంటుంది కదా!

'పెద్దయ్యాక ఆర్టిస్ట్ కావాలి' అని చిన్నప్పుడే బలంగా అనుకున్నాడు సంకేత్.

పెద్దయ్యాక...కుమారుడి ఛాయిస్ ఆఫ్ కెరీర్ తండ్రికి నచ్చలేదు. అలా అని అడ్డుకోలేదు. ఒక ఆర్టిస్ట్ సక్సెస్‌ను ఏ ప్రమాణాలతో చూడాలనే విషయంలో గందరగోళ పడే ఎంతో మందిలో అతను కూడా ఒకరు.

సూరత్‌లోని 'సౌత్ గుజరాత్ యూనివర్సిటీ'లో ఫైన్ ఆర్ట్స్ చదువుకున్నాడు సంకేత్. దిల్లీ అంబేడ్కర్ యూనివర్శిటీలో విజువల్ ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన రోజుల్లో ఒక సంచలన ఘటన జరిగింది. ఫ్రెంచ్ సెటైరికల్ న్యూస్‌పేపర్ 'చార్లీ హెబ్డో'పై దాడి జరిగింది. పన్నెండు మందిని చంపేశారు. ఇది తనను బాగా కదిలించింది.

'ఎందుకు ఇలా?' అని తీవ్రంగా ఆలోచించేలా చేసింది.

ఆర్టిస్టులకు ఉన్న అదృష్టం ఏమిటంటే గుండె బరువును తమ సృజనాత్మక రూపాల ద్వారా దించుకోవచ్చు. సంకేత్ అదే చేశాడు.

'చరిత్ర అనేది కథల్లో కాదు చిత్రాల్లో కనిపించాలి' అనే ప్రసిద్ధ మాట తనకు ఇష్టం. అందుకే చిత్రం కోసం చరిత్రను ఇష్టపడ్డాడు.


సంకేత్ జాడియ

హింస మూలాల్లోకి వెళ్లాడు. స్వాతంత్ర్యానంతర భారత్‌లోని హింసాత్మకమైన చారిత్రక ఘటనలకు తన కుంచెతో రూపు ఇవ్వాలనుకున్నాడు.

నెరటీవ్స్, కౌంటర్ నెరటీవ్స్‌పై ఆసక్తి పెంచుకొని, చరిత్రకు సంబంధించిన సంక్లిష్టమైన సందర్భాలను చిత్రాల్లోకి ఎలా అనువాదం చేయాలనే విషయంలో రకరకాల కసరత్తులు చేసి సక్సెస్ అయ్యాడు. తనదైన నిర్మాణాన్ని సృష్టించుకున్నాడు.

ఖాళీ బుర్రతో చూస్తే సంకేత్ చిత్రాలు అర్థం కాకపోవచ్చు. సమాజ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలను నిశితంగా గమనించేవారికి మాత్రం అవి సులభంగా అర్థం అవుతాయి. లోతైన ఆలోచన చేసేలా చేస్తాయి.

'లోతైన భావాల సమ్మేళనం సంకేత్ చిత్రాలు. కనిపించని రాజకీయాలు కూడా అందులో కనిపిస్తాయి' అంటాడు ముంబైలోని ఛటర్జీ అండ్ లాల్ ఆర్ట్స్ గ్యాలరీ కో–ఫౌండర్ ఛటర్జీ.

ఏ ఫ్యూచర్ అండర్ కన్‌స్ట్రక్షన్, ది ఆర్ట్ డికేడ్, ఇండియన్ సమ్మర్ ఫెస్టివల్... మొదలైన గ్రూప్ షోలలో సంకేత్ చిత్రాలకు మంచి పేరు వచ్చింది. శిల్పాల రూపకల్పనలోనూ తనదైన ప్రతిభ చూపుతున్న సంకేత్ 'ఫోర్బ్స్ 30 అండర్ 30' జాబితాలో చోటు సంపాదించాడు.

ఒకప్పుడు జీవిక కోసం గ్రాఫిక్ డిజైనర్, ఆర్ట్ టీచర్‌గా పనిచేసిన సంకేత్‌కు ఇప్పుడు ఆర్టే జీవితం. ఆనందం. సమస్తం.

యువర్స్

• టెక్..టాక్

ఇన్‌స్టాలో రిస్ట్రిక్టెడ్ ఫీచర్

ఫొటోషేరింగ్ యాప్ ఇన్‌స్టాగ్రామ్‌లో బ్లాకింగ్, మ్యూటింగ్, రిస్ట్రిక్టింగ్ అనే ప్రైవసీ ఫీచర్లు ఉన్నాయి. మొదటి రెండుతో పోల్చితే 'రిస్ట్రిక్టింగ్' కాస్త భిన్నం. రిస్ట్రిక్టింగ్ ఆప్షన్ కోసం...

1. స్క్రీన్ బాటమ్ రైట్ కార్నర్‌లోని చిన్న ప్రొఫైల్ పిక్చర్‌ను నొక్కాలి.
2. స్క్రీన్ టాప్ రైట్‌లోని హారిజంటల్ లైన్ మెనూను నొక్కాలి.
3. సెట్టింగ్స్ ట్యాబ్‌లోకి వెళ్లాలి.
4. ప్రైవసీ ఆప్షన్‌ను ట్యాప్ చేయాలి.
5. కనెక్షన్ ట్యాబ్‌లో 'రిస్ట్రిక్టెడ్ ఎకౌంట్స్' ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి.
6. 'కంటిన్యూ' బటన్ నొక్కాలి.

వన్‌ప్లస్ నార్డ్ ఎన్ 300 5జీ



- డిస్‌ప్లే: 6.56 అంగుళాలు
- ఫ్రంట్ కెమెరా: 16 ఎంపీ
- మెమోరీ: 64జీబి
- ఇమేజ్ రిజల్యూషన్: 4128×3096 పిక్సెల్స్
- స్క్రీన్ రిజల్యూషన్: 1080×2400 పిక్సెల్స్
- రిఫ్రెష్ రేట్: 90హెచ్‌జడ్
- స్క్రీన్ ప్రొటెక్షన్: కార్నింగ్ గొరిల్లా
- ఇంటర్నల్ మెమోరీ: 128జీబి
- బ్యాటరీ: 5000 ఎంఏహెచ్
- వోఎస్: ఆండ్రాయిడ్ 12

యూట్యూబ్‌లో...

- యూజర్–క్రియేటింగ్ వీడియోలకు మంచి ఆదరణ ఉందనే విషయం తెలిసిందే. ఈ వీడియోలు ఆకట్టుకోవాలంటే 'మ్యూజిక్' ఉండాల్సిందే. అయితే కాపీ రైట్ చట్టాలు మ్యూజిక్ లవర్స్ కాళ్లకు బంధనాలు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ 'షార్ట్ టర్మ్' వీడియో క్రియేటర్స్ కోసం ఒక నిమిషం నిడివి ఉన్న కాపీ రైటెడ్ మ్యూజిక్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తుంది.
- **యూట్యూబ్ మ్యూజిక్ (ఆండ్రాయిడ్)లో స్లీప్ టైమర్ సెట్ చేసుకోవడానికి...**

1. గూగుల్ ప్లే నుంచి స్లీప్ టైమర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. బార్‌ను డ్రాగ్ చేసి, టైమర్ దగ్గర మ్యూజిక్ షట్ఆఫ్ టైమ్ సెట్ చేసుకోవాలి.
3. 'స్టార్ట్ అండ్ ప్లేయర్'ను ట్యాప్ చేసి పాప్‌అప్ బాక్స్ నుంచి యూట్యూబ్ మ్యూజిక్ సెలెక్ట్ చేసుకోవాలి.

వాట్సాప్‌లో స్క్రీన్‌లాక్ ఫీచర్



వాట్సాప్ డెస్క్‌టాప్ వెర్షన్‌తో వచ్చిన సమస్య ఏమిటంటే, వేరేవాళ్లు కూడా మన వాట్సాప్ యాప్‌తో యాక్సెస్ కావచ్చు. దీనివల్ల ప్రైవసీ లేకుండా పోవడంతో పాటు అదనపు సమస్యలు ఎదురు కావచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'స్క్రీన్ లాక్' అనే కొత్త ఫీచర్‌ను వాట్సాప్ తీసుకురానుంది. దీంతో మన ప్రైవసీని కాపాడుకోవచ్చు. తాజా ఫీచర్ వల్ల....వాట్సాప్ యాప్ ఓపెన్ చేసిన ప్రతిసారీ పాస్‌వర్డ్ అడుగుతుంది.

• గేమింగ్



దమ్మున్న వాళ్లకు దండాలయా...

ఫస్ట్ పర్సన్ షూటర్‌గేమ్ 'ఇవిల్ వెస్ట్' ఇటీవలే విడుదలైంది. శక్తిమంతమైన వ్యాంపైర్ హంటర్ అగ్నిరెక్కలతో ఉంటాడు. సిక్స్–షాట్ పిస్టల్‌లాంటి ఎన్నో బలమైన ఆయుధాలు అతడి దగ్గర కనిపిస్తాయి. అలాంటి వ్యక్తిని ప్లేయర్స్ కంట్రోల్ చేయాల్సి ఉంటుంది. దీంతో పాటు 'బాస్ క్యారెక్టర్స్' అనే పవర్‌ఫుల్ ఎనిమీస్ నుంచి ప్లేయర్స్‌కు తరచుగా ప్రమాదాలు ఎదురవుతుంటాయి. ఈ కౌబాయ్స్ వర్సెస్ వ్యాంపైర్స్ యాక్షన్‌గేమ్ స్టోరేజ్ డ్రైవ్‌లో ఎక్కువ స్పేస్ తీసుకోదు. పర్ఫర్‌మెన్స్ మోడ్ ప్రత్యేక ఆకర్షణ.

మోడ్స్: సింగిల్ ప్లేయర్ మల్టీప్లేయర్; **ప్లాట్‌ఫామ్:** పీఎస్5, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్ , పీఎస్4, ఎక్స్‌బాక్స్ వన్, పీసి

• మ్యూజిక్ వరల్డ్

ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్-2022

ప్రతిష్ఠాత్మకమైన అమెరికన్ మ్యూజిక్ అవార్డ్ 'ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్'ను సొంతం చేసుకుంది టేలర్ స్విఫ్ట్. పద్నాలుగు సంవత్సరాల వయసులోనే సింగర్, సాంగ్‌రైటర్‌గా సంగీతప్రపంచంలోకి ప్రవేశించిన టేలర్ ఆ తరువాత నటి, నిర్మాత, దర్శకురాలు, వ్యాపారవేత్తగా మంచి పేరు తెచ్చుకుంది. కంట్రీ పాప్ ఆధారంగా చేసిన 'ఫీయర్‌లెస్' 'స్పీక్ నౌ' ఆల్బమ్స్ శ్రోతలను ఆకట్టుకున్నాయి. టేలర్ మెలోడీలకు సంబంధించిన మూలాలు పాప్ మ్యూజిక్‌లో కనిపిస్తాయి.

'రెప్యుటేషన్' 'లవర్' మొదలైన పాటలతో రైటర్‌గా తన ప్రత్యేకత చాటుకున్న టేలర్‌కు, సింగర్‌గా కంటే రచయిత్రిగా లభించే గుర్తింపు అంటేనే ఎక్కువ ఇష్టం.



'నా పాటను ప్రపంచానికి పరిచయం చేయడానికి నా గొంతు అనేది ఒక వాహిక మాత్రమే' అంటోంది టేలర్. టేలర్ పాటలన్నీ ఆమె జీవితానుభవాల నుంచే రూపుదిద్దుకున్నాయి. ఈ సంవత్సరం విడుదలై ప్రాచుర్యం పొందిన 'మిడ్‌నైట్' తన నిద్రలేని రాత్రులలో నుంచి పుట్టిందే. ఈ పాటలో నిద్రలేమి, ఆందోళన, అభద్రతతో పాటు ఆత్మవిశ్లేషణ కూడా ఉంటుంది. ఈ ఆల్బమ్‌లోని 'యాంటీ హీరో' సాంగ్ బిల్‌బోర్డ్ టాప్‌లిస్ట్‌లో మొదటిస్థానంలో నిలిచింది. 'ఐయామ్ ది ప్రాబ్లమ్. ఇట్స్ మీ' అని ఈ పాటలో టేలర్ పదేపదే అంటుందిగానీ ఆమె పాటలను ఏ ప్రాబ్లమ్ లేకుండా హాయిహాయిగా పాడుకోవచ్చు.

సినిమా

లవ్ యూ నాన్నా.. మై సూపర్ స్టార్

సూపర్‌స్టార్ కృష్ణ ఈ నెల 15న గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నింపింది. తన తండ్రి దూర మయ్యాక హీరో మహేశ్‌బాబు ట్విట్టర్ వేదికగా తొలిసారి ఓ భావోద్వేగ ప్రకటన విడుదల చేశారు. దాని సారాంశం ఇలా..

''మీ జీవితం ఒక వేడుకలా సాగింది. మీ నిష్క్రమణ అంతకన్నా వేడుకగా జరుగుతోంది. అదే మీ గొప్పతనం. మీరు మీ జీవితాన్ని నిర్భయంగా గడిపారు. డేరింగ్ అండ్ డాషింగ్ స్వభావం మీది. నా స్ఫూర్తి, నా ధైర్యం నేను చూసినదంతా అలా వెళ్లిపోయాయి. కానీ విచిత్రంగా నాకు ఇంతకు ముందెన్నడూ లేని ఓ బలం వచ్చినట్లుగా భావిస్తున్నాను. ఇప్పుడు నాకెలాంటి భయం లేదు.. మీ వెలుగు నాలో ఎప్పటికీ ప్రకాశిస్తుంది. మీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాను. మిమ్మల్ని మరింత గర్వపడేలా చేస్తాను. లవ్ యూ నాన్నా.. మై సూపర్ స్టార్'' అని పేర్కొన్నారు మహేశ్‌బాబు.


• కృష్ణ, మహేశ్‌బాబు

వదంతులను నమ్మొద్దు

మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో సమంత బాధపడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఇందుకు సంబంధించిన చికిత్స తీసుకుంటున్నారు. కాగా హఠాత్తుగా సమంత ఆరోగ్యం క్షీణించిందని, దీంతో ఆమెను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చేర్పించారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ వార్తలను సమంత సిబ్బంది ఖండించారు. వదంతులను నమ్మొద్దని, ప్రస్తుతం సమంత ఆరోగ్యం నిలకడానే ఉందని, ఆమె ఇంట్లోనే ఉన్నారని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమంత సిబ్బంది పేర్కొన్నారు. ప్రస్తుతం సమంత 'ఖుషీ' సినిమా చేస్తున్నారు. విజయ్ దేవరకొండ, సమంత జంటగా రూపొందుతున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ వచ్చే నెల మొదటివారంలో ఆరంభం కానుంది. ఈ షూటింగ్‌లో సమంత పాల్గొననున్నారు.


• సమంత

కమల్‌కి స్వల్ప అస్వస్థత

కమల్‌హాసన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో బుధవారం చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరారు. కాగా కమల్‌హాసన్ ఆరోగ్యంపై గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్‌ను రిలీజ్ చేశాయి. స్వల్ప జ్వరం, దగ్గు, జలుబుతో కమల్‌హాసన్ బుధవారం ఆస్పత్రిలో చేరారని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఒకట్రెండు రోజుల్లో డిశ్చార్జ్ కావొచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఇక బుధవారం ఉదయం కమల్ హైదరాబాద్‌లో ప్రముఖ దర్శకులు కె. విశ్వనాథ్‌ను కలిసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన చెన్నై వెళ్లారు.



ఆ నమ్మకం ఉంది

- 'అల్లరి' నరేశ్


• ఏఆర్ మోహన్, 'అల్లరి' నరేశ్, ఆనంది, రాజేష్ దండా

''మన చుట్టుపక్కల జరిగే కథే 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. ఓ నిజాయితీ సినిమా. కొత్తదనాన్ని కోరుకుంటున్న ప్రేక్షకులు కొత్త ప్రయత్నంగా మేం చేసిన 'మారేడుమిల్లి ప్రజానీకం' సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది'' అని 'అల్లరి' నరేశ్ అన్నారు. 'అల్లరి' నరేశ్ హీరోగా ఏఆర్ మోహన్ దర్శకత్వంలో జీ స్టూడియోస్‌తో కలిసి రాజేష్ దండా నిర్మించిన చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. ఈ చిత్రంలో ఆనంది హీరోయిన్. ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకర్ల సమావేశంలో 'అల్లరి' నరేశ్ మాట్లాడుతూ – ''నాంది' సినిమాతో నిర్మాత సతీష్‌గారికి ఎంత మంచి పేరు వచ్చిందో 'ఇట్లు మారేడు...'తో రాజేష్‌గారికి అంత మంచి పేరు వస్తుంది. సినిమా చూసిన తర్వాత మాటల రచయిత అబ్బూరి రవి, సంగీత దర్శకుడు శ్రీ చరణ్ గురించి గొప్పగా చెప్పుకుంటారు. చివరి 20 నిమిషాలు సినిమా ఇంకా అద్భుతంగా ఉంటుంది'' అని అన్నారు. ''వినోదం, హాస్యం, యాక్షన్ ఇలా అన్ని అంశాలు ఉన్న ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు ఏఆర్ మోహన్. ''స్వామి రారా'తో డిస్ట్రిబ్యూటర్‌గా ఇండస్ట్రీకి వచ్చాను. దాదాపు 75 సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేశాను. నిర్మాతగా ఇది నా తొలి చిత్రం అయినప్పటికీ ఒత్తిడి అనిపించలేదు'' అన్నారు రాజేష్. ''ఈ సినిమాలో నేను రాసినవి మాటలు కాదు.. ఆ పాత్రల తాలూకు భావాలు. అలాగే ఈ సినిమాకు ఓ లిరిసిస్టులా ఓ పాట రాసి, సింగర్‌గా పాడటం సంతోషంగా ఉంది'' అన్నారు రచయిత అబ్బూరి రవి.

> ఓ బాధ్యతగల పౌరుడిగా ఎన్నికలప్పుడు నా ఓటు హక్కును వినియోగించుకుంటున్నాను. సకాలంలో పన్నులు చెల్లిస్తున్నాను. ఇక రాజకీయలపై నాకు అంతగా ఆసక్తిలేదు. నాది చాలా సున్నితమైన మనసు. నాలాంటి వారు రాజకీయాలకు పనికి రారు. భవిష్యత్‌లో దర్శకుడిని అవుతాను కానీ పొలిటీషియన్‌ని కాను.
> – 'అల్లరి' నరేశ్

జయప్రదకు ఎన్టీఆర్ చలనచిత్ర పురస్కారం



ప్రముఖ నటి జయప్రదని ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారం వరించింది. హీరో బాలకృష్ణ గౌరవ అధ్యక్షతన, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో తెనాలిలో ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27 సాయంత్రం నాజర్‌పేట ఎన్వీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రచయిత సాయి మాధవ్ బుర్రా సభా నిర్వహణలో ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కార మహోత్సవ సభ జరగనుంది. ఈ వేడుకలో జయప్రదకు ఎన్టీఆర్ శతాబ్ది చలనచిత్ర పురస్కారాన్ని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ అందించనున్నారు. అలాగే ఈ నెల 28న 'అడవి రాముడు' సినిమాను ప్రదర్శించనున్నారు. జయప్రద, రామకృష్ణ, దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి ప్రేక్షకులతో కలిసి ఈ సినిమాను వీక్షించనున్నారు.

ఫిబ్రవరిలో ధమ్కీ


• విశ్వక్ సేన్

విశ్వక్ సేన్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన 'దాస్ కా ధమ్కీ' సినిమా విడుదల తేదీ ఫిక్స్ అయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. వన్మయీ క్రియేషన్స్, విశ్వక్ సేన్ సినిమాస్‌పై కరాటే రాజు నిర్మించిన ఈ చిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ''యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన రొమాంటిక్ కామెడీ చిత్రం ఇది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ కె. బాబు, సంగీతం: లియోన్ జేమ్స్.

చక్కని చిలక...

విష్ణు విశాల్, ఐశ్వర్యా లక్ష్మీ జంటగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో రూపొందిన స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'. హీరో రవితేజ, విష్ణు విశాల్ నిర్మించిన ఈ సినిమా డిసెంబరు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా నుంచి 'చల్ చక్కని చిలక.. చిరునవ్వుల చక్కెర గుళిక..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను విడుదల చేశారు. సంగీతదర్శకుడు జస్టిన్ ప్రభాకరన్ స్వరపరచిన ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించగా హేమచంద్ర పాడారు.


• ఐశ్వర్యా లక్ష్మి, విష్ణు విశాల్

వైవిధ్యమైన రణస్థలి


• పరశురాం, సూరెడ్డి విష్ణు

''రణస్థలి' టీజర్, ట్రైలర్ చూస్తుంటే 'ఇంద్ర' సినిమా గుర్తుకు వస్తోంది. ఇందులోని కొన్ని సీన్స్ చూసిన తర్వాత సినిమా హిట్ అవుతుందనే నమ్మకం కలిగింది'' అని నిర్మాత సి. అశ్వినీదత్ అన్నారు. ధర్మ, అమ్ము అభిరామి, చాందినీ రావు హీరో హీరోయిన్లుగా పరశురాం శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రణస్థలి'. సూరెడ్డి విష్ణు సమర్పణలో అనుపమ సూరెడ్డి నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్‌పై ఈ సినిమా ఈ నెల 26న విడుదలవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో అశ్వినీదత్ మాట్లాడుతూ– ''విజయా పిక్చర్స్‌ని సక్సెస్‌ఫుల్‌గా 50 ఏళ్ల నడిపిన వెంకటరత్నంగారి అబ్బాయి విష్ణు సినిమా రంగంలోకి రావడం సంతోషంగా ఉంది'' అన్నారు. ''ఈ సినిమాలో నటీనటులు కొత్తవారే అయినా అద్భుతంగా నటించారు'' అన్నారు సూరెడ్డి విష్ణు, సహనిర్మాత లక్ష్మీజ్యోతి శ్రీనివాస్. ''పూరి జగన్నాథ్‌గారు నా గురువు. రొటీన్‌గా వచ్చే కథలకు భిన్నంగా మా సినిమా ఉంటుంది'' అన్నారు పరశురాం శ్రీనివాస్. ఈ వేడుకలో హీరోలు ఆకాష్ పూరి, నందు, గౌతమ్, నటుడు సమ్మెట గాంధీ, కెమెరామేన్ బాలాజీ, చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: కేశవ్ కిరణ్.

ఈ కథలో ఫిలాసఫీ ఉంది

- శివ


• సంజన, శివ

శివ కంఠమనేని, సంజన గల్రాని, ప్రియా హెగ్డే, చాణక్య ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మణి శంకర్'. కేఎస్ శంకర్‌రావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎం. ఫణిభూషణ్ నిర్మించారు. ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలతో పాటు కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించారు జీవీకే (జి. వెంకట్ కృష్ణన్). ఈ సినిమా వచ్చే ఏడాది జనవరిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం విలేకర్ల సమావేశంలో శివ కంఠమనేని మాట్లాడుతూ– ''ఓ ఘటన చుట్టూ ఈ సినిమా తిరుగుతుంది. ఇందులో ఫిలాసఫీ కూడా ఉంది. ఇళయరాజాగారి దగ్గర చేసిన ఎం.ఎల్ రాజా మా చిత్రానికి మంచి మ్యూజిక్ ఇచ్చారు'' అన్నారు. ''ఈ కథలో హీరోలు, విలన్లు అంటూ ఎవరూ ఉండరు. సంజనగారి క్యారెక్టర్‌లో విభిన్న కోణాలు ఉన్నాయి'' అన్నారు జి. వెంకట్ కృష్ణన్. ''ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది'' అన్నారు సంజన.

అమెరికా యువతి ప్రేమలో పడితే...


• కిషోర్, అంకిత

కిషోర్ తేజ హీరోగా అంకిత మూలేర్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం 'హీరో ఆఫ్ ఇండియా'. ఆకుల రాఘవ దర్శకత్వంలో తుమ్మల సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ''అమెరికా ప్రెసిడెంట్ కూతురు ఇండియా వచ్చినప్పుడు ఓ తెలుగు యువకుడి ప్రేమలో ఆమె పడితే? అనే కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం'' అన్నారు ఆకుల రాఘవ.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	762	62,273
నిఫ్టీ ▲	217	18,484

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు బుధవారం ముగింపు)			
నాస్‌డాక్	11,285	▲	111
డోజోన్స్	34,194	▲	97
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,467	▲	2
డాక్స్	14,540	▲	112
షాంఘై	3,089	▼	8
నికాయ్	28,383	▲	267

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత)	52,713 ▲	295
బంగారం (99.5 స్వచ్ఛత)	52,502 ▲	294
వెండి (కిలో)	62,266 ▲	566

వోల్వో కార్ల ధరలు ప్రియం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: లగ్జరీ కార్ల తయారీ సంస్థ వోల్వో కార్ ఇండియా మూడు మోడళ్ల ధరలను పెంచుతోంది. వీటిలో ఎక్స్‌సీ90, ఎక్స్‌సీ60, ఎక్స్‌సీ40 ఉన్నాయి. మోడల్‌నుబట్టి ధర 1.8 శాతం అధికం కానుంది. సవరించిన ధరలు నవంబర్ 25 నుంచి అమలులోకి రానున్నాయని కంపెనీ గురువారం తెలిపింది. ఎస్90 పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్, ఎక్స్‌సీ40 పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు. అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం పెరగడం తాజా నిర్ణయానికి కారణమని వెల్లడించింది.

ఘనంగా భీమ జ్యువెల్స్ మెగా బంపర్ డ్రా కార్యక్రమం


హైదరాబాద్: భీమ జ్యువెల్స్ 98వ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన బంపర్ లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేసింది. సోమాజీగూడకు చెందిన ఎ.రామసుబ్బమ్మ, విపుల్ సిట్రోయెన్ కార్లను గెలుచుకున్నారు. భీమ సూపర్ సర్‌ప్రైజ్‌లో భాగంగా కస్టమర్లకు బంగారం, వెండి, వజ్రాల కొనుగోలుపై భారీ తగ్గింపు ఇచ్చింది. బంగారం, వెండి నాణేలతో పాటు ఇతర



బహుమతులు కూడా అందజేసింది. ప్రతి దుకాణానికి సిట్రోయెన్ కారు ఇచ్చింది. ఈవెంట్‌లో లక్కీ విజేతలను ప్రకటించడం మరపురాని అనుభవమని కంపెనీ రీజినల్ బిజినెస్ హెడ్ రఘురామ్ రావు తెలిపారు. వ్యాపారవేత్త షేక్ అబ్దుల్ వాజీద్, బిల్డర్ కనకరాజు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భీమ జ్యువెల్స్ ఈ ఏడాది అక్టోబర్ 14 నుంచి నవంబర్ 13 వరకు నెలరోజుల పాటు ఘనంగా వార్షికోత్సవాలను నిర్వహించింది.

టాటా చేతికి బిస్లెరీ..!

- నీటి వ్యాపార విక్రయానికి రమేశ్ చౌహాన్ చర్చలు
- వారసులకు వ్యాపారంపై ఆసక్తి లేకపోవడమే కారణం
- డీల్ పరిమాణం రూ.7,000 కోట్లు?



న్యూఢిల్లీ: సుమారు 3 దశాబ్దాల క్రితం థమ్స్ అప్, గోల్డ్ స్పాట్ తదితర సాఫ్ట్‌డ్రింక్ బ్రాండ్లను కోకా–కోలాకు విక్రయించిన రమేశ్ చౌహాన్ తాజాగా తమ ప్యాకేజ్డ్ నీటి వ్యాపార సంస్థ బిస్లెరీ ఇంటర్నేషనల్‌ను అమ్మకానికి ఉంచారు. ఇందుకోసం టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ (టీసీపీఎల్) సహా పలు కంపెనీలతో చర్చలు జరుపుతున్నారు. ఈ డీల్ విలువ రూ. 7,000 కోట్లుగా ఉంటుందని అంచనా. అయితే, టాటాలకే విక్రయిస్తున్నారని, రూ. 7,000 కోట్లకు ఒప్పందం కూడా కుదిరిందంటూ వచ్చిన వార్తలను చౌహాన్ తోసిపుచ్చారు. ప్రస్తుతం టాటా సహా వివిధ సంస్థలతో చర్చలు మాత్రమే జరుగుతున్నాయని వివరించారు. వయస్సు మీద పడటం, అనారోగ్యం, వారసురాలైన కుమార్తె జయంతికి వ్యాపార నిర్వహణపై అంతగా ఆసక్తి లేకపోవడం, సంస్థ నిర్వహణను ఎవరో ఒకరికి అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో విక్రయ నిర్ణయం తీసుకున్నట్లు చౌహాన్ (82) తెలిపారు. 'ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇంతకు మించి ఈ సమయంలో ఇతర వివరాలేమీ వెల్లడించలేము' అని బిస్లెరీ ఇంటర్నేషనల్ ఒక ప్రకటనలో తెలిపింది.

అగ్రస్థానానికి టాటా ..

వ్యాపార వృద్ధి, విస్తరణ ప్రణాళికల్లో భాగంగా బిస్లెరీ ఇంటర్నేషనల్‌తో చర్చలు జరుపుతున్నట్లు టీసీపీఎల్ వెల్లడించింది. ఎఫ్‌ఎంసీజీ పరిశ్రమలో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవడంపై కంపెనీ ఇటీవల మరింతగా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా కొన్ని సంస్థలను కొనుగోలు కూడా చేసింది. హిమాలయన్ బ్రాండ్ పేరిట టీసీపీఎల్ ఇప్పటికే బాటిల్డ్ వాటర్ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తోంది. అలాగే టాటా కాపర్ ప్లస్ వాటర్, టాటా గ్లూకో వంటి ఉత్పత్తులను విక్రయిస్తోంది. ఒకవేళ బిస్లెరీ డీల్ గానీ పూర్తయితే .. వేగంగా వృద్ధి చెందుతున్న బాటిల్డ్ వాటర్ విభాగంలో టీసీపీఎల్ అగ్రస్థానానికి ఎదిగేందుకు తోడ్పడనుంది.

బిలియన్ డాలర్ బ్రాండ్లుగా థమ్స్ అప్, మాజా

చౌహాన్ కుటుంబం 1993లో తమ సాఫ్ట్ డ్రింక్స్ వ్యాపారాన్ని అమెరికా శీతల పానీయాల దిగ్గజం కోకా–కోలా కంపెనీకి విక్రయించింది. థమ్స్ అప్, గోల్డ్ స్పాట్, సిట్రా, మాజా, లిమ్కా వంటి బ్రాండ్లను బదలాయించింది. వీటిల్లో థమ్స్ అప్ ఇటీవలే 1 బిలియన్ డాలర్ బ్రాండ్‌గా ఎదిగింది. 2024 నాటికి మాజా కూడా ఆ స్థాయికి ఎదుగుతుందని కోకా–కోలా అంచనా వేస్తోంది. సాఫ్ట్ డ్రింక్స్ వ్యాపారాన్ని విక్రయించిన చాలా కాలం తర్వాత 2016లో 'బిస్లెరీ పీవోపీ' ఉత్పత్తితో చౌహాన్ మళ్లీ ఆ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చినా తన మ్యాజిక్‌ను పునరావృతం చేయలేకపోయారు.

బిస్లెరీ కథ ఇదీ..

ఇటాలియన్ బ్రాండ్ అయిన బిస్లెరీ 1965లో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. 1969లో చౌహాన్ కుటుంబం దాన్ని కొనుగోలు చేసింది. ప్రస్తుతం బిస్లెరీకి భారత్‌తో పాటు పొరుగు దేశాల్లో 122 ప్లాంట్లు, 4,500 డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్, 5,000 పైగా ట్రక్కులు ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం టర్నోవరు రూ. 2,500 కోట్లు, లాభం రూ. 220 కోట్లుగా ఉంటుందని అంచనా. కోవిడ్ పూర్వం 2019–20లో రూ. 1,472 కోట్ల ఆదాయం, రూ. 100 కోట్ల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. చౌహాన్ కుమార్తె జయంతి ప్రస్తుతం కంపెనీలో వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. రిలయన్స్ రిటైల్, నెస్లే, డానోన్ తదితర సంస్థలు కూడా బిస్లెరీపై ఆసక్తి వ్యక్తం చేసినప్పటికీ టాటా గ్రూప్ వైపే చౌహాన్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. టాటాల విధానాలు ఆయనకు నచ్చడమే ఇందుకు కారణం. దాదాపు రెండేళ్ల నుంచి టాటాలతో చర్చలు జరుగుతుండగా కొద్ది నెలల క్రితం టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, టీసీపీఎల్ సీఈవో సునీల్ డిసౌజాతో భేటీ అయిన తర్వాత ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బిస్లెరీని విక్రయించిన తర్వాత పర్యావరణ, సామాజిక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని చౌహాన్ భావిస్తున్నారు.

సరికొత్త శిఖరాలకు సెన్సెక్స్

- జోష్‌నిచ్చిన ఫెడ్ మినిట్స్
- ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూలతలు
- కలిసొచ్చిన షార్ట్ కవరింగ్ కొనుగోళ్లు
- ఏడాది గరిష్టానికి నిఫ్టీ



ముంబై: ఐటీ, బ్యాంకింగ్, ఇంధన కంపెనీ షేర్లు రాణించడంతో స్టాక్ సూచీలు గురువారం సరికొత్త శిఖరాలపై ముగిశాయి. ఫెడ్‌రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయి. ప్రపంచ ఈక్విటీ మార్కెట్ల నుంచీ సానుకూలతలు అందాయి. ఎఫ్అండ్ఓ ఎక్స్‌పైరీ ముగింపు నేపథ్యంలో ట్రేడర్లు షార్ట్ కవరింగ్ కొనుగోళ్లకు మొగ్గుచూపారు. చైనాలో కోవిడ్ ప్రేరేపిత లాక్‌డౌన్‌తో డిమాండ్ తగ్గవచ్చనే అంచనాలతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు దిగివచ్చాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. ఈ సానుకూలాంశాలతో సెన్సెక్స్ 762 పాయింట్ల లాభంతో 62,273 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 217 పాయింట్లు బలపడి 18,484 వద్ద ముగిసింది. స్థాయిలు ఇరు సూచీలకు జీవితకాల ముగింపు స్థాయి. అలాగే వరుసగా మూడోరోజూ లాభాల ముగింపు కావడం విశేషం. కొన్నిరోజులుగా అమ్మకాల ఒత్తిడికి లోనవుతున్న చిన్న, మధ్య తరహా షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు అరశాతం లాభపడ్డాయి. కన్జూమర్ డ్యూరబుల్స్ షేర్లు మాత్రమే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.236 కోట్ల షేర్లను అమ్మారు. డాలర్ మారకంలో రూపాయి విలువ 30 పైసలు బలపడి 81.63 స్థాయి వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 762 పాయింట్లు ర్యాలీతో బీఎస్‌ఈలో రూ.2.46 లక్షల కోట్ల సంపద సృష్టి జరిగింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద భావించే బీఎస్‌ఈ కంపెనీల మొత్తం విలువ రూ.283.9 లక్షల కోట్లకు చేరింది

ఇంట్రాడేలో ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందుకున్న బెంచ్‌మార్క్ సూచీలు ఉదయం లాభంతో మొదలయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 902 పాయింట్లు దూసుకెళ్లి 62,412 వద్ద జీవితకాల గరిష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 263 పాయింట్లు బలపడి ఏడాది గరిష్టం 18,530 వద్ద నిలిచింది.

మార్కెట్లో మరిన్ని సంగతులు

- కీస్టోన్ రియల్టర్స్ షేరు లిస్టింగ్‌కు నామమాత్రపు స్పందన లభించింది. బీఎస్‌ఈలో ఇష్యూ ధర (రూ.541)తో పోలిస్తే రెండున్నర శాతం ప్రీమియంతో రూ.555 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్‌లో ఐదు శాతం ర్యాలీ చేసి రూ.568 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివరికి మూడుశాతం లాభంతో రూ.541 వద్ద స్థిరపడింది. ఎక్స్ఛేంజీలో మొత్తం 4.16 లక్షల షేర్లు చేతులు మారగా..., మార్కెట్ ముగిసే సరికి కంపెనీ విలువ రూ.6,352 కోట్లుగా నమోదైంది.
- అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ ద్వయం, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు 2% వరకు రాణించి సూచీలకు ర్యాలీకి దన్నుగా నిలిచాయి.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

25-11-2022	
విశాఖ	538–00
చిత్తూరు	568–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	537–00
విజయవాడ	537–00
రిటైల్ ధర (డజను)	78.00
24-11-2022 ఫామ్ ధర...	
హైదరాబాద్	533–00
వరంగల్	535–00
రిటైల్ ధర	6.00

ఏటా మూడు వినూత్న ఉత్పత్తులు

డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లక్ష్యం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: చికిత్స ప్రమాణాలను మెరుగుపర్చగలిగే మూడు వినూత్న ఉత్పత్తులను ఏటా ఆవిష్కరించాలని ఔషధ రంగ దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ (డీఆర్ఎల్) నిర్దేశించుకుంది. అలాగే 2030 నాటికి 150 కోట్ల మంది పేషంట్లకు తక్కువ ధరల్లో ఔషధాలను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే దశాబ్ద కాలానికి సంబంధించి నిర్దేశించుకున్న సుస్థిర వృద్ధి లక్ష్యాల ప్రణాళికను కంపెనీ గురువారం ఆవిష్కరించింది. దీని ప్రకారం కర్బన ఉద్గారాలను తగ్గించే దిశగా, 2030 నాటికి పూర్తిగా 100 శాతం పునరుత్పాదక విద్యుత్‌నే వాడుకునేలా ప్రణాళికలు ఉన్నాయి. అలాగే 2027 నాటికి మార్కెట్లో తామే ముందుగా ప్రవేశపెట్టే ఉత్పత్తులు 25 శాతం ఉండేలా కంపెనీ కృషి చేయనుంది. అటు సీనియర్ లీడర్‌షిప్ స్థాయిలో మహిళల సంఖ్యను ప్రస్తుత స్థాయికి మూడు రెట్లు పెంచుకుని 35 శాతానికి పెంచుకోనుంది. సామాజిక, పర్యావరణ లక్ష్యాలపరంగా చూస్తే వ్యర్థాలను గణనీయంగా తగ్గించుకోవడం తదితర అంశాలు ఉన్నాయి.

అశోక్ హోటల్ @ రూ.7,409 కోట్లు

సంకేత విలువ ఖరారు చేసిన ప్రభుత్వం



న్యూఢిల్లీ: ఆతిథ్య రంగ సుప్రసిద్ధ సంస్థ అశోక్ హోటల్ అంచనా విలువను ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. ఆస్తుల మానిటైజేషన్‌లో భాగంగా ఢిల్లీలోని కీలక ప్రాంతంలోగల అశోక్ హోటల్‌కు రూ. 7,049 కోట్ల సంకేత విలువను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం 25 ఎకరాలలో విస్తరించిన ఈ ఆస్తి విక్రయాన్ని పబ్లిక్, ప్రయివేట్ భాగస్వామ్యం(పీపీపీ)లో చేపట్టనుంది. పెట్టుబడిదారులతో చర్చలు(ఇన్వెస్టర్ కన్సల్టేషన్) ఇప్పటికే ప్రారంభం కాగా.. క్యాబినెట్ నోట్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఆస్తుల మానిటైజేషన్(ఎన్ఎంపీ) జాబితాలో అశోక్ హోటల్, సమీపాన గల సామ్రాట్‌సహా టూరిజం అభివృద్ధి కార్పొరేషన్‌కు చెందిన 8 ఆస్తులున్నాయి. 2021 ఆగస్ట్‌లోనే సీతారామన్ నాలుగేళ్లలో రూ. 6 లక్షల కోట్ల విలువైన ఎన్ఎంపీ కార్యాచరణకు తెరతీసిన సంగతి తెలిసిందే. తద్వారా విభిన్న మౌలిక రంగ ఆస్తుల విలువను అన్‌లాక్ చేసేందుకు నిర్ణయించారు.

ప్రస్తుతం రూ. 33,422 కోట్లు

మౌలిక సంబంధ శాఖలతో చర్చల ద్వారా నీతి ఆయోగ్ ఎన్ఎంపీ నివేదికను రూపొందించింది. ఈ నెల 14న నీతి ఆయోగ్ సీఈవో పరమేశ్వరన్ అయ్యర్‌తో సమావేశంలో ఆర్థిక మంత్రి ఎన్ఎంపీ పురోగతిపై సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2022–23)లో ఇప్పటివరకూ ప్రభుత్వం రూ. 33,422 కోట్ల విలువైన ఎన్ఎంపీని సాధించింది. 2021–22లో ప్రభుత్వం రూ. లక్ష కోట్ల లావాదేవీలు పూర్తిచేయడం ద్వారా తొలి ఏడాది లక్ష్యం రూ. 88,000 కోట్లను అధిగమించడం గమనార్హం!

ఇండియా 'బి'ని గెలిపించిన అరుంధతి రెడ్డి



సీనియర్ మహిళల టి20 చాలెంజర్ ట్రోఫీలో ఇండియా 'బి' 4 వికెట్ల తేడాతో ఇండియా 'సి'ని ఓడించింది. ముందుగా 'సి' జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. సిమ్రన్ షేక్ (32), పూజ వస్త్రకర్ (27), ప్రియా పూనియా (27), నల్లపురెడ్డి మేఘన (26) రాణించారు. 'బి' బౌలర్ అరుంధతి రెడ్డి 28 పరుగులిచ్చి 3 వికెట్లు తీసింది. అనంతరం 'బి' 19.5 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. దేవిక వైద్య (41 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో మ్యాచ్‌లో ఇండియా 'ఎ' 7 వికెట్ల తేడాతో ఇండియా 'డి'ని చిత్తు చేసింది. ముందుగా 'డి' 19.4 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలింది. అమన్‌జోత్, సైకా ఇషాఖ్, అంజలి, సహానా తలా 2 వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత 'ఎ' జట్టు 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 95 పరుగులు సాధించింది.

పోర్చు'గోల్' కొట్టింది..!



రొనాల్డో గోల్ సంబరం

5 - ఐదు ప్రపంచకప్‌లలోనూ గోల్ చేసిన ఏకైక ఆటగాడు రొనాల్డో. ఈ సాకర్ స్టార్ 2006 మొదలు 2010, 2014, 2018, 2022 ప్రపంచకప్‌లలో గోల్ చేశాడు. ఓవరాల్‌గా 8 గోల్స్ సాధించాడు.

3-2తో ఘనాపై ఘన విజయం

దోహా: 'ఫిఫా' ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో పోర్చుగల్ ఎలాంటి సంచలనాలకు తావివ్వకుండా బోణీ కొట్టింది. గోల్ లేకుండా తొలి అర్ధ భాగం చప్పగా సాగగా... ద్వితీయార్ధంలో పెనాల్టీ కిక్ మ్యాచ్‌ను ఉన్నపళంగా మార్చేసింది. చకాచకా గోల్స్‌తో నమోదవడంతో మ్యాచ్‌లో ఆసక్తి అంతకంతకూ పెరిగింది. చివరకు పోర్చుగల్ 3–2తో ఘనాపై గెలిచింది. ఆట 64వ నిమిషంలో స్టార్ స్ట్రయికర్ క్రిస్టియానో రొనాల్డోను మొరటుగా కింద పడేయడంతో రిఫరీ పెనాల్టీ కిక్ ఇచ్చాడు. దీన్ని సులువుగానే రొనాల్డో గోల్‌గా మలిచాడు. కానీ 8 నిమిషాల వ్యవధిలో ఘన ఆటగాడు అంద్రూ అవియు (73వ ని.) ఫీల్డ్ గోల్‌తో స్కోరును 1–1గా సమం చేశాడు. మళ్లీ ఐదు నిమిషాల్లో ఆధిక్యం మారింది. జొవో ఫెలిక్స్ (78వ ని.), రాఫెల్ లియో (80వ ని.) ఫీల్డ్ గోల్స్ చేయడంతో పోర్చుగల్ 3–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెగ్యులర్ టైమ్ ముగిసే దశలో ఘనా ఆటగాడు ఉస్మాన్ బుకారి (89వ ని.) హెడర్‌తో అద్భుతమైన గోల్ సాధించాడు. ఇంజ్యూరి టైమ్‌లో స్కోరును సమం చేసేందుకు ఘనా ఆటగాళ్లు శక్తికి మించి శ్రమించారు. ఆఖరి క్షణం దాకా వారు గోల్‌పోస్ట్‌పై చేసిన దాడుల్ని పోర్చుగల్ డిఫెండర్లు అడ్డుకున్నారు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పదే పదే ఘర్షణ వాతావరణం ఏర్పడింది. రిఫరీ ఆరు సార్లు ఎల్లో కార్డు ప్రయోగించాడు. పోర్చుగల్ జట్టులో ఇద్దరు, ఘనా బృందంలో నలుగురు ఎల్లో కార్డుకు గురయ్యారు.



గోల్ చేస్తున్న బ్రీల్ ఎంబోలో

పుట్టిన దేశాన్నే ఓడించాడు

కామెరూన్‌పై స్విట్జర్లాండ్ గెలుపు

దోహా: బ్రీల్ ఎంబోలో...ఆఫ్రికా దేశం కామెరూన్‌లో పుట్టి ఐదేళ్ల వయసులో తల్లితో పాటు ఫ్రాన్స్‌కు వలస వెళ్లాడు. ఆపై 2014లో స్విట్జర్లాండ్‌లో స్థిరపడిన అతను జాతీయ ఫుట్‌బాల్ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ సారి వరల్డ్ కప్‌లో తొలి మ్యాచ్‌లోనే అతని జట్టు స్విట్జర్లాండ్, కామెరూన్‌తో తలపడింది. ఈ గ్రూప్ 'జి' మ్యాచ్‌లో స్విస్ 1–0 తేడాతో కామెరూన్‌ను ఓడించింది. టీమ్ తరఫున ఏకైక గోల్‌ను ఎంబోలో (48వ నిమిషం) నమోదు చేశాడు. కామెరూన్ గోల్‌పోస్ట్‌కు సమీపంలో స్విస్ ఫార్వర్డ్ ఆటగాడు యావుండే ఇచ్చిన పాస్‌ను 8 మీటర్ల దూరం నుంచి లక్ష్యానికి చేర్చడంలో ఎంబోలో సఫలమయ్యాడు.తద్వారా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ చరిత్రలో తాను స్థిరపడిన దేశం తరఫున ఆడి, పుట్టిన దేశంపై గోల్ చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు. గోల్ చేశాక అతను కామెరూన్ దేశంపై గౌరవంతో ఎలాంటి సంబరాలు చేసుకోకుండా మైదానంలో ప్రశాంతంగా నిలబడ్డాడంతే!

స్విస్‌కు విజయం దక్కినా కామెరూన్ చివరి వరకు గట్టి పోటీనిచ్చింది. తొలి గోల్ తర్వాత కూడా స్విట్జర్లాండ్ లక్ష్యంపై గురిపెట్టినప్పటికీ కామెరూన్ డిఫెండర్లు మళ్లీ పొరపాటు చేయలేదు. మరో గోల్ అవకాశమివ్వలేదు. ఈ మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ 8 సార్లు గోల్‌పోస్ట్‌పై దాడులకు దిగగా... కామెరాన్ ప్లేయర్లు కూడా ఏమాత్రం తగ్గకుండా 7 సార్లు గోల్ కోసం ప్రయత్నించారు. అయితే ప్రతీసారి వారికి నిరాశే ఎదురైంది.

వన్డేల్లో పైచేయి ఎవరిదో?

- నేడు భారత్, న్యూజిలాండ్ తొలి మ్యాచ్
- ఉ.గం. 7.00 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రత్యక్ష ప్రసారం



ఆక్లాండ్: భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు మరో ఏడాదికంటే తక్కువ సమయం ఉంది. వచ్చే అక్టోబర్–నవంబర్‌లలో ఈ టోర్నీ జరగనుంది. దాంతో ఇప్పటినుంచి జరిగే ప్రతీ మ్యాచ్‌ను టీమిండియా సన్నాహకాల్లో భాగంగానే చెప్పవచ్చు. రెగ్యులర్ ఆటగాళ్లతో పాటు జట్టులో అవకాశం సాధించే సత్తా ఉన్న కుర్రాళ్లను కూడా పరీక్షించేందుకు ఈ వరుస ద్వైపాక్షిక సిరీస్‌లు ఉపయోగపడనున్నాయి. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో భారత జట్టు మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. నేడు జరిగే తొలి పోరులో ఇరు జట్లు తలపడనున్నాయి. టి20 సిరీస్‌ను గెలుచుకొని భారత బృందం జోరు మీదుంది.

తుది జట్టులో చోటు కోసం...

శిఖర్ ధావన్ కెప్టెన్సీలో భారత జట్టు ఈ వన్డే సిరీస్ బరిలోకి దిగుతోంది. అయితే అతని బ్యాటింగ్ ఫామ్ అంత గొప్పగా లేదు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల్లోనూ విఫలమైన ధావన్...చెప్పుకోదగ్గ స్కోరు సాధించిన మ్యాచ్‌లలోనూ బాగా నెమ్మదిగా ఆడుతూ పేలవ స్ట్రయిక్‌రేట్‌తో నమోదు చేశాడు. వచ్చే వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగాలని భావిస్తున్న అతను ప్రస్తుతం ఉన్న పోటీ నేపథ్యంలో బ్యాట్ ఝుళిపించాల్సిందే. రెండో ఓపెనర్‌గా శుబ్‌మన్ గిల్ ఖాయం. ఈ ఏడాది అతను 75.71 సగటుతో 9 మ్యాచ్‌లలోనే 530 పరుగులు సాధించిన తన సత్తాను ప్రదర్శించాడు. కోహ్లి లేకపోవడంతో మూడో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్‌కు ఇది మరో మంచి చాన్స్. టి20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌లలోనూ విఫలమైన అయ్యర్ ఇక్కడైనా మెరుగైన ప్రదర్శన ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాత మిడిలార్డర్‌లో సూర్యకుమార్, పంత్‌లు దూకుడు ప్రదర్శించగలరు. అదనపు బౌలింగ్ ప్రత్యామ్నాయంగా ఉన్న దీపక్ హుడాను ఆడిస్తారా లేక టి20 సిరీస్‌లో అవకాశం దక్కని సామ్సన్‌ను ఎంపిక చేస్తారా చూడాలి. సుందర్ తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కీలకం కానున్నాడు. దీపక్ చహర్, శార్దుల్, అర్ష్‌దీప్‌లు పేస్ బౌలింగ్ భారం మోస్తారు. కుల్దీప్ యాదవ్, చహల్‌లలో ఒకరికే రెండో స్పిన్నర్‌గా చాన్స్ లభిస్తుంది.

విలియమ్సన్ ఫామ్‌లోకి వస్తాడా...

టి20లతో పోలిస్తే వన్డేలకు కేన్ విలియమ్సన్ బ్యాటింగ్ శైలి సరిగ్గా సరిపోతుంది. కాబట్టి ఈ సిరీస్‌లో తమ కెప్టెన్ రాణించాలని జట్టు కోరుకుంటోంది. టి20 సిరీస్‌తో పోలిస్తే కాన్వే కేవలం బ్యాటర్ పాత్రమే పరిమితం కానుండగా, లాథమ్ కీపింగ్ బాధ్యతలు చూస్తాడు. ఓపెనర్ అలెన్‌పై కివీస్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. మిడిలార్డర్‌లో లాథమ్, మిచెల్, ఫిలిప్స్ జట్టుకు భారీ స్కోరు అందించగలరు. నీషమ్, సాన్‌ట్నర్ రూపంలో ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉండగా...ముగ్గురు పేసర్లు సౌతీ, హెన్రీ, ఫెర్గూసన్‌లకు సొంత గడ్డపై ఘనమైన రికార్డు ఉంది.

పిచ్, వాతావరణం

ఈడెన్ పార్క్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలం. పిచ్‌కు నేరుగా ఉండే బౌండరీలు మరీ చిన్నవి కాబట్టి భారీ స్కోర్లను ఆశించవచ్చు. మ్యాచ్ రోజు వర్ష సూచన లేదు.

ఉరుగ్వేని నిలువరించిన కొరియా



దోహా: ఈ ప్రపంచకప్‌లో ఆసియా జట్లు తమకెదురైన గట్టి ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. వరుసగా మూడో రోజు మరో ఏషియన్ టీమ్ దక్షిణ కొరియా మ్యాచ్‌లో గెలవకపోయినా... పటిష్టమైన ఉరుగ్వేని నిలువరించింది. దీంతో గ్రూప్ 'హెచ్'లో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఒక్క గోల్ నమోదు కాకుండానే 0–0తో డ్రాగా ముగిసింది. ఉరుగ్వేకు తొలి, రెండో అర్ధ భాగంలో దాదాపు గోల్ చేసే అవకాశమొచ్చింది. 43వ నిమిషంలో గోల్‌పోస్ట్‌కు అత్యంత చేరువలో తలపై నుంచి వచ్చిన బంతిని డీగో గాడిన్ 'హెడర్'గా మలిచేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దీంతో సువర్ణావకాశం చేజారింది. మళ్లీ రెండో అర్ధభాగంలోనూ మ్యాచ్ నిలిచే దశలో 89వ నిమిషంలో ఫెడెరికో వాల్వెర్డ్‌కు కూడా ఇలాంటి ఛాన్సే వచ్చినా ఖాతా మాత్రం తెరవలేకపోయింది.



కొరియా కెప్టెన్ సన్ హ్యూంగ్ మిన్ ప్రత్యేకమైన ఫేస్‌మాస్క్‌తో దిగాడు. ఇటీవల చాంపియన్స్ లీగ్ ఆడుతున్న సమయంలో ప్రత్యర్థి ఆటగాడు చాన్సెల్ ఎంబెంబా బలంగా తగలడంతో హ్యూంగ్ మిన్ ఎడమ కంటికి గాయమైంది. దీంతో గాయం తీవ్రత దృష్ట్యా శస్త్ర చికిత్స చేయాల్సి ఉంది. అయితే దానికి సిద్ధమైతే ప్రపంచకప్‌కు దూరమయ్యేవాడు. దాంతో ఈ మెగా టోర్నీలో అతను ముందు జాగ్రత్తగా ఫేస్‌మాస్క్ పెట్టుకునే ఆడాడు. ఇతనికి సంఘీభావంగా కొరియా అభిమానులు కూడా 'బ్యాట్‌మన్'లాంటి మాస్క్‌లతో మైదానంలోకి వచ్చారు.

బెల్జియం చేతిలో కెనడా ఓటమి



గోల్ సాధించిన బాట్‌షుయ్‌కు సహచరుల అభినందన

దోహా: గ్రూప్ 'ఎఫ్'లో బుధవారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ బెల్జియం 1–0తో కెనడాను ఓడించింది. తొలి అర్ధ భాగం ముగిసే దశలో స్ట్రయికర్ మిచి బాట్‌షుయ్ (44వ ని.) గోల్ చేయడంతో బెల్జియం ఖాతా తెరిచింది. అనంతరం ఈ ఆధిక్యాన్ని కాపాడుకుని టోర్నీలో శుభారంభం చేసింది. ప్రపంచకప్‌లో గెలుపు రుచి చవిచూడాలనుకున్న కెనడా ఆశల్ని గత మెగా ఈవెంట్ కాంస్య పతక విజేత బెల్జియం తుంచేసింది. వరల్డ్‌కప్ చరిత్రలో ఒక్కసారి 1986లో మాత్రమే ఆడిన కెనడా అప్పుడు ఆడిన మూడు మ్యాచుల్లోనూ ఓడింది. మళ్లీ 36 ఏళ్ల తర్వాత గల్ఫ్ గడ్డపై జరిగే మెగా ఈవెంట్‌కు అర్హత సాధించింది కానీ... ఓటమితోనే ప్రపంచకప్‌కు శ్రీకారం చుట్టింది. నిజం చెప్పాలంటే ఈ మ్యాచ్‌లో కెనడా... బెల్జియంకు దీటుగా రాణించింది. ప్రపంచ రెండో ర్యాంకర్ 46 శాతం బంతిని ఆధీనంలో ఉంచుకుంటే... కెనడా కూడా 43% తమ ఆధీనంలో పెట్టుకొని గోల్స్ కోసం మేటి ప్రత్యర్థి కంటే ఎక్కువసార్లే ప్రయత్నించింది. ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై 21 సార్లు దాడులు చేసింది. కానీ ప్రతీసారి నిరాశ తప్పలేదు. మరో వైపు మెరుగైన బెల్జియం 9 సార్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌వైపు దూసుకొచ్చి ఒకసారి సఫలమైంది.

అజహర్ నిర్ణయాలను రద్దు చేయండి!



కక్రూ

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడిగా మొహమ్మద్ అజహరుద్దీన్ ఈ ఏడాది సెప్టెంబర్ 30 తర్వాత తీసుకున్న అన్ని నిర్ణయాలను రద్దు చేయాలని సూపర్‌వైజరీ కమిటీ చైర్మన్ జస్టిస్ నిసార్ అహ్మద్ కక్రూ (రిటైర్డ్) ప్రతిపాదించారు. ఈ మేరకు ఆయన సుప్రీం కోర్టుకు తన నివేదిక అందించారు. దీని ప్రకారం కార్యదర్శి విజయానంద్ పదవితో పాటు అడ్‌హాక్ కమిటీ కూడా రద్దయినట్లే. సెప్టెంబర్ 30తోనే అజహర్ పదవీకాలం ముగిసిందని, ఆపై ఆయన తీసుకున్న నిర్ణయాలకు ఎలాంటి విలువా లేదని కక్రూ పేర్కొన్నారు. ఆయన నివేదిక ప్రకారం సెలక్టర్లు, కోచ్‌ల ఎంపిక, ఇతర నియామకాలేవీ చెల్లవు. సూపర్‌వైజరీ కమిటీ పర్యవేక్షణలోనే కొత్త సెలక్టర్లను కూడా ఎంపిక చేయాలని కక్రూ సూచించారు.

నేటి ఉదయం 'పీఎస్ఎల్వీ సీ54'కు కౌంట్‌డౌన్

- రేపు ఉదయం 11.56 గంటలకు పీఎస్ఎల్వీ సీ54 రాకెట్ ప్రయోగం


మొదటి ప్రయోగ వేదికపై పీఎస్ఎల్వీ సీ54 ఉపగ్రహ వాహకనౌక

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ సీ54 ఉపగ్రహ వాహక నౌకకు శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 25.30 గంటల కౌంట్‌డౌన్ కొనసాగాక శనివారం ఉదయం 11.56 గంటలకు పీఎస్ఎల్వీ సీ54 రాకెట్‌ను ప్రయోగించేందుకు సర్వం సిద్ధమైంది. ఈ ప్రయోగానికి సంబంధించి గురువారం షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాల్లో ఎంఆర్ఆర్ కమిటీ చైర్మన్ బీఎన్ సురేష్ ఆధ్వర్యంలో మిషన్ రెడీనెస్ రివ్యూ(ఎంఆర్ఆర్) సమావేశం నిర్వహించారు. ల్యాబ్ చైర్మన్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో తుది విడతగా రాకెట్‌కు తనిఖీలు నిర్వహించి లాంచ్ రిహార్సల్స్ చేపట్టారు. అనంతరం కౌంట్‌డౌన్ సమయాన్ని శుక్రవారం ఉదయం 10.26 గంటలకు, ప్రయోగ సమయాన్ని శనివారం ఉదయం 11.56 గంటలకని అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రయోగం ద్వారా తొమ్మిది ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపనున్నారు. ఇందులో ఇస్రోకు చెందిన ఈఓఎస్-06 ఉపగ్రహంతో పాటు ఎనిమిది ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగిస్తోంది. శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యాక రాకెట్ నాలుగో దశ, రెండో దశలో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను చేపట్టనున్నారు. షార్ నుంచి ఇది 87వ ప్రయోగం. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో 56వ ప్రయోగం. పీఎస్ఎల్వీ ఎక్సెల్ వెర్షన్‌లో 24వ ప్రయోగం కావడం విశేషం.

షార్ కేంద్రానికి చేరుకోనున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం బెంగళూరు అంతరిక్ష కేంద్ర ప్రధాన కార్యాలయం నుంచి శ్రీహరికోటకు చేరుకోనున్నారు. పీఎస్ఎల్వీ సీ54 రాకెట్‌కు ఆయన మరోమారు తనిఖీలు నిర్వహించి కౌంట్‌డౌన్‌ను స్వయంగా పర్యవేక్షిస్తారు.


ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం సీతారామపురంలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఉదయభాను


కాకినాడ నగరంలోని 23వ వార్డులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

గడప గడపకు మన ప్రభుత్వం


అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ఐఐటీల ప్రవేశాల్లో తెలుగు విద్యార్థులు భేష్!

- దేశంలో టాప్‌లో నిలిచిన రాజస్థాన్.. ఐదో స్థానంలో తెలంగాణ
- జోసా కౌన్సెలింగ్‌లో ఈసారి మొత్తం సీట్ల కంటే అధికంగా భర్తీ
- అన్ని ప్రముఖ ఐఐటీల్లోనూ అదనపు సీట్ల కేటాయింపు
- కొన్ని కొత్త ఐఐటీల్లో స్వల్పంగా మిగిలిన సీట్లు
- ఐఐటీ బాంబే, ఢిల్లీల వైపే టాపర్ల మొగ్గు

సాక్షి, అమరావతి: ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశానికి నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులు గణనీయ సంఖ్యలో సీట్లు కొల్లగొట్టారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా సక్సెస్ రేటును పరిశీలిస్తే.. ఏపీ, తెలంగాణ టాప్–5 రాష్ట్రాల్లో ఉండటం విశేషం. భర్తీ అయిన మొత్తం 16,635 సీట్లలో 18.5 శాతం సీట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులే కైవసం చేసుకోవడం విశేషం. సక్సెస్ రేటులో ముందు వరుసలో ఉన్న ఐదు రాష్ట్రాల్లో ఏపీ మూడో స్థానంలో, తెలంగాణ ఐదో స్థానంలో నిలిచాయి. కాగా మొదటి స్థానంలో రాజస్థాన్, రెండో స్థానంలో మహారాష్ట్ర ఉండగా నాలుగో స్థానంలో ఉత్తరప్రదేశ్ నిలిచింది. భర్తీ అయిన మొత్తం సీట్లలో సగానికి పైగా ఈ ఐదు రాష్ట్రాల విద్యార్థులకే దక్కడం విశేషం.

అగ్రస్థానంలో రాజస్థాన్..

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఐఐటీల్లో సీట్లను కైవసం చేసుకున్న విద్యార్థుల్లో 15 శాతం సక్సెస్ రేట్‌తో రాజస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది. రాజస్థాన్ నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు హాజరైన 13,801 మందిలో 2,184 మంది ఐఐటీల్లో చేరారు. రాజస్థాన్ తర్వాత సక్సెస్ రేటులో మహారాష్ట్ర నిలిచింది. ఈ రాష్ట్రం నుంచి 16,341 మంది అడ్వాన్స్‌డ్‌కు హాజరు కాగా 1,747 మంది (సక్సెస్ రేటు 10.69) ఐఐటీల్లో సీట్లు సాధించారు. సక్సెస్ రేటులో మూడో స్థానంలో ఏపీ నిలిచింది. ఏపీ నుంచి 14,364 మంది పరీక్షరాయగా 1,428 మంది ఐఐటీల్లో ప్రవేశం పొందారు. సక్సెస్ రేటు పరంగా నాలుగో స్థానంలో నిలిచిన ఉత్తరప్రదేశ్ నుంచి 22,807 మంది పరీక్ష రాయగా 2,131 మంది ఐఐటీల్లో చేరారు. ఐదో స్థానంలో నిలిచిన తెలంగాణ నుంచి 17,891 మంది హాజరు కాగా 1,644 మందికి (సక్సెస్ రేటు 9.18) సీట్లు లభించాయి.



ఐఐటీలన్నీ హౌస్‌ఫుల్..

కాగా ఈ ఏడాది ఐఐటీల్లో దాదాపు అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. కొన్ని కొత్త ఐఐటీలు మినహా ప్రముఖ ఐఐటీలన్నింటిలో సీట్లు పూర్తిగా నిండాయి. ప్రముఖ ఐఐటీల్లో అయితే మొత్తం సీట్ల కంటే అదనంగా సీట్లను కేటాయించడం విశేషం. తమ సంస్థల్లో చేరడానికి వచ్చే అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు అవసరమైతే అదనంగా సీట్లు కేటాయించుకునేలా ఆయా ఐఐటీలకు స్వయంప్రతిపత్తి ఉంది. దీంతో పలు సంస్థలు అదనపు ప్రవేశాలు కల్పించాయి. 2022–23 విద్యా సంవత్సరానికి ఐఐటీల్లో 16,598 సీట్లు ఉన్నట్టు జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ కౌన్సెలింగ్‌కు ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే. వీటిలో 1,567 సీట్లు మహిళల కోసం సూపర్ న్యూమరరీ కోటాలో కేటాయించారు. కాగా ఆరు విడతల కౌన్సెలింగ్ తర్వాత మొత్తం సీట్లు 16,598 మించి ప్రవేశాలు ఉండడం విశేషం. ఐఐటీ బాంబే విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. మొత్తం 16,635 సీట్లు భర్తీ అయ్యాయి. మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కింద కేటాయించిన సీట్లు 1,567తోపాటు ఇతర కేటగిరీల్లో ప్రతిభ ఆధారంగా మరో 1,743 సీట్లు దక్కాయి.

ప్రముఖ ఐఐటీల్లో అదనంగా సీట్ల కేటాయింపు..

విద్యార్థులు మొదటి ప్రాధాన్యం ఇచ్చే ఐఐటీ బాంబేలో 1,360 సీట్లుండగా ఆ సంస్థ 1,371 మందికి ప్రవేశాలు కల్పించింది. అలాగే ఐఐటీ ఢిల్లీలో మొత్తం సీట్లు 1,209 కాగా 1,215 మందిని చేర్చుకుంది. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 1,869 సీట్లు ఉండగా 1,875 సీట్లు కేటాయించింది. వీటితోపాటు ఐఐటీ మద్రాస్, కాన్పూర్, హైదరాబాద్, రూర్కీ, తిరుపతి, గౌహతి, భువనేశ్వర్, పాట్నా, ఇండోర్ వంటి చోట్ల కూడా మొత్తం సీట్లకు మించి భర్తీ చేశారు. అలాగే డ్యూయెల్ డిగ్రీలకు సంబంధించి 102 సీట్లు కూడా భర్తీ అయినట్టు ఐఐటీ బాంబే గణాంకాలు పేర్కొంటున్నాయి. ఐఐటీ జోధ్‌పూర్, రోపార్, ధార్వాడ్, జమ్మూ, వారణాసి, ధన్‌బాద్‌ల్లో మాత్రమే స్వల్పంగా సీట్లు మిగిలాయి.

ఐఐటీ బాంబే వైపే టాపర్ల మొగ్గు..

కాగా ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో టాప్ 1,000 ర్యాంకులు సాధించినవారిలో ఏకంగా 246 మంది ఐఐటీ బాంబేను ఎంచుకోవడం విశేషం. ఆ తర్వాత 210 మంది అభ్యర్థులతో ఐఐటీ ఢిల్లీ నిలిచింది.

ఐఐటీల్లో సీట్ల కేటాయింపు ఇలా..

ఐఐటీ	మొత్తం సీట్లు	కేటాయించిన సీట్లు
భువనేశ్వర్	475	479
బాంబే	1,360	1,371
మండి	336	336
ఢిల్లీ	1,209	1,215
ఇండోర్	360	361
ఖరగ్‌పూర్	1,869	1,875
హైదరాబాద్	505	510
జోధ్‌పూర్	530	524
కాన్పూర్	1,210	1,217
మద్రాస్	1,133	1,150
గాంధీనగర్	288	288
పాట్నా	582	585
రూర్కీ	1,353	1,356
ధన్‌బాద్	1,125	1,116
రోపార్	395	394
వారణాసి	1,589	1,580
గౌహతి	952	954
భిలాయ్	203	203
గోవా	157	157
పాలక్కాడ్	180	180
తిరుపతి	237	238
జమ్మూ	240	237
ధార్వాడ్	310	309

అభివృద్ధిని అడ్డుకోవడానికే..

- నోటీసులు ఇచ్చి.. అంగీకార పత్రాలు తీసుకున్నా దుష్ప్రచారమే
- గుంటూరులో ఒక్క ఇంటినీ కూల్చకున్నా బురద రాతలు
- నిబంధనల మేరకే రోడ్డు విస్తరణ పనులు

ఫ్యాక్ట్ చెక్


దొంకరోడ్డు విస్తరణ పనులు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరుగుతున్నా విపక్షాలు అడ్డుకోవడమే అజెండాగా పని చేస్తున్నాయి. వాటికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. తాజాగా గుంటూరులో రోడ్డు విస్తరణను ఎంచుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. గుంటూరు వన్‌టౌన్–టూటౌన్‌ను అనుసంధానించే రహదారుల్లో శ్రీనగర్ డొంకరోడ్డు ఒకటి. అరండల్ పేట వద్ద ఉన్న శంకర్‌విలాస్ ఫ్లైఓవర్ ట్రాఫిక్ అవసరాలను తీర్చలేకపోవడంతో దీన్ని విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సీఎం జగన్ రూ.130 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఆమోదం తెలుపడంతో అధికారులు విస్తరణ పనులు వేగవంతం చేశారు. ఇదిలా ఉండగా 2007లోనే ఈ రోడ్డు విస్తరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం కాగా 2012లో మంజూరైంది. 2015లో అప్పటి టీడీపీ సర్కారు అమరావతి రోడ్డు నుంచి ఠాగూర్ విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థానికులకు నోటీసులు జారీ చేసింది. శ్రీనగర్ కాలనీ వైపు మాత్రమే రోడ్డును విస్తరించి అంతటితో వదిలేసింది. మిగిలిపోయిన చంద్రయ్యనగర్ వైపు విస్తరణకు ఇప్పుడు ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

తొలగించింది గోడలనే..

చంద్రయ్యనగర్ వైపు 23 బీఫారం పట్టాలు, స్వాధీన పత్రాలున్న ఆస్తులు 18, పది ఆక్రమణలు ఉండగా, పది ఖాళీ స్థలాలున్నాయి. ఇందులో అంగీకార పత్రాలిచ్చిన పది ఇళ్లకు సంబంధించిన ప్రహరీ గోడలను మాత్రమే అధికారులు తొలగించారు. వీరిలో ఇద్దరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొలగించుకున్నారు. అధికారులు నెల రోజులుగా వారితో చర్చలు జరిపారు. అంగీకార పత్రాలు ఇచ్చిన పది ఇళ్ల ప్రహరీ గోడలు తొలగిస్తామని ముందు రోజు కూడా చెప్పారు. ఇందుకు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. అయితే ఆక్రమణ స్థలాల్లో ఉన్న వారిని స్థానిక టీడీపీ నేతలు రెచ్చగొట్టి తీసుకొచ్చి ఆందోళన చేయించారు. ఒక్క ఇల్లు కూడా పడగొట్టకపోయినా తప్పుడు ప్రచారం చేశారు. కాగా, రోడ్డు విస్తరణలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని మేయర్ కావటి మనోహర్‌నాయుడు ఇప్పటికే ప్రకటించారు. నిబంధనల మేరకే పనులు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ చేకూరి కీర్తి స్పష్టం చేశారు.

ఆయన చెప్పినందుకే అలా చేశా



ఓ పసుపు చొక్కా వ్యక్తి మా దగ్గరకు వచ్చి పొక్లెయిన్ తొట్టిలో కూర్చో మంటే కూర్చున్నా. జగన్ నాకు కొడుకులాంటోడు.. నాకు ఇంటి పట్టా ఇప్పించాడు. రూ.18 వేలు డబ్బులు ఇప్పించాడు. మాకు నష్ట పరిహారం ఇస్తామని అధికారులు చెప్పారు.

– పర్రె జయమ్మ, చంద్రయ్యకాలనీ

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

ఇంటిలోనూ రాక్షసులా?

స్త్రీ గడప దాటితే పదిలం కాదని
పెద్దలు నూరిపోశారు.
కాబోలు అని స్త్రీలు అనుకున్నారు.
నేడు స్త్రీలు ఇంటిలోనే తీవ్ర అభద్రతను
ఎదుర్కొంటున్నారని ఉదంతాలు చెబుతున్నాయి.
'మహిళలపై హింస-నివారణ చర్యల
అంతర్జాతీయ దినం' సందర్భంగా
ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన
తాజా నివేదికలో
ప్రపంచంలో ప్రతి 11 నిమిషాలకు ఒక స్త్రీ
అయిన వారి చేతిలో ప్రాణాలు కోల్పోతోంది.
అంటే గంటకు ఐదుగురు
ఇంట్లోని వాళ్ల వల్ల చనిపోతున్నారు.
ఇటీవల ఢిల్లీలో చోటు చేసుకున్న
శ్రద్ధా వాకర్ హత్య
ఇల్లు ఎంత ప్రమాదకరంగా ఉందో చెప్పింది.
స్త్రీని సొంత ఆస్తిగా
తాము దండించదగ్గ ప్రాణిగా
మగవాడు భావించే వరకు ఈ హింస పోదు.
విస్తృత చైతన్యం కోసం ప్రయత్నించడమే
ఇప్పుడు చేయవలసిన పని.
సామూహిక నిరసన దీనికి విరుగుడు.



కుమార్తెను చంపి 'పరువు'ను నిలబెట్టుకున్నాననుకుంటాడు తండ్రి. భర్త భార్యను ముక్కలు ముక్కలు చేసి 'క్షణికావేశం'లో చేశానని వ్యాఖ్యానిస్తాడు. అన్నయ్యకు ఎప్పుడూ చెల్లెల్ని చెంపదెబ్బ కొట్టే హక్కు ఉంటుంది. బయట భయం వేస్తే స్త్రీలు ఇంట్లో వారికి చెప్పుకుని ధైర్యం పొందాలనుకుంటారు. ఇంట్లో వాళ్లే హింసాత్మకంగా మారితే ఆమె ఎవరితో చెప్పుకోవాలి?

భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలకు 'అయిన వారి' బెడద ఎక్కువైందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక- అంటే రెండు రోజుల క్రితం నివేదిక తెలియచేస్తోంది. 2021లో ప్రపంచవ్యాప్తంగా హత్యకు గురైన స్త్రీలు 81,000 మంది. వీరిలో 56 శాతం అంటే 45,000 మంది అయిన వారి (భర్త, తండ్రి, సోదరుడు, బంధువు, స్నేహితుడు) చేతిలో మృత్యువాత పడ్డారు. 'ఇది చాలా ఆందోళన కలిగించే విషయం' అని ఐక్యరాజ్య సమితి సర్వోన్నత ప్రతినిధి ఆంటోనియో గుట్రెస్ అన్నారు. 2021లో సహజ మరణం పొందే స్త్రీలు ఎలా ఉన్నా ప్రతి పదిమందిలో నలుగురు కేవలం ఉద్దేశపూర్వకంగా చంపబడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి.

అసలు స్త్రీ మీద హింస ఎందుకు చేయాలి? అదీ మన కుటుంబ సభ్యురాలిపై ఎందుకు చేయాలి? దీనికి అనుమతి ఉందని పురుషుడు ఎందుకు అనుకోవాలి? భర్త భార్యను కొడుతూ ఉంటే 'వాడి పెళ్లాం... వాడు కొట్టుకుంటాడో కోసుకుంటాడో' అని ఇరుగు పొరుగువారు ఎందుకు అనుకోవాలి. ఇంకా ఎంతకాలం అనుకోవాలి. ఇంట్లో బాల్యంలో ఆడపిల్ల తప్పు చేస్తే ఇంటి మగపిల్లాణ్ణి పిలిచి 'నాలుగు తగిలించరా' అని చెప్పే తల్లులు, తండ్రులు ఆ నాలుగు తగిలించి మరో ఇంట్లో పెరిగినవాడు తమకు అల్లుడుగా వస్తే ఏమవుతుందో ఆలోచించారా?

హింస ద్వారా స్త్రీని అదుపు చేయాలని పురుషుడు అనుకున్నంత కాలం ఇలాంటి ధోరణి కొనసాగుతూనే ఉంటుంది. కుటుంబంలో అందరూ కుటుంబ మర్యాదకు బాధ్యులే. కాని స్త్రీకి ఆ భారం ఎక్కువ ఉంచారు. ఆమె ఎప్పటికప్పుడు తన ప్రవర్తనతో, పరిమితం చేసుకున్న ఇష్టాలతో, అనుమతించిన మేరకు నడుచుకుంటూ కుటుంబ మర్యాద కాపాడాలి. అంటే ఆమె జీవితం ఆమె పూర్తిగా జీవించడానికి వీల్లేదు. అలాంటి ప్రయత్నం 'మగాడికి ఎదురు తిరగడం'గా భావించబడుతుంది. 'మగాడికి ఎదురు తిరగడం' అంటే 'సమాజానికి ఎదురు తిరగడమే'. ఎందుకంటే సమాజం కూడా 'మగ స్వభావం' కలిగినదే. అందువల్ల మగాడు, సమాజం కలిసి స్త్రీకి 'బుద్ధి' చెప్పాలనుకుంటాయి. అంటే భౌతికంగా దండించాలనుకుంటాయి.

మనిషి నాగరికం అయ్యాడనుకున్న ఇంత కాలం తర్వాత కూడా పురుషుడితోపాటు సమాన సంఖ్యలో ఉన్న ఒక జాతి జాతంతా హింసాయుత పీడనకు లోను కావడం విషాదం. ఇల్లు హింసకు ఆలవాలం కావడం పెను విషాదం.

దీనిని మార్చాలి. పురుషులను సరిదిద్దడానికి స్త్రీలు నోరు తెరవాలి. చట్టాల మద్దతు తీసుకోవాలి. ధైర్యంగా తమపై హింసను ఎదిరించగలగాలి. మహిళలపై జరిగే హింస నశించాలని ఆశిద్దాం.

వంటిల్లు

గర్భిణి తినే ఆహారం ప్రత్యేకంగా ఉండాలి. మామూలుగా ఎప్పుడూ తినే ఆహారం సరిపోదు. ఆహారంలో ఐరన్, ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండాలి. అందుకే బ్రేక్‌ఫాస్ట్‌లోనే ఓట్స్, చిరుధాన్యాలు, పాలకూరలతో ఇలా హెల్దీగా ప్రయత్నించి చూడండి.

కాబోయే అమ్మకు హెల్దీ బ్రేక్‌ఫాస్ట్



ఓట్స్ పాలక్ ఊతప్పం

కావలసినవి: ఓట్స్ పొడి – కప్పు (కొంచెం రవ్వలా ఉండాలి) ; మినప పిండి – పావు కప్పు ; పచ్చిమిర్చి పేస్ట్ – 2 టీ స్పూన్‌లు; పాలకూర పేస్ట్ – అర కప్పు ; ఉల్లిపాయ ముక్కలు – అర కప్పు; ఉడికించిన గింజలు – ముప్పావు కప్పు (వేరు శనగ, పెసలు, శనగలు వంటివి); నూనె లేదా నెయ్యి– 4 టీ స్పూన్‌లు; ఉప్పు – పావు టీ స్పూన్ లేదా రుచికి తగినంత; చాట్ మసాలా – టీ స్పూన్ (ఇష్టమైతేనే).
తయారీ: ఓట్స్ పొడి, మినపపిండి, మిర్చి పేస్ట్, పాలకూర పేస్ట్, ఉప్పు వేసి ఒకటిన్నర కప్పుల నీళ్లు పోసి బాగా కలిపి 15 నిమిషాలపాటు పక్కన ఉంచాలి.
మినీ ఊతప్పాల పెనం (మామూలు పెనం మీద కూడా వేసుకోవచ్చు) స్టవ్ మీద పెట్టి ప్రతి గుంతలోనూ రెండు చుక్కల నెయ్యి వేసి గుంత మొత్తానికి అంటేటట్లు మునివేళ్లతో రుద్దాలి. పెనం వేడి అయిన తర్వాత చిన్న గరిటెతో పిండి మిశ్రమాన్ని గుంతల్లో పోయాలి. పిండి కాలేలోపుగా ఉల్లిపాయ ముక్కలు, ఉడికించిన గింజలను వేసి మూత పెట్టి సన్న మంట మీద కాలనివ్వాలి. ఒకవైపు కాలిన తర్వాత స్పూన్‌తో జాగ్రత్తగా తిరగేసి మూత పెట్టకుండా కాలనివ్వాలి. రెండోవైపు కూడా కాలిన తరవాత తీసి చాట్ మసాలా చల్లి వేడిగా ఉండగానే కొబ్బరి చట్నీ లేదా సాంబార్‌తో వడ్డించాలి. మినపపిండి లేకపోతే పావు కప్పు మినప్పప్పు నానబెట్టి రుబ్బి ఓట్స్ పౌడర్ కలుపుకోవాలి.

పాలక్ దోసె




కావలసినవి : పాలకూర పేస్ట్ – అర కప్పు (సుమారు రెండున్నర కప్పుల పాలకూర ఆకులను రుబ్బితే అర కప్పు పేస్టు వస్తుంది); మినప్పప్పు – పావు కప్పు; మెంతులు – అర టీ స్పూన్; గోధుమపిండి– కప్పు; ఉప్పు – పావు టీ స్పూన్ లేదా రుచికి తగనంత; నూనె – 2 టీ స్పూన్‌లు.
తయారీ: మినప్పప్పు, మెంతులను కడిగి నిండుగా నీటిని పోసి మూడు లేదా నాలుగు గంటల సేపు నానబెట్టాలి. ఆ తర్వాత తగినంత నీటిని కలుపుకుంటూ మెత్తగా రుబ్బాలి. ఈ పిండిలో పాలకూర పేస్ట్, గోధుమ పిండి, ఉప్పు వేసి అవసరమైతే మరికొన్ని నీటిని పోసి గరిటె జారుడుగా కలిపి పది నిమిషాల సేపు పక్కన ఉంచాలి. ఆ తర్వాత పెనం వేడి చేసి దోసె పోసుకోవాలి. దోసె మీద నూనె వేసుకోవడం ఇష్టం లేకపోతే నెయ్యి లేదా వెన్న వేసుకోవచ్చు.

పెసరట్టు



కావలసినవి: పెసరపప్పు లేదా పెసలు – కప్పు; ఉప్పుడు బియ్యం– కప్పు; ఉప్పు– పావు టీ స్పూన్ లేదా రుచికి తగినట్లు; నూనె లేదా నెయ్యి – 6 టీ స్పూన్‌లు.
తయారీ: పెసరపప్పు, బియ్యం కడిగి మూడు గంటల సేపు నానబెట్టాలి. నానిన తరవాత నీటిని వంపేసి ఉప్పు వేసి తగినంత నీరు కలిపి మెత్తగా రుబ్బి గరిట జారుడుగా చేసుకోవాలి. ఈ పిండితో వెంటనే దోసెలు వేసుకోవచ్చు. ఈ దోసెలకు మామూలు దోసెలకంటే కొంచెం ఎక్కువ నూనె వేయాలి. రెండువైపులా కాల్చి తీసిన వెంటనే టొమాటో చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి.

మల్టీ ఫ్లోర్ ఇడ్లీ



కావలసినవి: మినప్పప్పు – అర కప్పు ; మెంతులు – టీ స్పూన్ ; కొర్రల పిండి – అర కప్పు ; జొన్న పిండి – అర కప్పు ; రాగి పిండి– అర కప్పు ; గోధుమ పిండి – అరకప్పు ; ఉప్పు – అర టీ స్పూన్ లేదా రుచికి తగినట్లు.
తయారీ: మినప్పప్పు, మెంతులును కడిగి నాలుగు గంటల సేపు నానబెట్టి మెత్తగా రుబ్బాలి. అందులో ఉప్పు, కొర్ర పిండి, జొన్న పిండి, రాగి పిండి, గోధుమ పిండి వేసి ఉండలు లేకుండా బాగా కలిపి రాత్రంతా పక్కన ఉంచాలి. ఉదయం ఇడ్లీ పెట్టుకోవాలి. ఈ ఇడ్లీకి సాంబార్ లేదా వేరుశనగపప్పు చట్నీ చక్కటి కాంబినేషన్.

ఫ్యాషన్
సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శుక్రవారం ॥ 25-11-2022





ఈవెనింగ్ బ్రైటెనింగ్

వింటర్ సీజన్ ఈవెనింగ్ పార్టీలతో
బ్రైట్‌గా వెలిగిపోతుంది.
గెట్ టు గెదర్ కాన్సెప్ట్స్ గెట్ రెడీ అంటుంటాయి.
ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట
న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.
ఇండో-వెస్టర్న్ లుక్‌తో అట్రాక్ట్ చేయాలనుకుంటుంది.
వారి అభిరుచులకు తగినట్టు డిజైన్ చేసిన డ్రెస్సులు ఇవి...



ఈ డ్రెస్సులన్నీ దాదాపుగా ఫ్లోరల్ కాన్సెప్ట్‌గా డిజైన్ చేశాం. ప్లెయిన్ శాటిన్, రా సిల్క్, జార్జెట్, ఆర్గంజా మెటీరియల్‌ని డ్రెస్ డిజైనింగ్‌లో వాడాం. ఫ్లోరల్ డిజైన్ కోసం హ్యాండ్ ఎంబ్రాయిడరీతో హైలైట్ చేశాం. ఇండోవెస్ట్రన్ లుక్‌కి పలాజో, ధోతీ, లాంగ్ ఫ్రాక్స్, లెహంగా మోడల్స్ తీసుకున్నాం.

- తరుణి శ్రీగిరి
ఫ్యాషన్ డిజైనర్



రిటైర్మెంట్ ఫుల్‌స్టాప్ కాదు



సుచిత్ర ఉల్లాస్... వయసు అరవై నాలుగు. ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉంటారు. రిటైర్మెంట్ జీవితానికి ఫుల్‌స్టాప్ కాదు. ఒక ఘట్టం ముగియడం మాత్రమే, అంటే మరో ఘట్టానికి సిద్ధం కావాలంటారు. సిక్స్‌టీ ప్లస్ లైఫ్ అంటే మోకాళ్లు పట్టుకుని నడిచే జీవితం కాదంటారామె. రిటైర్ అయితే చేయడానికి పనులే ఉండవా? అని అడుగుతారు. నేర్చుకోవడానికి వయసుతో పనేంటి అని కూడా అడుగుతారు. ఉద్యోగంలో ఉన్నప్పుడూ రోజుకు ఇరవై నాలుగు గంటలే. రిటైర్ అయిన తర్వాత కూడా రోజుకు ఇరవై నాలుగ్గంటలే. అయితే రిటైర్మెంట్ తర్వాత రోజుకు అరవై నాలుగ్గంటలున్నాయా అనిపిస్తుంది. "ఏదో ఒక పని చేస్తూ ఉంటే, ఇంకా చెప్పాలంటే ఏదో ఒకటి నేర్చుకుంటూ ఉంటే... రోజు ఎలా గడిచిపోయిందో కూడా తెలియకుండానే క్యాలెండర్‌లో కొత్త రోజు వచ్చేస్తుంది. నాకయితే ఒక ఏడాది కాలం ఎలా గడిచిందో కూడా గుర్తు లేదు. ఆ ఏడాది నేను చేసిన పని నేచురల్ సోప్స్ తయారీలో శిక్షణ తీసుకోవడం, వాటిని ఇంట్లో ప్రాక్టీస్ చేయడంతో సరిపోయింది. ఇప్పుడు నైపుణ్యంగా సబ్బులు తయారు చేయడంలో మునిగిపోయాను'' అంటున్నారు బెంగళూరుకు చెందిన సుచిత్ర.

చదవాల్సిన పుస్తకాలు

ఉద్యోగంలో క్షణం తీరిక లేకుండా ఉన్న రోజుల్లో ఖాళీ రాకపోతుందా, చదవకపోతానా అని బుక్‌షెల్ఫ్‌లో పేర్చిన పుస్తకాలను చూసుకుంటూనే ఉద్యోగ జీవితం పూర్తయిపోయింది. రిటైర్మెంట్ దగ్గరకు వచ్చేటప్పుడు వీటన్నింటినీ రిటైరైన తరవాత చదువుకో వచ్చు అనుకున్నాను. ఆ ముచ్చట కూడా ఎంతోకాలం నిలవ లేదు. ఆ పుస్తకాలు అయిపోయిన తరవాత ఇంకేం చేయాలి? ఏదో ఒకటైతే చేయాలి, చేస్తూ ఉండాలని మాత్రం అనుకున్నాను. చిన్న రెస్టారెంట్ పెట్టి సీనియర్ సిటిజెన్ ఆరోగ్యానికి ఉపకరించే టిఫిన్‌లు ఇంటి రుచితో అందుబాటులోకి తీసుకురావాలని అనుకున్నాను. ఇదిలా ఉంటే... స్విట్జర్లాండ్‌లో ఉన్న మా అబ్బాయి, కోడలు, పిల్లలకు అక్కడ తమకు ఎదురవుతున్న చర్మ సమస్యల కారణంగా నేచురల్ సోప్స్ మాత్రమే వాడాల్సి వచ్చేది. నేను బెంగళూరు నుంచి డజన్ చొప్పున కొని పార్సిల్ చేసేదాన్ని. ఒకసారి ఆ సబ్బులు కొంటున్నప్పుడు వీటిని ఇంట్లో నేను తయారు చేయలేనా అనిపించింది. అంతే... ట్రెనింగ్ కోర్సులో చేరిపోయాను. నేర్చుకోవడంలో, పర్‌ఫెక్ట్‌గా వచ్చే వరకు ప్రాక్టీస్ చేయడానికి ఏడాది పట్టింది. ఆ ఏడాది మొత్తానికి నేను చేసిన సబ్బులు వంద ఉంటాయంతే. ఆ తరవాత అందులోనే రకరకాల ప్రయోగాలు చేశాను. ట్రెనింగ్ ఫీజుతో కలిపి పదిహేను వేల ఖర్చుతో నా నేచురల్ సబ్బుల తయారీ మొదలైంది. ఇప్పుడు నెలకు ఐదు వందల సబ్బులు డెలివరీ ఇవ్వగలుగుతున్నాను.



పిల్లల కోసం సున్నిపిండి, శీకాయ పొడి చేసి పెట్టే అమ్మమ్మలు, నానమ్మలను చూశాం. తరం మారింది. బామ్మలు బాగా ఎడ్యుకేట్ అయ్యారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నారు. అన్ని రంగాల్లో అడ్వాన్స్‌డ్‌గా దూసుకుపోతున్నారు. అనారోగ్యాల జాబితా ముందేసుకోవడం లేదిప్పుడు. ఆరోగ్యంగా ఉండడం ఎలాగో స్టడీ చేసి ఆచరిస్తున్నారు.'నాకా! రిటైర్మెంటా!!' అని ఆశ్చర్యంగా ముఖం పెడుతున్నారు. ఇది శుభపరిణామమే.

నేను ఐదేళ్ల కిందట పీఆర్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ స్పెషలిస్టుగా రిటైరయ్యాను. మా వారు అంతకంటే ముందే రిటైర్ అయ్యి రోజంతా ఏం చేయాలో తెలియక చదివిన పుస్తకాలనే మళ్లీ చదువుతుండేవారు. ఇప్పుడు నేను మొదలు పెట్టిన 'సుచీస్ హ్యాండ్‌మేడ్ స్కిన్‌కేర్ ప్రోడక్ట్స్'లో నాతోపాటు పని చేస్తున్నారు'' అని చెప్తున్నారు సుచిత్ర.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శుక్రవారం, 25, నవంబర్, 2022



దుర్గమ్మ సేవలో జస్టిస్ శివశంకర్

ఇంద్రకీలాద్రి: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.శివ శంకర్ కుటుంబ సమేతంగా గురువారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.



సుబ్బారాయుడి సేవలో..

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల దంపతులు గురువారం దర్శించుకున్నారు.

నేడు డయల్ యువర్ సీపీ



విజయవాడ స్పోర్ట్స్: డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా గురువారం తెలిపారు. ప్రజలు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 0866- 2490613 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు చెప్పాలని సూచించారు.

ఓడవడిగా అడుగులు

బందరు పోర్టు నిర్మాణం ప్రారంభానికి సన్నాహాలు

- సీ అక్రియేషన్ భూమి బదిలీ కోసం సెక్షన్-5 నోటిఫికేషన్ జారీ
- పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.3,904 కోట్ల మంజూరు
- నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి
- పోర్టుకు రోడ్ల అనుసంధానానికి అనువైన ప్రదేశాల పరిశీలన
- డిసెంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు



బందరు పోర్టు నిర్మాణం కోసం కేటాయించిన భూములు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజలు, ముఖ్యంగా బందరు వాసుల చిరకాల స్వప్నం సాకారమయ్యేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. బందరు పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బందరు పోర్టు నిర్మాణంపై ఇచ్చిన హామీ నెరవేరబోతోంది. పోర్టు నిర్మాణానికి క్షేత్ర స్థాయిలో ఉన్న అడ్డంకులన్నీ ఒక్కొక్కటిగా తొలగిపోతున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో పోర్టు భూమిగా నమోదు చేసే ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఏపీ సర్వే బౌండరీస్ చట్టం ప్రకారం 'సీ అక్రియేస్' (సముద్రంలో ఆటుపోట్లకు గురయ్యే ప్రాంతం)కు 1730.32 ఎకరాల ప్రభుత్వ భూమిని బదిలీ చేసేందుకు సెక్షన్-5 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. త్వరలో జిల్లాలో సర్వే ఏడీ సైతం 6 నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గతంలోనే ప్రభుత్వ భూమిని డైరెక్టర్ ఆఫ్ పోర్టుకు ముందస్తుగానే పొజిషన్‌కు ఇచ్చారు. అయితే ఇప్పుడు అధికారికంగా పూర్తిగా రెవెన్యూ రికార్డు పోర్టు భూమిగా మారనుంది.

తొలుత పోర్టుకు భూ సేకరణ

మొదటి దశలో బందరు పోర్టు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరిస్తున్నారు. ప్రధానంగా పోర్టుకు సంబంధించి రైలు, రోడ్డు మార్గాల అనుసంధానం కోసం 235 ఎకరాలు అవసరమని అధికారులు గుర్తించారు. ఇప్పటికే 60 ఎకరాల భూమిని సేకరించారు. పోతేపల్లి, కరగ్రహారం, మేకవానిపాలెం, అరిశేపల్లిలో మిగిలిన భూమిని సేకరించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులకు సంబంధించి ఇప్పటికే విజయవాడలో హైలెవల్ కమిటీ సమావేశమైంది. పర్యావరణ అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ శాఖకు ప్రతిపాదనలు పంపింది. త్వరలోనే ఈ అనుమతులు వచ్చే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

టెండర్ ప్రక్రియ పూర్తి

పోర్టు నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. పోర్టుపై కోర్టులో ఉన్న వివాదానికి సంబంధించి డిసెంబర్ 12వ తేదీన తుది



పోర్టు నిర్మాణానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆవిష్కరించిన శిలాఫలకం (ఫైల్)

తీర్పు వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. పోర్టు నిర్మాణానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇప్పటికే రూ.3,904 కోట్ల నిధులను మంజూరు చేసింది. బందరు పోర్టుకు రైలు, రోడ్డు కనెక్టివిటీ కోసం అవసరమైన రోడ్ల అభివృద్ధికి అనువైన ప్రదేశాలను ఆర్అండ్‌బీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని అధికారులతో కలిసి పరిశీలించారు. ఇప్పటికే 216 జాతీయ రహదారి (కత్తిపూడి - ఒంగోలు) మచిలీపట్నం నగరం మీదుగా వెళ్తున్నందున, పోర్టు పనులకు సంబంధించి మెటీరియల్, యంత్ర పరికరాలు వంటి వాటిని నగరం బయట నుంచి తరలించేందుకు పెడన రోడ్డు నుంచి నగర శివారులోని శారదానగర్‌లో కలిసేలా నూతన రహదారి నిర్మిస్తే అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. దీంతో పాటు పెడనలో బైపాస్ రోడ్డు (తోటమూల) వద్ద జాతీయ రహదారిని పరిగణనలోకి తీసుకొని, అక్కడ నుంచి గుడివాడ, బంటుమిల్లి వైపు రహదారుల విస్తరణ అవకాశాలను పరిశీలించారు. రైలు మార్గానికి సంబంధించి పెడనను అనుకూల ప్రాంతంగా గుర్తించారు. పోర్టుకు అవసరమైన నీటిని కృష్ణా నది నుంచి తరలిస్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పోర్టు పనులను త్వరలో ప్రారంభించేకు సన్నాహాలు చేస్తున్నారు.

పనుల ప్రారంభానికి సన్నాహాలు



పోర్టు పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. మొదటి దశలో పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. రోడ్డు, రైలు కనెక్టివిటీకి సంబంధించి పలు ప్రదేశాలను గుర్తించాం. పర్యావరణానికి సంబంధించి ఇప్పటికే ప్రజాభిప్రాయ సేకరణను సైతం పూర్తిచేశాం. రెవెన్యూ రికార్డుల్లో పోర్టు భూమిగా నమోదు చేసే ప్రక్రియ సాగుతోంది.

\- పి.రంజిత్‌బాషా, కలెక్టర్, కృష్ణా జిల్లా

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీ బాలశౌరి



చిలకలపూడి (మచిలీపట్నం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పార్లమెంట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బందరు పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి ఫైనాన్షియల్ క్లోజర్ పూర్తి చేసి త్వరలో పోర్టు పనులు ప్రారంభించనున్న సందర్భంగా ముఖ్యమంత్రిని బాలశౌరి కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

28న సీఎం కప్ హాకీ పోటీలు

మచిలీపట్నం: సీఎం కప్ హాకీ జిల్లా స్థాయి పోటీలను ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు కృష్ణా చీఫ్ కోచ్ కె. ఝాన్సీలక్ష్మి తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. కృష్ణా జిల్లాలోని పమిడిముక్కల జెడ్పీ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని నియోజకవర్గ స్థాయి పోటీలు పూర్తి చేశామని, ఇక్కడ విజయం సాధించిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్టును రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

న్యూస్‌రీల్

బాడీబిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు కొండలు ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు విజయవాడకు చెందిన కె.కొండలు ఎంపికయ్యాడు. ఇటీవల ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో, 72-75 కేజీల విభాగంలో కొండలు బంగారు పతకం సాధించాడు. జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన అతను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. డిసెంబర్ 11వ తేదీ నుంచి రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి కొండలు ప్రాతినిధ్యం వహిస్తాడు. ఈ ఏడాది జనవరిలో సిక్కింలో జరిగిన జాతీయ పోటీల్లోనూ కొండలు ప్రతిభ కనబర్చి టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కొండలును ఐబీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈద రాజేష్, కోచ్‌లు అశోక్, రాజు అభినందించారు.

27న టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు



విజయవాడకల్చరల్: హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఉదయం భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహిస్తామని కృష్ణాజిల్లా ప్రోగామ్ ఇన్‌చార్జి సి.వి.కె. ప్రసాద్ తెలిపారు. బందరు రోడ్డులోని టీటీడీ కల్యాణ మండపంలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో ఆయన గురువారం ఈ వివరాలను వెల్లడించారు. గీతాజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగో అధ్యాయం (జ్ఞానయోగం) అంశంగా పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల బాల బాలికలు ఉచితంగా ఈ పోటీల్లో పాల్గొనొచ్చని సూచించారు. 6, 7 తరగతుల విద్యార్థులకు జూనియర్ విభాగంలో, 8,9 తరగతుల వారికి సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహిస్తామని వివరించారు. భగవద్గీత 18 అధ్యాయాలు సంపూర్ణంగా వచ్చిన వారికి విడిగా పోటీలు నిర్వహిస్తామని, విజేతలకు అదే రోజు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 70322 55499 నంబరులో సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ధర్మప్రచార పరిషత్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామాంజినేయులు, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మొర్సుమల్లి బుడతడు



మైలవరం: మండలంలోని మొర్సుమల్లి గ్రామానికి చెందిన బుడతడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు ఎక్కాడు. గ్రామానికి చెందిన వడ్డే నరేష్, లక్ష్మీప్రసన్న దంపతుల కుమారుడు ధనుష్ వయసు రెండు సంవత్సరాల ఏడు నెలలు. శ్లోకాలు, వాహనాల పేర్లు, పండ్ల పేర్లు, నెలలు, వారాలు, తిథులు, రాశులు, ఇంగ్లిష్ ఆల్ఫాబెట్స్, 15 జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు, రామాయణం ప్రతుల పేర్లు, ఇండియా, రాష్ట్రాల రాజధానులు, నంబర్‌లు, జంతువుల పేర్లను అలవోకగా చెప్పేస్తున్నాడు. ఈ బుడతడి ప్రతిభను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేశారు. ధనుష్‌కు ఏమి చెప్పినా గుర్తుపెట్టుకుని తిరిగి చెప్పేవాడని, అతడి ప్రతిభను గుర్తించి పదును పెడుతున్నామని తల్లి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ధనుష్ ప్రస్తుతం జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలోని అమ్మమ్మ ఇంటిలో ఉంటున్నాడు.

'పది' పరీక్షలకు ఫీజు చెల్లించాలి

మచిలీపట్నం: పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గడువులోగా ఫీజు చెల్లించాలని కృష్ణా జిల్లా డీఈఓ తాహెరా సుల్తానా ఓ ప్రకటనలో కోరారు. వార్షిక పరీక్షలు ఫీజు చెల్లింపు, విద్యార్థుల నామినల్ రోల్స్ ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల నుంచి షెడ్యూల్ జారీ అయిందన్నారు. కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, మున్సిపల్ స్కూళ్లతో పాటు గుర్తింపు పొందిన యాజమాన్యాల పరిధిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 10 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

అర్ధ మండల దీక్షలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ ఆలయంలో అర్ధమండల భవానీ దీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలను ఈ నెల 28వ తేదీ వరకు భక్తులు స్వీకరించొచ్చు. పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఘాట్ రోడ్డులోని కామధేను అమ్మవారి విగ్రహం, మహా మండపం ఆరో అంతస్తులోని అమ్మవారి ఉత్సవ మూర్తి సమక్షంలో అర్చకుల చేతుల మీదుగా దీక్షలను స్వీకరించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారి సన్నిధిలో దీక్షలను స్వీకరించారు. మాల ధారణ అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ దీక్ష విజయవంతమయ్యేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు.

కొనసాగుతున్న స్వాముల రద్దీ

కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయానికి స్వాముల రద్దీ కొనసాగుతోంది. శబరిమల, శ్రీశైలం యాత్రలు పూర్తి చేసుకున్న భక్తులు ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. గురువారం సాధారణ భక్తుల రద్దీ అంతంత మాత్రంగా ఉన్నా, భవానీలు, అయ్యప్ప, శివ మాలధారులతో ఇంద్రకీలాద్రిపై రద్దీ వాతావరణం కనిపించింది.



అమ్మవారిని దర్శించుకుంటున్న భవానీలు

అండర్-19 ఫెన్సింగ్ జిల్లా క్రీడాకారులు ఎంపిక

గన్నవరం: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాలబాలికల ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. తొలుత సెలక్షన్స్‌ను మండల విద్యా శాఖ అధికారి బి.శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరిశీలకుడు ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి దనియాల నాగరాజు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాకు ఎంపికైన క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సిహెచ్. అనిత, వార్డు సభ్యురాలు వడ్డాది దుర్గ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అదిరేటి డ్రెస్సు మేమేస్తే..



మేరి స్టెల్లా కళాశాలలో క్రిస్మస్ ఫెట్‌లో భాగంగా గురువారం కళాశాల ఆడిటోరియంలో మిస్ మేరి స్టెల్లా పోటీలు జరిగాయి. ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థినిలు సంప్రదాయ, పాశ్చాత్య వస్త్రధారణతో ర్యాంప్‌పై క్యాట్‌వాక్‌తో అలరించారు. మిస్ స్టెల్లాగా హైమావతి ఎంపికవగా, ద్వితీయ స్థానంలో జెరుషా, తృతీయ స్థానంలో జంజన నిలిచారు. గణిత విభాగం హెచ్ఓడీ జి.ఉషాకుమారి, ఎంబీఏ డైరెక్టర్ డాక్టర్ నాగసుందరి, ఇంటర్మీడియట్ కో-ఆర్డినేటర్ స్వప్న న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మ్యాజిక్ షో అబ్బురపరిచింది. వైస్ ప్రిన్సిపాల్ కె.అనూహ్య విజేతలకు బహుమతులను అందించారు.

\- పటమట (విజయవాడ తూర్పు)

కిడ్నీ బాధితులకు భరోసా

ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులో డయాలసిస్ కేంద్రం

- విజయవాడ, తిరువూరు ఆస్పత్రులకు వెళ్లేందుకు ప్రత్యేక వాహనం
- ఎంత ఖరీదైన మందులైనా ఉచితంగా అందించేందుకు చర్యలు
- ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా
- తండాల్లో మరోసారి ఇంటింటి సర్వే
- 25 ఏళ్లు నిండిన వారందరికీ స్క్రీనింగ్ పరీక్షలు



కిడ్నీ రోగులు వైద్యం కోసం తరలించే వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): కిడ్నీ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా కిడ్నీ వ్యాధులు సోకుతున్న ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలోని తండాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనితో పాటు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి టి.కృష్ణబాబు ఇటీవల సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వారికి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడమే కాకుండా జిల్లా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. 15 తండాలకు వాహనాల ద్వారా మంచినీరు సరఫరా చేయడమే కాకుండా వైద్యపరంగా అందించాల్సిన సేవలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

ఎ.కొండూరులో డయాలసిస్ కేంద్రం

ఇప్పటి వరకూ ఎ.కొండూరు మండలంలోని తండాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ సేవలు అవసరమైతే తిరువూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, విజయవాడలోని ప్రభుత్వాస్పత్రికి వెళ్తున్నారు. ఇక మీదట అలాంటి అవసరం లేకుండా ఎ.కొండూరులోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలోని ఆయుష్ భవనంలో ఆరు యూనిట్ల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ భవనాన్ని వైద్య శాఖ మంత్రితో పాటు, ఉన్నతాధికారుల కూడా పరిశీలించి డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

రోగులను తరలించేందుకు వాహనం

కిడ్నీ వ్యాధిగ్రస్తులు చికిత్సకోసం తిరువూరు, విజయవాడ వెళ్లేందుకు వ్యయప్రయాసతో కూడుకున్నందున వారిని తరలించేందుకు వాహనం ఏర్పాటు చేశారు. డయాలసిస్ కోసం వెళ్లే వారితో పాటు, చికిత్సకోసం వెళ్లే వారిని కూడా వాహనంలో తరలిస్తారు. ప్రతిరోజూ పీహెచ్‌సీ నుంచి షెడ్యూల్ ప్రకారం వాహనం తిరువూరు, విజయవాడకు వెళ్తుంది. ఆయా తండాలకు చెందిన రోగులు ఎ.కొండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే, అక్కడ అందరినీ పికప్ చేసుకుని తీసుకెళ్తారు.


ఉచితంగా మందులు..

కిడ్నీ రోగులకు అవసరమైన మందులు సైతం ఎ.కొండూరు, తిరువూరు సీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచారు. కొందరు రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే నెలకు రూ.8 వేల వరకూ ఖర్చు అవుతున్నట్లు చెబుతుండటంతో ఇక మీదట అలాంటి అవసరం లేకుండా అన్ని రకాల మందులు ఉచితంగానే ఇవ్వనున్నారు. రోగులకు ఎంత ఖరీదైన మందులు అయినా ఉచితంగా ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో ఇక మీదట కిడ్నీ రోగులు ప్రతి ఒక్కరికీ ఉచితంగా మందులు అందించనున్నారు.

మరోసారి స్క్రీనింగ్

కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న తండాల్లో వైద్య ఆరోగ్యశాఖ మరోసారి స్క్రీనింగ్ సర్వే నిర్వహించనుంది. ఇప్పటికే పలుమార్లు స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించారు. ఇప్పుడు వయస్సు 25 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ బీపీ, సుగర్ పరీక్షలతో పాటు, సీరమ్ క్రియాటిన్, యూరిన్ ఆల్బుమిన్ వంటి పరీక్షలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి బుధవారం నుంచి ఇంటింటికీ సర్వే కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టింది.

సత్వర వైద్యమే లక్ష్యం..



కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఇప్పటికే కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి మెరుగైన సేవలు అందిస్తున్నాం. అందులో భాగంగా ఎ.కొండూరులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించారు. కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న 15 తండాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలన్న హెల్త్ మినిస్టర్ ఆదేశాల మేరకు తండాలో మరోసారి స్క్రీనింగ్ సర్వే నిర్వహిస్తున్నాం.

\- డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్ఓ, ఎన్టీఆర్ జిల్లా

మహిళా పాడి రైతులకు రుణాలు ఇవ్వాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జగనన్న పాలవెల్లువ పథకం కింద పాల కేంద్రాలకు పాలుపోస్తున్న మహిళా పాడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ సూచించారు. పాలవెల్లువ పథకం అమలవుతున్న మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, పశువైద్యులు, రూట్ ఇన్చార్జ్‌లతో జేసీ గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాస్ నుపూర్ మాట్లాడుతూ.. జి.కొండూరు, మైలవరం, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఎ.కొండూరు మండలాల్లో జగనన్న పాలవెల్లువ పథకం అమలు జరుగుతోందన్నారు. ఈ మండలాలలో 96 పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయని, వీటి ద్వారా రోజుకు ఆరు వేల లీటర్ల పాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. పాలసేకరణ పెంచేలా మహిళా పాడి రైతులతో సచివాలయ సిబ్బంది, మండల అధికారులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళా పాడి రైతులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా వర్కింగ్ క్యాపిటల్‌గా రూ.30 వేల రుణం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ రుణాలను ఎక్కువ మంది మహిళా రైతులకు మంజూరు చేయాలన్నారు. పాల సేకరణ స్థాయిని పెంచేందుకు సూచనలు చేశారు. ఇతర డెయిరీలతో పోల్చితే మెరుగైన పాల ధర గరిష్ఠంగా లీటరు రూ.82.50 ఇస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గ్రామాల్లో పాడి రైతులకు తెలిపి జగనన్న పాల వెల్లువ కేంద్రాల్లో పాల సేకరణ పెంచేలా కృషి చేయాలని జేసీ కోరారు. తిరువూరు ఆర్డీఓ వై.వి. ప్రసన్నలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పోలిదీపకాంతులు



కార్తిక మాసానికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. కృష్ణా నదీతీరం పోలిస్వర్గం దీపాల కాంతులతో దేదీప్యమానంగా ప్రకాశించింది. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మహిళలు గురువారం తెల్లవారుజామునే నదీ తీరాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి నదిలోకి వదిలారు. పోయిరావమ్మా పోలమ్మా.. ఈఏటికి స్వర్గధామానికి అంటూ ప్రార్థించారు. విజయవాడ భవానీఘాట్ వద్ద కృష్ణా నదిలో దీపాలను వదులుతున్న భక్తులను ఈ ఫొటోలో చూడొచ్చు.

\- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కేఈబీ కెనాల్‌లో పడి మహిళ మృతి


సీతామహాలక్ష్మి మృతదేహం

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో కేఈబీ కెనాల్ పడి అప్పాపురం సీతామహాలక్ష్మి (48) అనే మహిళ మరణించింది. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం.. శ్రీకాకుళంకు చెందిన సీతామహాలక్ష్మి గురువారం చెత్త పారేసేందుకు కేఈబీ కెనాల్ వద్దకు వెళ్లింది. చెత్త పారేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయింది. దీనిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై గాలించినా ఫలితం లేకపోయింది. కొంత సేపటి తర్వాత కొద్ది దూరంలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు అనుమానాస్పద కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

శరణ్యా.. అద్భుతః నాట్యం



కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న బందరు యువతి

మచిలీపట్నంటౌన్: అభినయం.. అద్భుత నాట్యం.. ఆమె సొంతం. కాలికి గజ్జె కట్టి నర్తించడం మొదలు పెడితే ఆహూతులకు కనుల విందు.. పోటీల్లో పాల్గొంటే విజయం దాసోహం. ఆమె పేరు జల్లూరి శరణ్య. మచిలీపట్నానికి చెందిన 16 ఏళ్ల యువ నర్తకి. కూచిపూడి నృత్యంపై ఉన్న మక్కువతో తన 11వ ఏట నుంచే ప్రతిరోజు కూచిపూడికి వెళ్లి నాట్యం నేర్చుకుంది. దేశంలోని పలు ప్రాంతాల్లో నాట్య ప్రదర్శన ఇస్తూ శభాష్ అనిపించుకుంటోంది. ఇప్పటికే పలు పలు సంస్థలు బిరుదులు, అవార్డులు, రివార్డులను ఆమెకు అందించి సత్కరించాయి. ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి జిల్లా ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంది. డిసెంబరు 19, 20 తేదీల్లో గుంటూరులో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొననుంది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

తన 11వ ఏట నుంచే నాట్యంపై మక్కువ పెంచుకున్న శరణ్యకు ఆమె తల్లిదండ్రులు జల్లూరి అనిల్‌కుమార్, లక్ష్మీప్రసన్న మద్దతుగా నిలిచారు. తల్లిదండ్రులు ప్రతి రోజు సాయంత్రం బందరుకు 26 కిలోమీటర్ల దూరంలో ఉన్న కూచిపూడికి తీసుకువెళ్లి అక్కడి కళాక్షేత్రంలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్ గ్రహీత చింతా రవిబాలకృష్ణ వద్ద నాట్యాన్ని నేర్పిస్తున్నారు. ఈ ఏడాది మార్చి వరకు ప్రైవేటు విద్యార్థిగా నాట్యం నేర్చుకున్న ఈమె.. ఇప్పుడు రెగ్యులర్ విద్యార్థిగా డిప్లొమా కోర్సు చేస్తోంది. 2019 డిసెంబర్‌లో మచిలీపట్నంలో నాట్య ఆరంగేట్రం కార్యక్రమం ద్వారా శరణ్య నాట్య ప్రదర్శనలు ఇవ్వటం ప్రారంభించింది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా దాదాపు 300లకు పైగా ప్రదర్శనలు ఇచ్చింది. ఉషా పరిణయం యక్షగానంలో బాణాసుర పాత్ర ప్రదర్శనను కూచిపూడి, హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, విజయవాడలోని సిద్ధార్థ కళాపీఠంలలో ప్రదర్శించి మన్ననలు పొందింది.

బిరుదులు, అవార్డులు, రివార్డులు..

2019 నుంచి సెంట్రల్ కల్చరల్ రీసోర్సెస్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ స్కాలర్‌షిప్‌ను శరణ్య అందుకుంటోంది. సిరిమువ్వల సవ్వడి సంస్థ నాట్య ప్రవల్లిక, సిరిమువ్వ వంటి బిరుదులతో ఆమె సత్కరించారు. న్యూఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రదర్శన ఇచ్చి ప్రథమ బహుమతిని పొందింది. కృష్ణా బాలోత్సవ్‌లో కూడా ప్రథమ బహుమతి పొందింది. సంస్కార భారతి నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మూడో స్థానం సాధించింది. 2021లో కళా ఉత్సవ్‌లో పాల్గొని ద్వితీయ బహుమతిని పొందింది. మై భారత్ ఆన్‌లైన్ కాంపిటేషన్‌లో రాష్ట్రస్థాయిలో మూడోస్థానాన్ని, కళామంజరి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది.

పెయ్య దూడల ఉత్పత్తి.. పాడి రైతుకు సంపత్తి

- కృత్రిమ గర్భధారణతో పశుపోషకులకు మేలు
- ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- 'సాక్షి'తో పశుగణాభివృద్ధి సంస్థ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు


ఆవు పెయ్యదూడ

సాక్షి ఇంటర్వ్యూ

కంకిపాడు(పెనమలూరు): పెయ్యదూడల ఉత్పత్తి పథకం పశుపోషకులకు గొప్ప వరమని పశుగణాభివృద్ధి సంస్థ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. త్వరితగతిన పశుజాతి ఉత్పత్తి పెరుగుదలకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల పరిధిలోని 26 పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుల కార్యాలయాల పరిధిలో పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇటీవల ఈడుపుగల్లులో డెయిరీని సందర్శించిన డాక్టర్ కె.శ్రీనివాసులు 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..


పశుగణాభివృద్ధి సంస్థ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

త్వరితగతిన పశుజాతి వృద్ధి లక్ష్యంగా..

త్వరితగతిన పశుజాతి వృద్ధి లక్ష్యంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్యదూడల ఉత్పత్తి పథకం ఈ ఏడాది నవంబర్ నుంచి అమలులోకి వచ్చింది. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 7,47,619 పశువులు ఉన్నాయి. వీటిలో 6,81,580 ఆవులు, గేదెలు ఉన్నాయి. మూడు జిల్లాల్లో 2.05 లక్షల ఆవులు, గేదెలు కృత్రిమ గర్భధారణకు అనువుగా ఉన్నట్లు ప్రాథమిక అంచనా వేశాం. వీటికి పెయ్యదూడల ఉత్పత్తి పథకం కింద కృత్రిమ గర్భధారణ చేపడతాం.

పశుపోషకులకు మేలు జరిగేలా..

వ్యవసాయం యాంత్రీకరణ శాతం పెరిగింది. దీంతో సాగు పనులకు మగ దూడల (దున్నపోతులు/ఎద్దు) అవసరం తగ్గింది. దీంతో పశుపోషకులు పోషణ భారంగా భావిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యామ్నాయంగా ఖర్చులు నుంచి ఊరట లభించటంతో పాటుగా ఆవు/గేదెకు పుట్టే దూడలు 90 శాతం వరకూ పెయ్యదూడలే పుట్టే విధంగా లింగ నిర్ధారిత వీర్యం ద్వారా ఈ పథకాన్ని అమలులోకి తెచ్చాం.

పూర్తి స్థాయిలో శిక్షణ..

ఈ పథకం అమలులో భాగంగా మూడు జిల్లాల్లో ఉన్న ఏడీ స్థాయి నుంచి వీఏఎస్, పారా స్టాఫ్ సుమారు 744 మందికి ఉన్నత స్థాయిలో శిక్షణ ఇప్పటికే అందించాం. గేదె/ఆవు ఎదకు వస్తే ఒక్కో పశువుకు కృత్రిమ గర్భధారణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

పథకం అమలు ఇలా..

ఒక్కో పశువుకు రెండు వీర్య నాళికలు అందిస్తారు. ఇందుకు గానూ రూ. 1350 వ్యయం అవుతుంది. ఇందులో రైతు తన వాటా కింద రూ. 500 చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం రూ. 850 సబ్సిడీగా ఇస్తుంది. పథకం కింద అర్హత పొందాలనుకున్న రైతు అంగీకార పత్రం అందించాల్సి ఉంది. అయితే రెండు సార్లు కృత్రిమ గర్భధారణ అయ్యాక కూడా చూడి కట్టకపోతే రైతు వాటా తిరిగి చెల్లిస్తాం. ఇందుకు ఆ ప్రాంత నిపుణుడైన వైద్యుడు సర్టిఫై చేయాల్సి ఉంటుంది. రెండు సార్లు కృత్రిమ గర్భధారణ జరిగాక మగ దూడ పుడితే రూ. 250 తిరిగి చెల్లిస్తాం. ఒక సారి కృత్రిమ గర్భధారణ చేస్తే చూడి కట్టకపోతే డబ్బులు వాపసు ఇవ్వరు. పెయ్యదూడల ఉత్పత్తి కోసం 1–3 ఈతల మధ్య పశువులను ఎంపిక చేసుకోవాలి. వడ్డలు చూడి కట్టే శాతం అధికంగా ఉంటుంది. కృత్రిమ గర్భధారణతో పశువులకు వ్యాధులు సోకవని పశుపోషకులు గుర్తుంచుకోవాలి.

సిద్ధంగా దోసులు..

పెయ్యదూడల ఉత్పత్తిపథకం అమలులో భాగంగా కృష్ణాజిల్లాలోని 13 ఏవీహెచ్‌లకు 3,120 డోసులు, ఎన్టీఆర్ జిల్లాలోని 9 ఏవీహెచ్‌లకు 2,160 డోసులు, ఏలూరు జిల్లాలోని 4 ఏవీహెచ్‌లకు 960 డోసులు తరలించాం. ముర్రా జాతి వీర్యనాళికలు 6 వేల డోసులు (3 వేల పశువులకు), ఆవుల్లో హెచ్ఎఫ్ 120 డోసులు, దేశవాళీ రకమైన గిర్ ఆవులకు 120 డోసులు సిద్ధంగా ఉన్నాయి.

క్రీడా మైదానాలకు మరమ్మతులు చేపట్టండి


కలెక్టర్ ఢిల్లీరావుతో మాట్లాడుతున్న అజీజ్

విజయవాడస్పోర్ట్స్: జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని మైదానాలకు మరమ్మతులు చేపట్టేలా ఆదేశాలివ్వాలని ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్ కలెక్టర్ ఢిల్లీరావును కోరారు. స్టేడియంలోని ఫుట్‌బాల్, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర కోర్టులను గురువారం కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పరిశీలించారు. క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించేందుకు స్టేడియంలోని మైదానాలు అనువుగా లేవని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి చీఫ్ కోచ్ తీసుకొచ్చారు. క్రికెట్ మైదానంలో ఉన్న రోడ్లను తొలగించి పిచ్‌కు మరమ్మతులు చేయాల్సి ఉందని వివరించారు. అదేవిధంగా ఫుట్‌బాల్ కోర్టులో జరుగుతున్న మరమ్మతు పనులను వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి మరమ్మతు పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కోడి పందేలు, జూదాల జోలికి పోవద్దు

- ఏసీపీ రమేష్ హెచ్చరిక
- రూ. 5లక్షలు విలువ చేసే కోడి కత్తులు స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్

విస్సన్నపేట(తిరువూరు): వచ్చే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పూనుకున్నా, వాటికి సంబంధించిన చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ ఎం. రమేష్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కోడవళ్లు, గొడ్డలను సాన పట్టడం, కక్కులు చేయువిధానంలో దొంగచాటుగా కోడిపందేలకు ఉపయోగించే కత్తులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో సీఐ ఆర్. భీమరాజు, ఎస్ఐ పరిమి కిశోర్ నేతృత్వంలో రెండు బృందాలుగా విడిపోయి గురువారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో 2,300 కోడికత్తులు స్వాధీనం చేసుకున్నారు. విస్సన్నపేటకు చెందిన ఆరుగురు, రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేటకు చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి కోడికత్తుల తయారీకి వినియోగించే ఐదు యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కోడికత్తుల విలు సుమారు రూ.ఐదు లక్షలు ఉంటుందని ఏసీపీ తెలిపారు. దాడి చేసి కోడికత్తులు పట్టుకున్న సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

మూత్రనాళ క్యాన్సర్‌కు అరుదైన లాపరోస్కోపిక్ సర్జరీ


మాట్లాడుతున్న యూరాలజిస్ట్ డాక్టర్ కౌశిక్, ఆంధ్రా హాస్పిటల్ ఎండీ డాక్టర్ రమణమూర్తి

లబ్బీపేట(విజయవాడతూర్పు): మూత్రనాళ క్యాన్సర్‌తో బాధపడుతున్న 75 ఏళ్ల వృద్ధురాలికి లాపరోస్కోపిక్ విధానంలో అరుదైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఆంధ్రా హాస్పిటల్ యూరాలజీ వైద్యులు. ఈ సందర్భంగా గవర్నర్‌పేటలోని హాస్పిటల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూరాలజిస్ట్ డాక్టర్ ఎ.కౌశిక్ శస్త్రచికిత్స వివరాలు వెల్లడించారు. ఉయ్యూరుకు చెందిన వృద్ధురాలు రెండు నెలలుగా వివిధ రకాల మూత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతోంది. ఈ నెల మొదటి వారంలో చికిత్స నిమిత్తం ఆంధ్రా ఆస్పత్రికి వచ్చింది ఆమెకు పరీక్ష చేయగా యూరినరీ బ్లాడర్ పెద్దగా పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. బయాప్సీ చేసి, బ్లాడర్‌లో ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో ఆమెకు లాపరోస్కోపిక్ పార్షియల్ కిస్టెక్టమీ సర్జరీని విజయవంతంగా నిర్వహించి ట్యూమర్‌ను తొలగించారు. ఇది చాలా అరుదైన క్యాన్సర్ అని, పెద్దవారిలో వచ్చే క్యాన్సర్‌లలో 0.02 శాతం మందికే వచ్చే అవకాశం ఉందని డాక్టర్ కౌశిక్ తెలిపారు. వయస్సు రీత్యా రిస్క్ ఉండటంతో, నొప్పిలేని విధానంలో సర్జరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హాస్పటల్స్ ఎండీ డాక్టర్ పి.వి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నదిలో మునిగి వ్యక్తి మృతి


శివ మృతదేహం

కృష్ణలంక(విజయవాడతూర్పు): స్నానానికని కృష్ణా నదిలోకి దిగి నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గన్నవరం మండలం వీరసనేని గూడెంకు చెందిన శీలం శివ(30) ఫ్లవర్ డెకరేషన్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈయనకి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇతను అదే గ్రామానికి చెందిన పి.సురేష్, ప్రసాద్‌తో కలిసి అయ్యప్ప స్వామి మాల ధరించేందుకు గురువారం సాయంత్రం 3 గంటల సమయంలో సీతమ్మ పాదాల సమీపానికి చేరుకున్నారు. కృష్ణానదిలో స్నానం చేసి అనంతరం మాల ధరిద్దామని అనుకుని ముగ్గురు నదిలోకి దిగి స్నానం చేశారు. శివ మాత్రం నాకు ఈత వచ్చంటూ నది లోపలకి వెళ్లి మునిగాడు. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో ఒడ్డున ఉన్న మిగిలిన ఇద్దరూ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది నదిలో గాలింపు చర్యలు చేపట్టి నీటిలో మునిగిన శివను వెలికితీశారు. శివను పరీక్షించి చూసి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రిమాండ్‌కు ఘరానా మోసగాడు


నిందితుడు కార్తీక్‌కుమార్‌ను సబ్‌జైలుకు తరలిస్తున్న పోలీసులు

విజయవాడ స్పోర్ట్స్: బయటి వ్యక్తుల క్రెడిట్‌కార్డుల్లోని డబ్బులను వాడుకోవడమే కాకుండా అప్పులు చేసి పరారైన ధనలక్ష్మీ మెడికల్ అండ్ ఫ్యాన్సీ డిస్ట్రిబ్యూటర్ గార్లపాటి కార్తీక్‌కుమార్‌ను కోర్టు ఆదేశాలతో రిమాండ్‌పై విజయవాడ సబ్‌జైలుకు తరలించినట్లు సూర్యారావుపేట సీఐ జానకీరామయ్య తెలిపారు. నగరంలోని 32 మంది నుంచి రూ. 3 కోట్లు అప్పులు చేసి ఈ నెల మూడో తేదీ రాత్రి నగరం నుంచి కార్తీక్‌కుమార్ పరారైనట్లు చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు నాల్గో తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. అప్పులు చేసిన నగదును జల్సాలకు ఖర్చు చేయడంతో పాటు క్రిప్టో కరెన్సీగా పలు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. విజయవాడ నుంచి పరారై ఏలూరులో నిందితుడు తలదాచుకున్నాడని, ఈ నెల 23వ తేదీన విజయవాడ మధురానగర్‌లోని పప్పులమిల్లు సెంటర్‌కు చేరుకున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విజయవాడ మొదటి అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చామన్నారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో సబ్‌జైలుకు తరలించామన్నారు. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న రూ. 10 వేల నగదు, మూడు స్వైపింగ్ మిషన్‌లను కోర్టుకు సమర్పించామన్నారు.

సాయికుమారికి రిమాండ్

ఆటోనగర్(విజయవాడతూర్పు): యువతులను వ్యభిచార వృత్తిలోకి దించుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో అరెస్టయిన పరసా సాయి కుమారికి జిల్లా కోర్టు రిమాండ్ విధించినట్లు విజయవాడ పటమట సీఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. దీంతో ఆమెను విజయవాడ సబ్ జైలుకు తరలించినట్లు చెప్పారు. సాయికుమారిపై ఇద్దరు బాధిత యువతులు ఈ నెల 23వ తేదీన తనకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు చెప్పారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ


విజయవాడరూరల్: ఏపీపీఎస్సీ ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-3, రెవెన్యూ సర్వీసెస్ గ్రూప్-4 మెయిన్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఏపీ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఉమ్మడి కృష్ణాజిల్లా సంచాలకుడు సీహెచ్ లక్ష్మీదుర్గ తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు 60 రోజులపాటు ఉచిత శిక్షణ ఉంటుందని, శిక్షణతో పాటు స్టయిఫండ్, స్టడీ మెటీరియల్ ఇస్తామన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను బీసీ స్టడీ సర్కిల్‌లో తీసుకోవాలన్నారు. తమ బయోడేటాతో పాటు 2 ఫొటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బదిలీ సర్టిఫికెట్(టి.సి) స్టడీ సర్టిఫికెట్లు జిరాక్స్, ప్రిలిమినరీ పరీక్షల హాల్ టికెట్ జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ రూ.5 స్టాంప్ అంటించిన ఒక సెల్ఫ్ అడ్రస్ గల ఎన్వలప్ కవరును దరఖాస్తుకు జతపరిచి ఈ నెల 28వ తేదీలోగా విజయవాడలోని స్టడీ సర్కిల్‌లో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 95050 94349, 99668 49937లో సంప్రదించాల్సిందిగా కోరారు.

నాణ్యతతో గృహాన్ని అప్పగించండి

మౌనిక బిల్డర్స్ యజమానులకు వినియోగదారుల ఫోరం తీర్పు

చిలకలపూడి(మచిలీపట్నం): వినియోగదారునికి పూర్తి నాణ్యతతో గృహాన్ని నిర్మించి అప్పగించాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిశోర్‌కుమార్ సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మీరాయల గురువారం తీర్పు చెప్పారు. నగరంలోని రాజుపేటకు చెందిన కె. యామిని భాగ్యలక్ష్మి మౌనిక టవర్స్‌లో ప్లాటు కొనుగోలు చేశారు. అనంతరం కొన్ని నెలలకే గోడల నుంచి పెచ్చులు ఊడిపోవటం, లీకేజీ అవ్వటంతో బిల్డర్ దృష్టికి తీసుకువెళ్లారు. వారు స్పందించకపోవటంతో వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. వినియోగదారుల కమిషన్ ఫ్లాట్ పనులను సక్రమంగా పూర్తి చేసి అప్పగించాలని, వినియోగదారునికి మానసిక ఒత్తిడికి గురిచేసినందుకు రూ. 10వేలు, కోర్టు ఖర్చులకు రూ. 5వేలు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు.

సీపీని కలిసిన డీసీపీ



విజయవాడస్పోర్ట్స్: నాన్ కేడర్ ఎస్పీగా ఉద్యోగోన్నతి పొంది విజయవాడ పోలీస్ కమిషనరేట్‌కు డెప్యూటీ పోలీస్ కమిషనర్(డీసీపీ)గా నియమితులైన మోకా సత్తిబాబును జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా అభినందించారు. ఉద్యోగోన్నతి లభించిన నేపథ్యంలో సత్తిబాబు కమిషనరేట్‌లో సీపీ రాణాను మర్యాదపూర్వకంగా గురువారం కలిసి మొక్కను అందజేశారు. పారదర్శకంగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని డీసీపీ సత్తిబాబుకు సీపీ సూచించారు.

క్లుప్తంగా

కిడ్నీ వ్యాధులపై ఎంఎల్‌హెచ్‌పీలకు అవగాహన

లబ్బీపేట(విజయవాడతూర్పు): కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎ.కొండూరు మండలంలోని తండాల్లో పనిచేసే మల్టీలెవల్ హెల్త్ ప్రొవైడర్స్(ఎంఎల్‌హెచ్‌పీ)కు అవగాహన కలిస్తున్నారు. అందులో భాగంగా విజయవాడ ప్రభుత్వాస్పత్రి సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో కిడ్నీ వ్యాధుల వైద్య నిపుణులతో వారికి బుధ, గురువారాల్లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వరరావు కిడ్నీ వ్యాధిగ్రస్తుల ప్రాథమిక లక్షణాలను గుర్తించడం ఎలా, వారికి నిర్వహించాల్సిన పరీక్షలు, తొలిదశలో గుర్తిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కిడ్నీలు పాడై మందులు వాడుతున్న వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తీవ్రత పెరగకుండా ఏమి చేయాలని, డయాలసిస్ రోగులు ఎలా ఉండాలనే అంశాలను వివరించారు. తండాల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్ క్యాంపుల్లో కిడ్నీ వ్యాధులతో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించి, చికిత్స అందించడం ద్వారా కిడ్నీ ఫెయిల్యూర్ కాకుండా నిరోధించవచ్చన్నారు. గ్రామస్థాయిలో పటిష్ట చర్యలు తీసుకోవడం ద్వారా కొత్తగా కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా చూడవచ్చని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ మాచర్ల సుహాసిని, ఆర్‌బీఎస్‌కే సమన్వయ అధికారి డాక్టర్ మాధవి, ఐహెచ్‌సీఐ స్టేట్ కన్సల్టెంట్ చిన్న హుస్సేన్, ఆరోగ్యశ్రీ సమన్వయ అధికారి డాక్టర్ సుమన్, ఎ.కొండూరు వైద్యాధికారి డాక్టర్ దివిజ, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

పటమట(విజయవాడతూర్పు): ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సంఘం పాలక వర్గ ఎన్నికలకు శుక్రవారం నుంచి నామినేషన్లు ప్రక్రియ ప్రారంభం కానుంది. డిసెంబర్ 4వ తేదీన జరిగే ఈ ఎన్నికలకు ఈ నెల 18వ తేదీన ఎన్నికల అధికారి, రిటైర్డ్ డెప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఎంజే ఏసుదాసు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రెసిడెంట్‌తో పాటు 10 మంది డైరెక్టర్లు జరిగే ఈ ఎన్నికకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దుర్గాపురంలోని సొసైటీ కార్యాలయంలో అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరణ, సాయంత్రం 4–5 గంటల వరకు నామినేషన్లు పరిశీలన జరుగుతుంది. ఈ ఎన్నికకు మూడు ప్యానళ్లు సిద్ధమయ్యాయి.

ముగిసిన కార్తిక మాసోత్సవాలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): నగరంలో గురువారం కార్తిక మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. స్థానిక అయోధ్యనగర్ శ్రీదత్త సాయి శివకామేశ్వరీపీఠం, మధురానగర్ శ్రీ ఉభయరామలింగేశ్వరస్వామివారి దేవాలయం, ముత్యాలంపాడులోని శ్రీ పార్వతీసమేత రామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధనలు చేశారు. మధురానగర్ శ్రీ ఉభయరామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో ఆలయ అర్చకుడు బాలసుబ్రహ్మణ్యం స్వామివారిని యాలకులతో ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు చేశారు.

నాగమానసాదేవికి పూజలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మార్గశిర మాసం ప్రారంభం సందర్భంగా గురువారం లెనిన్‌సెంటర్‌లోని ఓంశ్రీషిర్డి నాగసాయి బాబా–నాగమానసాదేవి అమ్మవారి మందిరంలో నాగమానసాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి మాట్లాడుతూ.. ఈ మాసంలో నాలుగు గురువారాలు ఉదయం వేళల్లో భక్తులు స్వయంగా అమ్మవారికి అభిషేకాలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు మార్గశిర ప్రత్యేక పూజలు నెల రోజులు నిర్వహిస్తామని చెప్పారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారికి పూలు, గాజులు, వస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జూనియర్ విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ అండ్ రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకతను, నిబంధనలు పాటించక పోవటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అధ్యాపకులు డాక్టర్ బి.శుభ, కృష్ణజ్యోతి సింగ్, తహసీన్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్
- 4వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం



స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అవినాష్, పద్మావతి తదితరులు

గుణదల(విజయవాడ తూర్పు): పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన అందిస్తోందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 4వ డివిజన్ పరిధిలోని వరలక్ష్మీనగర్‌లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గడప గడపలో ప్రజలు నాయకులకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించే దిశగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని గుర్తు చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతున్న సీఎం జగన్ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారని చెప్పారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు.

రాష్ట్రాన్ని దోచుకున్నారు...

తెలుగుదేశం పార్టీ హయాంలో నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని అవినాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల బతుకులు రోడ్డున పడవేసిన ఘనత టీడీపీ నేతలకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో సైతం తెలుగు తమ్ముళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. రాష్ట్రాన్ని దోపిడి కేంద్రంగా మార్చుకుని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారని దుయ్యబట్టారు. దీనిని వ్యతిరేకించిన ప్రజలు టీడీపీని భూ స్థాపితం చేశారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌పై ఉన్న నమ్మకంతో రానున్న ఎన్నికల్లో మరలా తమ పార్టీనే గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరిస్తాం..

డివిజన్ పరిధిలో ఎంతో కాలంగా ఇళ్ల పట్టాల సమస్య ఉందని అవినాష్ చెప్పారు. ఇప్పటికే ఈ సమస్య గురించి పార్టీ పెద్దలతో మాట్లాడామన్నారు. వీలైనంత త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి గల్లా పద్మావతి, నాయకులు గల్లా రవికుమార్, జయరాజు, మహేష్, జాకబ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రాగరంజితం సంతాన గోపాలన్ గాత్రం



విజయవాడ కల్చరల్: శ్రీ సద్గురు సంగీత సభ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే 29వ జాతీయ సంగీత మహోత్సవాలు దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ నృత్య సంగీత కళాశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా సంగీత విద్వన్మణి శ్రీ రంజనీ సంతాన గోపాలన్ నిర్వహించిన కచేరీ రాగరంజితంగా సాగింది. వాగ్గేయకారులు రచించిన అనేక కృతులను మధురంగా గానం చేశారు. విఠల్ రంజన్ వయోలిన్, విజయ్‌నటేశన్ మృదంగం, హరిబాబు ఘటం వాయిద్యసహకారం అందించారు. సంగీత సభ కార్యదర్శి పోపూరి గౌరీనాథ్ సంతాన వేణుగోపాలన్ జీవిత విశేషాలను తెలిపారు. చార్టెర్ అకౌంటెంట్ జొన్నవిత్తుల ప్రభాకర శాస్త్రి మాట్లాడుతూ 29 ఏళ్లుగా సంగీతోత్సవాలు నిర్వహిస్తున్న సంస్థ సేవలను వివరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న అవినాష్, చిత్రంలో మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ దుర్గ, నాయకులు

పటమట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. పటమటలోని 13వ డివిజన్ నల్లూరి చక్రధర్‌రావు వీధిలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గతో కలిసి గురువారం ఆయన రూ.27 లక్షల అంచనాలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. గత నెలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కాలనీ వాసులు రహదారుల దుస్థితిని వివరించారని, దీనిపై వెంటనే మున్సిపల్ అధికారులు, మేయర్ భాగ్యలక్ష్మితో చర్చించి నిధులను మంజూరు చేయించామన్నారు. టీడీపీ హయాంలో స్థానికులు రోడ్ల దుస్థితిపై స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు మొరపెట్టుకుంటే పట్టించుకోలేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓడిపోయినప్పటికీ నిధులు మంజూరు చేసి డివిజన్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మాజీ మంత్రి దేవినేని నెహ్రూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో రోడ్లు వేశారని, నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతాన్ని పట్టించుకున్న నాథుడే లేరన్నారు. కానీ నేడు ఆయన తనయుడిగా డివిజన్‌లో అడుగుపెడుతుంటే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుడినిలా ఆదరించటం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా డివిజన్‌ను అభివృద్ధి చేస్తామని, గత ప్రభుత్వం మాదిరిలా కాకుండా శంకుస్థాపన చేసి వదిలేయకుండా వెంటనే పనులు మొదలుపెట్టి నెల రోజుల లోపే నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామాయణపు శ్రీనివాస్, గీతాంజలి, కొల ఉమ, వుకోటి రమేష్, సన్నీ, దేవరాజు, బిట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

దివ్యాంగురాలైన కమ్మిశెట్టి మేరీకి యలమంచిలి జయప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చారిటీస్ ద్వారా ట్రై సైకిల్‌ను మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ దుర్గతో కలిసి అవినాష్ అందజేశారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి



సమీక్షకు హాజరైన వివిధ విభాగాల ఉద్యోగులు

పటమట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ సాధికారిక విభాగం ప్రాజెక్ట్ అధికారి శకుంతల తెలిపారు. గవర్నర్‌పేటలోని ఐవీ ప్యాలెస్‌లో గురువారం ఆమె జోనల్ 1, 2, 3 కమిషనర్లు టి.సుధాకర్, అంబేడ్కర్, డాక్టర్ రవిచంద్ ఆధ్వర్యంలో పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందించేందుకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. ఆయా పథకాలకు అర్జీ దాఖలు చేసిన తర్వాత క్షేత్ర స్థాయి సిబ్బంది పథకాలను మంజూరు చేయాలని ఆదేశించారు. పేదలందరికీ ఇళ్లు, స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) లబ్ధిదారుల వాటా నగదుపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్‌హెచ్‌జీ లేని వారిని కొత్త సభ్యులకు చేర్చాలని, లబ్ధిదారుల వాటాను ఎస్‌హెచ్‌జీలో తీర్మానం చేసి సున్నా వడ్డీపై రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని చెప్పారు.

ఆసరా స్కీమకు ఎస్‌హెచ్‌జీ సభ్యుల బయోమెట్రిక్ తీసుకోవాలని, టిడ్కో రుణాలు, జగనన్న తోడు వంద శాతం రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు చేస్తున్న యూనిట్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాని ఆమె చెప్పారు. సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లు, సీడీఓలు, టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లు, సోషల్ వర్కర్స్, సీఓలు, పట్టణంలోని ఆర్పీలు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రుణ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న జోనల్ హెడ్ సుబ్బారావు తదితరులు

గుణదల(విజయవాడతూర్పు): బ్యాంకులు అందించే రుణాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ బ్యాంక్ జోనల్ హెడ్ కెఎస్ఎన్‌వీ సుబ్బారావు తెలిపారు. శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీలోని సెంట్రల్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం క్రెడిట్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. గృహ రుణాలు, ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలను ప్రజలకు చేరువ చేయటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నగదు వినియోగం సక్రమంగా చేసుకోవాలని సూచించారు. రుణాల చెల్లింపులను సజావుగా చెల్లించాలన్నారు. అప్పుడే బ్యాంకులు రుణగ్రహీతలకు అండగా ఉంటాయని తెలిపారు. క్రెడిట్ క్యాంప్ ద్వారా సుమారు నాలుగు వందల కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామన్నారు. అనంతరం రుణ మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగులు జీవి రవీంద్ర, ఎన్.ప్రసాద్, మూర్తి పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి కర్మల భవనం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కర్మల భవనానికి మరమ్మతులు చేపట్టి స్థానిక ప్రజానీకానికి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని కాపు కార్పొరేషన్ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు చెప్పారు. డివిజన్ పర్యటనలో భాగంగా గురువారం ఆయన జాతీయ రహదారి వెంబడి బందరు కాలువ పక్కన ఉన్న కర్మల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అడపా శేషు మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న కర్మల భవనానికి మరమ్మతు పనులు చేపట్టి, త్వరలో పూర్తి చేస్తామన్నారు. అలాగే భవనం వెనుక వైపు వంటశాలకు ఒక షెడ్డు, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మరో షెడ్డు నిర్మించి అన్ని సౌకర్యాలతో వినియోగంలోకి తీసుకు వస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఏపీ పాలిటెక్ - ఫెస్ట్



నవరత్నాల పథకాల బోర్డులతో కూచిపూడి నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బందరురోడ్డులోని ఎస్.ఎస్.కన్వెన్షన్‌లో గురువారం జరిగిన ఏపీ పాలిటెక్-ఫెస్ట్ 2022-23 ఆకట్టుకుంది. ప్రదర్శనను మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నాగరాణి తదితరులు ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల యంత్రాల పనితీరును మంత్రి బొత్స సత్యనారాయణ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఫెస్ట్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని స్టాల్స్‌లో ప్రదర్శించిన అంశాలను ఆసక్తిగా తిలకించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే విష్ణు, అధికారులు ; ప్రదర్శనలో వాహనాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాల పెంపునకు కృషి



ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు జ్ఞాపిక అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పాత్రికేయులకు వృత్తి నైపుణ్యాలు పెంపొదించేలా ప్రెస్ అకాడమీ కృషి చేస్తుందని సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొమ్మినేని శ్రీనివాసరావు గురువారం ప్రెస్ క్లబ్‌ను సందర్శించారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు, జర్నలిస్టులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల కోసం జిల్లాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. సర్టిఫికెట్ కోర్సులు, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ మీడియాకు సంబంధించిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అయితే సీనియర్ జర్నలిస్టులు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ఏ విధమైనటువంటి శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందో సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే జర్నలిస్టులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించేలా నిపుణులతో త్వరలో విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఒక సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షుడు అంబటి అంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, అర్బన్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ఐజేయూ కౌన్సిల్ మెంబర్ అజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.చలపతిరావు, సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు, ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్లతో శాస్త్రీయ విజ్ఞానం



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కార్పొరేటర్ విజయలక్ష్మి తదితరులు

పాయకాపురం(విజయవాడరూరల్): సైన్స్ ఎగ్జిబిషన్లతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందుతుందని 62వ డివిజన్ కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మి తెలిపారు. ఎల్‌బీఎస్ నగర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్ నందు విద్యార్థులు వివిధ పరికరాలతో రూపొందించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను గురువారం కార్పొరేటర్ తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కూల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులందరూ ప్రాజెక్టులు తయారు చేసి ప్రతిభను కనబర్చాలని సూచించారు. జిల్లా సైన్స్ టీచర్ హుస్సేన్ మాట్లాడుతూ.. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా 60కి పైగా ప్రాజెక్టు నమూనాలను ప్రదర్శించారన్నారు. విద్యుత్ సౌరశక్తి పర్యావరణం, అగ్నిపర్వతాలు మ్యాథ్‌మెటిక్స్ మోడల్స్ తదితర అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు, నాయకులు బొరా బుజ్జి, హైమావతి, యోహాను పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల ముద్రణ పూర్తి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేయాల్సిన భూ హక్కు పత్రాల ముద్రణ పూర్తయిందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ముద్రణ పూర్తయిన భూ హక్కు పత్రాల్లోని వివరాలను పునఃపరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా భూముల రీసర్వే ప్రక్రియపై సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి ప్రభుత్వ సలహాదారు అజేయ కల్లం గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయవాడ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. జిల్లాలోని 14 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా భూముల రీసర్వే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పత్రాల్లో వివరాలు పునఃపరిశీలించి పంపిణీకి సిద్ధం చేస్తామన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో రికార్డుల్లోని సమాచారం, క్షేత్ర స్థాయి సర్వే వివరాలతో సరిచూస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు, వివాదాలు ఎదురవకుండా శాశ్వత ప్రతిపాదికన సర్వే నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మరో 41 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి చేశామన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూముల హద్దులను తెలిపే భూరక్ష హద్దు రాళ్లను నాటే కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నామని కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు. జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ కె.సూర్యారావు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ఓటర్ల నమోదు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలోని గురుకుల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ కళాశాలలో గురువారం ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నీరజ మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కళాశాలలో విద్యార్థినులకు ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు చేయటంతో పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను మరో 10 మందికి తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలోని 160 మందికి ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

- 7న దత్త జయంతి

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో డిసెంబర్ 7వ తేదీ బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యాన దత్త జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు దత్త జయంతి మహోత్సవాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.